సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక


Telangana

హైదరాబాద్
శుక్రవారం 29 ఆగస్టు 2025

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 242 | పేజీలు: 08 | వెల: రూ.2:00





## రష్యా యుద్ధోన్మాదానికి సహకరించడాన్ని భారత్ ఆపాలి

రష్యా - ఉక్రెయిన్ సంఘర్షణ అనేది మోదీ యుద్ధమే

సుంకాలపై 25 శాతం తగ్గింపును భారత్ పొందవచ్చు

ట్రంప్ సలహాదారుడు పీటర్ నవారో కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఆగస్టు 28(: "రష్యా - ఉక్రెయిన్ సంఘర్షణ అనేది మోదీ యుద్ధమే" అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సలహాదారుడు మిగతా 2 లో..




## హెచ్-1బీ వీసాలతో ఎక్కువ లబ్ధి భారత్‌కే

పలు వీసాల జారీ ఒక స్కామ్ లాంటిది

హెచ్-1బీ వీసాలు, గ్రీన్ కార్డుల జారీ వ్యవస్థను మార్చేస్తాం

అమెరికా వాణిజ్యశాఖ మంత్రి హెూవర్డ్ లుట్నిక్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఆగస్టు 28 :
అమెరికా వాణిజ్యశాఖ మంత్రి హెూవర్డ్ లుట్నిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత వీసాల జారీ మిగతా 2 లో..



తెలంగాణ వ్యాప్తంగా గత రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కురుస్తున్నాయి. దీంతో రాష్ట్రంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యారు. వాగులు వంకలు పొంగి పోర్లుతున్నాయి. నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ క్రమంలో కొన్ని ప్రాంతాల్లో రైల్వే ట్రాక్‌లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కొన్ని ప్రాంతాల్లోని రైల్వే ట్రాక్‌లపై భారీగా వరద నీరు నిలిచిపోయాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు కామారెడ్డి జిల్లాలో చెరువులు, కుంటలు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లోనూ అత్యంత భారీ వర్షాలు కురిశాయి. కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం ఆర్గొండలో అత్యధికంగా 43.1 సెం.మీ వర్షం కురిసింది. భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. మరోవైపు భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో కాలనీలు గ్రామాలు ఇంకా జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో కురిసిన జోరు వానలతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. చెరువులు మత్తళ్లు దూకుతుండటంతో వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. రోడ్లు, కల్వర్టులు తెగిపోవడంతో అనేక చోట్ల రాకపోకలు నిలిచిపోయాయి. గజ్వేల్, సిద్దిపేట నియోజకవర్గాల్లో పలు చెరువులకు గండ్లు పడి వేలాది ఎకరాల పంట పొలాల్లో ఇసుక మేటలు వేసింది. ఇళ్లలోకి నీరు చేరి నిత్యావసరాల తడవడంతో ఆందోళన చెందుతున్నారు.

# కుండపోత

## అల్పపీడనంతో అతలాకుతలం.. భారీ నష్టం

- కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో తీరని నష్టం
- రోడ్లు, కల్వర్టులకు గండ్లు.. రాకపోకలు అంతరాయం
- నీట మునిగిన దాదాపు అన్ని పంటలు
- ఊళ్లన్నీ చెరువుల్లా మారడంతో ప్రజల అవస్థలు
- డ్రోన్ల ద్వారా ఆహార పొట్లాల అందచేత
- ముమ్మరంగా సహాయక కార్యక్రమాలు



నిజామాబాద్,ఆగస్ట్28(సాక్ష్యం): అల్పపీడనం అతలాకుతలం చేసింది. అల్పపీడన ప్రభావంతో కామారెడ్డి, మెదక్, నిర్మల్ జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు కుంభవృష్టి కురియడంతో భారీ నష్టం జరిగింది. చెరువుల, కాలువులు పొంగిపొర్లాయి. కల్వర్లు, రోడ్లు తెగాయి. ముఖ్యంగా కామారెడ్డి, మెదక్ జిల్లాలు భారీ వర్షాలతో ఉక్కిరిబిక్కిరి అయ్యాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లోనూ అత్యంత భారీ వర్షాలు కురిశాయి. భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. పంట పొలాలు, నివాస ప్రాంతాలు చెరువులను తలపించాయి. దాదాపు పంటలన్నీ దెబ్బతిన్నాయి. కామారెడ్డి -భిక్కనూర్ మార్గంలో రైలు పట్టాల కింద వరద పోటెత్తడంతో భారీ గండిపడింది. దీంతో అధికారులు రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో వాగు పొంగడంతో కార్లు వరద ప్రవాహంలో కొట్టు-కుపోయాయి. హౌ సింగ్ బోర్డు కాలనీలో మిగతా 2 లో..



## వరద బాధితులను ఆదుకుంటాం

- పంట నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం
- కేంద్రం నుంచి తక్షణ సాయం పొందేలా చర్యలు
- వరద నష్టంపై వెంటనే నివేదికలు రూపొందించాలి
- మెదక్‌లో సమీక్షించిన సిఎం రేవంత్

మెదక్,ఆగస్ట్28(సాక్ష్యం): వరదల్లో చిక్కుకొని మృతిచెందిన బాధిత కుటుంబాలకు, పంట నష్టపోయిన రైతులకు సహాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీనిచ్చారు. పరిహారానికి సంబంధించి పూర్తి నివేదికలను సిద్ధం చేయాలని ఫోన్‌లో చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు ఇచ్చారు. వర్షాలు- వరదలపై మెదక్ ఎస్పీ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో అధికారులకు పలు కీలక మిగతా 2 లో..

## నిండుకుండలా మానేరు జలాశయం



- మిడ్‌మానేరులోకి భారీగా వరదనీరు
- జంటజలాశయాలకు భారీగా వరద
- హిమాయత్ సాగర్ నాలుగు గేట్లు ఎత్తివేత
- నిండుకుండలా హుస్సేన్ సాగర్
- ఖమ్మంలో పొంగుతున్న వాగులు
- కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం
- మరో రెండ్రోజులు వర్షాలకు ఛాన్స్

కరీంనగర్,ఆగస్టు 28(సాక్ష్యం): ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మెదక్, కామారెడ్డి జిల్లాల్లో కురుస్తున్న వర్షాలతో మానేరు వాగు ఉగ్రరూపం దాల్చింది. రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. నర్మాల వద్ద ఎగువ మానేరు జలాశయం నిండుకుండను తలపిస్తోంది. దీంతో దిగువకు వరద నీటిని విడుదల చేశారు. మరోవైపు మిడ్ మానేరులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. మధ్య మానేరు 17 గేట్ల నుంచి 33 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, సంగారెడ్డి, హనుమకొండ, వరంగల్, పెద్దపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ఈ మేరకు వాతావరణశాఖ వెల్లడించింది. సిద్దిపేట, మెదక్, జనగామ జిల్లాల్లో మిగతా 2 లో..

## ఎన్‌హెచ్ 44పై రాకపోకలపై ఆంక్షలు

- భారీ వర్షలతో పలుచోట్ల కొట్టుకుపోయిన రోడ్డు
- వాహనాలను దారి మళ్లించినట్లు వెల్లడి
- హైదరాబాద్, ఆదిలాబాద్ మధ్య రాకపోకలకు అంతరాయం
- జాతాయ రహదారులు దెబ్బ తినడంతో పలు సూచనలు
- పలురైళ్లు రద్దు.. మరికొన్నింటి దారిమళ్లింపు

హైదరాబాద్‌ఆగస్టు 28(సాక్ష్యం): తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో పలుచోట్ల 44వ నంబర్ జాతీయ రహదారి దెబ్బతింది. వాహనాల రాకపోకలకు అంతరాయం మిగతా 3 లో..

## గోదావరి జలాల తరలింపులో శ్రీపాద కీలకం

- మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంలలో నీరు నిల్వ అసాధ్యం
- ఈ మూడింట్లో నిర్మాణ,నిర్వహణ లోపాలు ఉన్నాయి
- కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా అదే
- అల్లుడు స్వాతిముత్యం..మామ ఆణిముత్యం అంటూ సెటైర్లు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్ ఏరియల్ సర్వే

పెద్దపల్లి,ఆగస్టు 28(సాక్ష్యం): గోదావరి జలాలను తెలంగాణలో ఎక్కడికి తరలించాలన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌తో కలిసి వరదప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వచ్చిన వరదలతో పలువురు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం శ్రీపాద ఎల్లంల్లిని పరిశీలించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని.. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉందన్నారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడిందని పేర్కొన్నారు. మేడిగడ్డ పనికిరాకుండా మిగతా 3 లో..

## క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ దిశగా మారాలి




- జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో తెలంగాణ నిలవాలి
- క్రీడా విధానం, క్రీడల ప్రోత్సాహం విషయంలో మనవైపే చూడాలి
- గ్రామస్థాయి నుంచి క్రీడాకారులకు తర్ఫీదు
- అన్ని రకాల వసతులు, బడ్జెట్ కేటాయింపులకు సిద్ధం
- తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు సమావేశంలో సీఎం రేవంత్

హైదరాబాద్,ఆగస్ట్28(సాక్ష్యం): క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ దికగా మారాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. తెలంగాణకు ఐటీ-సంస్కృతి ఉందని... రాష్ట్రంలోని ప్రతి కుటుంబం తమపిల్లలు ఐటీ- రంగంలో మిగతా 3 లో..

## సీఎస్ రామకృష్ణారావు సర్వీసు పొడిగింపు

హైదరాబాద్‌ఆగస్టు 28(సాక్ష్యం): తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు సర్వీసును పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఎస్ రామకృష్ణారావు పదవీకాలం ఈ నెల 31తో ముగియనుంది. పదవీ విరమణ చేయవలసి ఉ ఒడగా, ఆయన సర్వీసును పొడిగించాలని డీవోపీటీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోరింది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్రం మరో ఏడు నెలల పాటు రామకృష్ణారావు సర్వీసును పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

## పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలు

- విద్యాసంస్థలకు సెలవులు ప్రకటన
- కాకతీయ పరిధిలో పరీక్షలు వాయిదా
- డిగ్రీ, పీజీ పరీక్షలు వాయిదా వేస్తూ ప్రకటన

హైదరాబాద్,ఆగస్టు 28(సాక్ష్యం): రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో 13 జిల్లాల్లో పాఠశాలలకు విద్యాశాఖ సెలవులు ప్రకటించింది. నల్లగొండ, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిద్దిపేట, జగిత్యాల, సిరిసిల్ల,కామారెడ్డి, మెదక్, నిర్మల్, ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు-విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయకు రాకూడదని అధికారులు సూచించారు. వర్ష ప్రభావం కారణంగా కామారెడ్డి జిల్లాలోని మిగతా 2 లో..

## సికింద్రాబాద్, తిరుపతి మధ్య వందేభారత్

20కి పెరగనున్న కోచ్‌ల సంఖ్య

హైదరాబాద్,ఆగస్టు 28(సాక్ష్యం): వందేభారత్‌కు లభిస్తున్న ఆదరణ నేపథ్యంలో రైల్వే బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. సికింద్రాబాద్-తిరుపతి సహా ఏడు మార్గాల్లో నడిచే వందేభారత్ రైళ్ల కోచ్‌ల సంఖ్యను పెంచాలని నిర్ణయించింది. దీంతో కోచ్‌ల సంఖ్య 20కి పెరగనుంది. మిగతా 3 లో..



# సంపాదకీయం

## కేసుల విచారణ, తీర్పుల్లోనూ గడువు విధించాలి !

మన న్యాయవ్యవస్థ ఇంకా బ్రిటిష్ కాలంనాటి పరిస్థితులకు అనుగుణంగానే సాగుతోంది. న్యాయ వ్యవస్థతో పాటు చట్టాలు, శిక్షల్లో భారతీయీకరణ జరగాల్సి ఉంది. కొత్త చట్టాలు ప్రవేశ పెట్టిన దరిమిలా దీనిపై చర్చ చేయాలి. రాజకీయ నాయకుల నేరాలకు సంబంధించి ఇటీవల పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ప్రవేశ పెట్టిన దరిమిలా అనేక అంశాలపై చర్చించాలి. అలాగే గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లుల ఆమోదంలో కాల పరిమితి విధించిన సుప్రీం కోర్టు, తన విషయంలోనూ పరిమితి విధించుకోవాలి. ఏళ్ల తరబడి కేసులు నడవడం, తీర్పులు వచ్చే సరికి కొందరు మరణించడం జరుగుతోంది. ఒక్కో కేసు పరిమిత కాలంలో ముగించేలా సంస్కరణలు రావాలి. ఏ కేసయినా ఏడాదికి మించకుండా చూడాలి. సిబిఐ, ఇడి దాడుల కేసుల్లో కూడా సత్వర విచారణ జరగడం లేదు. ఎపికి సంబంధించి వివేకా హత్య కేసు ఆరేడేళ్లుగా ఎటూ తేలలేదు. సిబిఐ విచారణ జరిపినా దోషులు ఎవ్వరన్నది తేల్చలేదు. ఇకపోతే జగన్ ఐదేళ్లు బెయిల్ మీద ఉంటూ పాలన చేశారు. అనేక కేసులు ఇంకా కొలిక్కి రాలేదు. కెసిఆర్ అవినీతిపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఎలూ తేల్చలేదు. సత్వరంగా కేసులను విచారించి దోషులకు కేసు పడేలా చేయాలి. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేసులో పరస్పర విరుద్ధ తీర్పులు ఇవ్వడమే గాకుండా 17 ఏళ్లుగా కోర్టులో నానింది. రాజకీయ నాయకుల కేసుల విషయంలో మరీ త్వరగా తీర్పులు రావాలి.ఎందుకంటే పెరుగుతున్న నేరాలు, కొత్తకొత్త మోసాలు, ఐటి మోసాలు, అత్యాచారాలు వంటి వాటిని పరిశీలించి చట్టాల ను మార్పు చేసుకోవాల్సి ఉంది. హత్యాచారం ఘటనలు మళ్లీ మ్లీ జరుగుతూనే ఉన్నాయి. అత్యాచారాలపై ప్రజల్లో భయం లేకుండా పోతున్నది. లిక్కర్ కేసులో సత్వర విచారణ సాగడం లేదు. నేతల అవినీతిపైనా విచారణ సాగడం లేదు. ఇప్పటివరకు పనిచేసిన న్యాయమూర్తులు ఆయా సందర్భాల్లో తమ విలువైన సూచనలు చేశారు. వాటిని సలహాలుగా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలి. ప్రజలకు ఏంచేస్తే సత్వర న్యాయం అందుతుందో ఆలోచించాలి. అవసరమైతే మాజీ ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల సలహాలు తీసుకోవాలి. ప్రతిపేదవాడికి న్యాయం అందించడమే న్యాయమూర్తి ప్రధాన లక్ష్యం కావాలి. దేశంలో న్యాయం పట్ల జరుగుతున్న ఆలస్యాన్ని గుర్తించి సత్వర న్యాయం అందేందుకు అసవరమైన చర్యలను చేపట్టాలి. నిర్ణీత కాలంలోగా న్యాయ విచారణలు, తీర్పులు వచ్చేలా నట్టబద్దం చేసుకోవాలి. ఇదే సందర్భంలో పెండింగ్ కేసులు సమస్యగా మారాయని కూడా గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలి. ప్రతి తీర్పులోనూ ప్రజలకు న్యాయం జరిగిందన్న భావన కలగించాలి. రాజకీయ నాయకుల కేసుల విషయంలో త్వరగా విచారణ జరిపి శిక్షలు వేస్తే మంచిది. కోర్టు తీర్పులను అమలు చేయని ప్రభుత్వాలపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి. ఇటీవల పలువురు సుప్రీం చీఫ్ జస్టిస్‌లుగా పనిచేసిన వారు న్యాయవ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇవన్నీ కూడా పేదలకు సత్వర న్యాయం అందాలన్న తపనతో చేసినవే తప్ప మరోటి కాదు. భారత న్యాయ వ్యవస్థ సాధారణ ప్రజలకు ఎంతో దూరంలో నిలిచిందన్న ఆరోపణల్లో వాస్తవాలను గుర్తించాలి. ఇప్పటికీ కోట్ల మంది అణగారిన వర్గాల ప్రజలకు న్యాయ సహాయం అవసరం ఉంది. తమకు అన్యాయం జరిగిందని భావించిన ప్రతి వారూ కోర్టులకు వెళ్లడం లేదు. ఎందుకంటే కోర్టులకు వెళితే తేలేదేమీ లేకపోగా అనవసర కాలయాపన, డబ్బులు దండగ అన్న భావనలో ప్రజలు ఉన్నారు. అవసరమైన వెంటనే న్యాయ వ్యవస్థను ఆశ్రయించడానికి ఇంకా వారు జంకుతూనే ఉన్నారు. న్యాయవ్యవస్థ రాజ్యాంగబద్ధమైన విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ నిర్ణీత కాలవ్య వధిలో కోర్టుల్లో కేసులు తేలడంలేదు. తీర్పులు వచ్చాక అమలు కావడం లేదు.అంబేద్కర్ మహాశయుడి ఆలోచనలకు అందని విధంగా మన రాజకీయాలు మారుతున్నాయి. సామాన్యులకు న్యాయం అందకుండా పోతోంది. నిరంతరం రాజకీయ కేసులు తప్ప సామాన్యుల పక్షాన న్యాయవ్యవస్థ బలంగా నిలబడడం లేదు. నేటికీ ఎందరో చేయని నేరాలకు జైళ్లలో మగ్గుతున్నారు. ఇలాంటి వారిని ఎలా బయటకు తీసకుని వస్తారన్నది కూడా ముఖ్యం. అలాగే ఎలాంటి కేసునైనా కనీసం 3నెలల్లో ముగించి తీర్పును ఇచ్చేలా కఠిన చట్టాలను అమలు చేయాలి. తెలంగాణలో పలువురు ఎమ్మెల్యేలపై అనర్హత కేసును మూడు నెలల్లో తేల్చాలని సుప్రీం ఆదేశించింది. నిజానికి ఎన్నికలయిన ఓ నెలరోజుల్లోగా ఎన్నికైన ప్రజాప్రతినిధులపై ఏవైనా కేసులు ఉంటే తేల్చేయాలి. ఏళ్లతరబడి కేసునలు నాన్చేయడం వల్ల ఐదేళ్ల పుణ్యకాలం గడిచిపోతోంది. చిట్టచివరకు ఎన్నికల ముందు తీర్పులు వ్యతిరేకంగా వచ్చినా చేయగలిగేది ఏమీ లేదు. కనుక వీటిపైనా దృష్టి సారించాల్సి ఉంది. న్యాయవ్యవస్థలో సమూల మార్పులు జరగాలని గుర్తు చేసుకోవాలి. ప్రధానంగా స్థానిక భాషల్లో కోర్టు కార్యకలాలపాలు సాగాలి. కోర్టుల్లో న్యాయ చర్చలను స్థానిక భాషల్లో చర్చించేలా చట్టం చేసుకోవాలి. గతంలో ప్రధాని మోడీ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కాబట్టి ఇప్పుడీ విషయంపై చర్చించాల్సిన అవసరం ఉంది. ప్రజలకు అర్థంకాని భాషలో కాకుండా ప్రజలకు అర్థం అయ్యే భాషలో న్యాయచర్చలు సాగాలి. కోర్టుతీర్పులు స్థానిక భాషల్లో విడుదల చేయాలి. పాలకులు పేదలకు న్యాయన్ని చేరువ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలి. అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామని చెబుతున్న ప్రధాని మోడీ ఈ న్యాయవ్యవస్థలో ఉన్న లోటుపాట్లను గుర్తించి తక్షణ చర్యలకు పూనుకోవాలి. పార్లమెంట్ వేదికగా దీనికి శాశ్వత పరిష్కారం చూపాలి. వివేకానందరెడ్డి హ్యతకేసు, కోడికత్తి కేసులు తీసుకుంటే ఎంతలా జాప్యం జరుగుతుందో చూడవచ్చు. పోలీసుల విచారణలో జాప్యం.. కోర్టుల్లో జాప్యం వంటివన్నీ పోవాలి. కేసు తీవ్రతను బట్టి సత్వర విచారణ, తీర్పులు రావాలి. ఇందుకు అవసరమైతే.. మనదేశం వేల ఏళ్లుగా అనుసరించిన రాజ్యాంగ వ్యవస్థలను, న్యాయవ్యవస్థలను, ఇతర దేశాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలి.

నిజానికి కోర్టులు, రాజ్యాంగం పట్ల ప్రజలకు సరైన అవగాహన లేదు. ప్రజలను కోర్టులకు చేరువ చేయడం రాజ్యాంగ విధి కావాలి. రాజ్యాంగం అంటే పాలకులకు సంబంధించిన వ్యవహారంగా ఉండరాదు. న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు, విశ్వాసం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రజలకు న్యాయవ్యవస్థ పట్ల విశ్వాసం కలిగించాలి. లోకల్ కోర్టులను పెంచి సత్వర న్యాయం కలిగించాలి. మన న్యాయవ్యవస్థ, ప్రొసీడింగ్స్ ఇంకా ఆంగ్లేయులనాటి విధానాలనే అవలంబిస్తోందన్న ఆరోపణల నుంచి బయటపడి పటిష్టమైన న్యాయ చట్టాలను రూపొందిం చాలి. దీనిని ప్రాతిపదికగా తీసుకుని మన పాలకులు న్యాయవ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. సత్వర న్యాం అందడం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. ఎలాంటి కేసయినా ఓ యేడాదిలోగా ముగిస్తే మంచిదన్న భావనలో విచారణలు సాగాలి.

# కుండపోత

మొదటిపేజీ తరువాయి..

ఇళ్లలోకి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కామారెడ్డి, మెదక్ జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో గురువారం ప్రభుత్వ, ప్రైవేటు- విద్యాసంస్థలకు అధికారులు సెలవులు ప్రకటించారు. మెదక్, నిర్మల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణశాఖ పేర్కొంది. భారీ వర్షాలు, వరదల ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించ నున్నారు. మరోవైపు భారీ వర్షాల దృష్ట్యా తెలంగాణ వర్సిటీ- పరిధిలో పరీక్షలు వాయిదా పడ్డాయి. శుక్రవారం యథాతథంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు- వీసీ యాదగిరిరావు పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికంగా వరద రావడంతో పోచారం ప్రాజెక్టు కట్ట కోతకు గురి అయింది. బుధవారం రాత్రి వరద నీరు అధికంగా రావడంతో అలుగు సమీపంలో కట్ట కోతకు గురి అయిందని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. దానితో ప్రాజెక్టుకు ఎలాంటి ప్రమాదం లేదని నీటిపారుదల శాఖ డీఈ వెంకటేశ్వర్లు చెప్పారు. కోతకు గురైన ప్రాంతంలో ఇసుక బస్తాలను వేయిస్తామని పేర్కొన్నారు. దోమకొండ మండలం సంగమేశ్వర్ ఎడ్లకట్ట వాగు సమీపంలో వరదలో చిక్కుకొని కారుతో సహా తండ్రీకొడుకులు వాగులో కొట్టుకుపోయారు. దోమకొండకు చెందిన ఆర్‌ఎంపీ డాక్టర్ మేక చిన్న హరిశంకర్, ఆయన కుమారుడు మహేశ్ తమ కారులో.. గోడకూలి మృత్యువాత పడ్డ తన మేనల్లుడి అంత్యక్రియల కోసం వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. కారుపై కూర్చొని సాయం చేయాలంటూ సైగలు, అరుపులు చేశారు. ఇది గమనించిన సంగమేశ్వర్ గ్రామస్థులు జేసీబీ సాయంతో కాపాడేందుకు ప్రయత్నించారు. కానీ సాధ్యం కాలేదు. ప్రవాహంలో కొట్టు-కుపోతూ చివరకు చెట్టు-ను పట్టు-కొని అలాగే ఉండిపోయారు. దాదాపు 9 గంటల నరకయాతన అనుభవించిన అనంతరం వరద ఉధృతి తగ్గడంతో వ్యవసాయ భూముల నుంచి పాకుంటూ బయటకు వచ్చారు. వారు సురక్షితంగా బయటపడటంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. కామారెడ్డి- ఎల్లారెడ్డి మార్గంలో లక్ష్మాపూర్ గ్రామం వద్ద రోడ్డు కోతకు గురైంది. రాజంపేట మండల కేంద్రంలో వర్షానికి గోడ కూలి యువ వైద్యుడు మృతి చెందాడు. రాజంపేటకు చెందిన వినయ్ (28) గుండారం పల్లె దవాఖానాలో వైద్యుడిగా పని చేస్తున్నారు. భారీ వర్షానికి రాజంపేటలోని దేవుని చెరువు కట్ట తెగి వినయ్ ఇంట్లోకి వరద నీరు చేరింది. నీటిని బయటకు మళ్లించేందుకు గడ్డపారతో గోడకు రంధ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తూ గోడ కూలి మీద పడటంతో వైద్యుడు వినయ్ అక్కడిక్కడే మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రాజంపేట మండలంలోని 3 తండాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. బీబీపేట మండలంలో 9 మంది యువకులు చెరువు కట్టపై ఇరుక్కు పోయారు. కామారెడ్డి జిల్లా తిమ్మారెడ్డిలోని కల్యాణి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వాగుపై బొగ్గు గుడిసె సమీపంలో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్న ఆరుగురు కార్మికులు వరదలో చిక్కుకున్నారు. ఈ వరద కారణంగా కామారెడ్డి- భిక్కనూర్ సమీపంలో రైలు పట్టాల కింద గండిపడింది. దీంతో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని బుధవారం రాత్రి పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. భారీ వర్షాల నేపథ్యంలో గురువారం ఆదిలాబాద్, నిర్మల్, కుమురం భీం జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు అధికారులు సెలవులు ప్రకటించారు. కడెం ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తి 20వేల క్యూసెక్కుల నీటిని కిందికి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు లోతట్లు-ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న వారికోసం డ్రోన్ సహాయంతో ఆహార పదార్థాల చేరవేత చేపట్టారు. అల్పపీడన ప్రభావంతో మెదక్ జిల్లాలో భారీ వర్షాలు దంచికొట్టాయి. దీంతో వరద ఉధృతికి వాగులు, వంకలు పొంగిపొర్లాయి. హవేలిఘనపూర్ మండలం రాజపేటతండాలోని వాగులో 10 మంది స్థానికులు చిక్కుకుపోయారు. అధికారుల సూచనతో లెఫ్టినెంట్ కల్నల్ నిఖిల్ ఆధ్వర్యంలో ఆర్మీ బృందం రంగంలోకి దిగింది. 30 మంది జవానులు రాజాపేటకు చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు. పాపన్నపేట మండలం ఎల్లాపూర్ వంతెన వద్ద మంజీరా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. నది ప్రవాహదాటికి వంతెన పైకి వరద నీరు చేరింది. వరద కారణంగా మంబోజిపల్లి నుంచి ఎల్లాపూర్ వైపు అధికారులు రాకపోకలు నిలిపివేశారు. కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం ఆర్గొండలో అత్యధికంగా 43.1 సెం.మీ వర్షం కురిసింది. నిర్మల్ జిల్లా అక్కాపూర్‌లో 32.3 సెం.మీ, మెదక్ జిల్లా సర్దానలో 30.2 సెం.మీ, కామారెడ్డి పట్టణంలో 28.9 సెం.మీ, కామారెడ్డి జిల్లా భిక్‌నూర్‌లో 27.9 సెం.మీ, నిర్మల్ జిల్లా వద్యాల్‌లో 27.9 సెం.మీ, కామారెడ్డి జిల్లా తాడ్వాయిలో 27.5 సెం.మీ, మెదక్‌జిల్లా నాగాపూర్ గ్రామంలో 26.6 సెం.మీ, కామారెడ్డి జిల్లా పాత రాజంపేటలో 24.6 సెం.మీ, లింగంపేటలో 22.5 సెం.మీ, దోమకొండలో 20.2 సెం.మీ, నిర్మల్ జిల్లా విశ్వనాథ్‌పేట్‌లో 24.1 సెం.మీ, ముజిగిలో 23.1 సెం.మీ, మెదక్ జిల్లా చేగుంటలో 20.2 సెం.మీల వర్షం పాతం నమోదైంది.

## వరద బాధితులను ఆదుకుంటాం

మొదటిపేజీ తరువాయి..

సూచనలు చేశారు. కేంద్రం నుంచి అత్యవసరంగా నిధులు కోరేలా రిపోర్ట్ తయారు చేయాలని జిల్లా అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. వరద తగ్గగానే పంట నష్టంపై క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక తయారు చేయాలని ఆజ్ఞాపించారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల భవనాలను గుర్తించి, వాటిల్లో ఉన్న విద్యార్థులను వేరే చోటకు మార్చాలని సూచించారు. రామాయంపేట ఎస్సీ మహిళా డిగ్రీ కళాశాలకు పక్కా భవనం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదల్లో నష్టపోయిన వారిని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని హామీనిచ్చారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కూడా వరదలపై సమీక్షించారు. కామారెడ్డిలో జరిగింది ప్రకృతి విపత్తని, వర్షాలు తగ్గగానే పంట నష్టాన్ని అంచనా వేసి అందరినీ ఆదుకుంటామని అన్నారు. నష్టంపై సీఎంకు నివేదిక ఇస్తామని, కేంద్రం కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రెండు, మూడ్రోజుల్లో రవాణా మెరుగుపరుస్తామని మంత్రి సీతక్క తెలిపారు. కాగా, వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి బృందం పెద్దపల్లి, మెదక్ జిల్లాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డిలోనూ పర్యటించాల్సి ఉండగా.. చివరి నిమిషంలో పర్యటన రద్దు అయ్యింది.





## నిండుకుండలా మానేరు జలాశయం

మొదటిపేజీ తరువాయి..

మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. అల్పపీడనం ప్రభావంతో నేడు, రేపు తెలంగాణలో భారీవర్షాలు కురిసే అవకాశముంది. నేడు ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే వీలుందని వాతావరణశాఖ తెలిపింది. నేడు ఆదిలాబాద్, కుమురం భీం, మంచిర్యాల, కామారెడ్డి, మెదక్, భూపాలపల్లి, ములుగు, హనుమకొండ, వరంగల్, భద్రాద్రి, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని వెల్లడించింది. ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

రెడ్రోజులుగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు జంట జలాశయాలను నిండుకుండలా మార్చాయి. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్‌లకు ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు భారీగా చేరుతోంది. చేవెళ్ల, వికారాబాద్, మొయినాబాద్, మోమిన్‌పేట, చిలుకూరు వంటి మండలాల్లో కురుస్తున్న వర్షాల ప్రభావంతో జలాశయాలకు గణనీయంగా ఇన్‌ఫ్లో పెరిగింది. హిమాయత్ సాగర్‌కు ప్రస్తుతం సుమారు 2,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. నీటి మట్టం పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు మూడు గేట్లు- ఎత్తి, 2,300 క్యూసెక్కుల వరద నీటిని మూసీ నదిలోకి విడుదల చేస్తున్నారు. ఇదే సమయంలో ఉస్మాన్ సాగర్‌లోనూ భారీగా నీరు చేరుతోంది. ఈ జలాశయానికి సుమారు 1,600 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో అధికారులు నాలుగు గేట్లు- ఎత్తి 2,106 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో మూసీ పరివాహక ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్నది. ఈ క్రమంలో అధికారులు అక్కడి ప్రజలను అప్రమత్తం చేశారు. అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించుకునేలా సూచనలు చేస్తున్నారు. వరదనీటి విడుదల కారణంగా తక్కువ ప్రాంతాలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని, జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని హెచ్చరించారు. ఇక జంట జలాశయాల్లో వరద నీరు కొనసాగుతున్న పరిస్థితి ఇంకా రెండు రోజుల పాటు- కురిసే వర్షాలపై ఆధారపడి ఉండనుంది. వర్షాల తీవ్రత అలాగే ఉంటే మరిన్ని గేట్లు ఎత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

ప్రస్తుతం నగరంలోని జంట జలాశయాల పరిస్థితిని అధికారులు సమీక్షిస్తూ, నిరంతరంగా పర్యవేక్షిస్తున్నారు. వరద నీటిని సురక్షితంగా వదులుతూ, మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఎటు-వంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని భరోసా ఇస్తున్నారు. భారీ వర్షాల కారణంగా హైదరాబాద్ నగరంలోని హుస్సేన్ సాగర్‌కు ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు పోటెత్తింది. ఫుల్ ట్యాంక్ లెవెల్ దాటినట్లు- అధికారులు చెబుతున్నారు. బంజారా, పికెట్, కూకట్ పల్లి నాలాల నుంచి హుస్సేన్ సాగర్ లోకి వరద నీరు వచ్చి చేరింది. హుస్సేన్ సాగర్‌కు ఇన ఎ÷-లో 1520 క్యూసెక్కులు ఉండగా.. 1190 క్యూసెక్కుల నీరు మూసిలోకి విడుదల చేస్తున్నారు. హుస్సేన్ సాగర్ ప్రస్తుత నీటిమట్టం 513.75 మీటర్లు కాగా.. హుస్సేన్ సాగర్ ఫుల్ ట్యాంక్ లెవెల్ 513.41 మీటర్లు ఉంది. హుస్సేన్ సాగర్ నుంచి తూముల ద్వారా నీటిని మూసి లోకి వదులుతున్నట్లు- అధికారులు చెబుతున్నారు. పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఖమ్మం జిల్లా కొణిజర్లలో భారీ వర్షం కురిసింది. ఈ ప్రభావంతో పగిడేరు, నిమ్మవాగు, జన్నారం ఏరు, రాళ్లవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కొణిజర్ల, మల్లుపల్లి మధ్య రోడ్డు పైనుంచి పగిడేరు ప్రవహిస్తుండటంతో కొణిజర్ల, ఏన్కూరు మండలాల రాకపోకలు నిలిచిపోయాయి. కొణిజర్ల, పెద్దమునగాల, పెద్దగోపతి, గుబ్బగుర్తి చెరువులు అలుగు పారుతున్నాయి.

వాగుల ఉధృతితో ఆ పరిసర ప్రాంతాల్లోని పంటలు నీట మునిగాయి. తీవ్రంగా నష్టపోయినట్లు- రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొణిజర్ల మండలంలో 120 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు- అధికారులు వెల్లడించారు. వాయువ్య బంగాళాఖాతం పరిసరాల్లో ఒడిశా, వెస్ట్ బెంగాల్ తీరాలకు సమీపంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. సముద్ర మట్టం నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడిన ఈ ఆవర్తనం రానున్న 24 గంటల్లో అల్పపీడనంగా బలపడనుందని వాతావరణ శాఖ పేర్కొంది. అలాగే తూర్పు ఆగ్నేయ దిశ నుంచి ఈశాన్య బంగాళాఖాతం వరకు వృత్తాకార పవన ద్రోణి కొనసాగుతోందని వెల్లడించింది. సిద్దిపేటలోని శ్రీనగర్ కాలనీ వరద నీటిలో మునిగిపోయింది. రోడ్లపై నుంచి నీరు ఉధృతంగా పారుతుండగా, పలు ఇళ్లలోకి నీరు చేరింది. దీంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ క్రమంలో మున్సిపల్ అధికారులు కాలనీలో నిలిచిపోయిన నీటిని బయటకు తరలించే చర్యలు చేపట్టారు. వాతావరణ శాఖ తాజా హెచ్చరికల ప్రకారం, మరో మూడు రోజులపాటు- తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలోని అనేక జిల్లాలు మళ్లీ వర్ష బీభత్సాన్ని ఎదుర్కొనే అవకాశముందని అధికారులు తెలిపారు. తెలంగాణలో వర్షాల ప్రభావం కొనసాగుతూనే ఉంది. అల్పపీడనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు రోజుల పాటు- అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

అన్ని విద్యాసంస్థలకు ఆగస్టు 29, 30 వరకు సెలవులు ప్రకటించినట్లు- ప్రభుత్వం తెలిపింది. భారీ వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సెలవులను మరో రెండు రోజులు పొడిగించింది. అందువల్ల పాఠశాలలు, కళాశాలలు బంద్ కానున్నాయి.సిద్దిపేట జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావంతో కామారెడ్డి, మెదక్ జిల్లాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో ఆగస్టు 28, 29 తేదీల్లో జరగాల్సిన డిగ్రీ, పీజీ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు- రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రాజేందర్ ప్రకటించారు. వర్షాల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని, మిగిలిన పరీక్షలు షెడ్యూల్ ప్రకారం యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. వాయిదా వేసిన పరీక్షల కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా, కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో గురువారం జరగాల్సిన బీఎడ్, ఎంఎడ్ పరీక్షలు కూడా వాయిదా పడ్డాయి. వర్షాల దృష్ట్యా



ఈ నిర్ణయం తీసుకున్నామని అధికారులు వెల్లడించారు. మిగతా పరీక్షలు యథావిధిగా జరుగుతాయని స్పష్టంచేశారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మోడల్ స్కూల్స్‌లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నట్లు- పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికి ఆరు నుంచి పదో తరగతి వరకు అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్షలు నిర్వహించినా, ఇంకా సుమారు 48,630 సీట్లు- ఖాళీగా ఉన్నట్లు- గుర్తించామని ఆయన వెల్లడించారు.

ఇంటర్ రెండో సంవత్సరం 13,256 సీట్లు-, ఇంటర్ ఫస్ట్ ఇయర్ 12,668 సీట్లు-, ఆరో తరగతి 7,543 సీట్లు-, ఏడో తరగతి 5,192 సీట్లు-, ఎనిమిదో తరగతి 3,936 సీట్లు-, తొమ్మిదో తరగతి 2,884 సీట్లు-, పదో తరగతి 3,151 సీట్లు- ఖాళీగా ఉన్నట్లు- వివరించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు నేరుగా సంబంధిత మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌ను సంప్రదించి అడ్మిషన్లు పొందవచ్చని సూచించారు.

## రష్యా యుద్ధోన్మాదానికి సహకరించడాన్ని భారత్ ఆపాలి

మొదటిపేజీ తరువాయి..

పీటర్ నవారో వ్యాఖ్యానించారు. చౌకైన రష్యా ముడి చమురును భారత్ కొంటున్నందు వల్లే మాస్కో నేటికీ ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని కంటిన్యూ చేయగలుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆ యుద్ధం వల్ల అమెరికా ప్రజలపైనా భారం పెరిగిందన్నారు. రష్యా - ఉక్రెయిన్ శాంతిమార్గంలో కనీసం కొంతభాగం న్యూఢిల్లీ మీదుగా వెళ్తుందని పీటర్ నవారో పేర్కొన్నారు. రష్యా నుంచి చమురును కొనడం ఆపేస్తే, అమెరికా విధించిన అదనపు సుంకాలపై 25 శాతం తగ్గింపును భారత్ పొందొచ్చని సూచించారు. రష్యా యుద్ధోన్మాదానికి సహకరించడాన్ని భారత్ ఆపాలన్నారు. అమెరికాకు చెందిన ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."భారత్ అనేది పరిపక్వత కలిగిన ప్రజాస్వామిక దేశం. మోదీ ఒక గొప్ప నేత. పరిపక్వత కలిగిన నేతలు భారత్‌ను నడుపుతున్నారు. కానీ ప్రస్తుతం భారత్ తీసుకున్న వైఖరి నన్ను అయోమయానికి గురి చేస్తోంది. అమెరికా విధించిన సుంకాలపై భారతీయులు అహంభావంతో స్పందిస్తున్నారు. సుంకాలు ఎందుకు విధిస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. తమ దేశానికి సార్వభౌమత్వం ఉందని, నచ్చిన చోటు నుంచే ఆయిల్ కొంటామని భారతీయులు వాదిస్తున్నారు. ఇండియా తీసుకున్న ఈ వైఖరి వల్లే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఆగడం లేదు. భారత్ నుంచి రష్యాకు సరిపడా చమురు ఆదాయం అందుతోంది. ఇక ఇదే సమయంలో ఉక్రెయిన్‌ను ఆదుకుంటున్నందుకు అమెరికా ప్రజలు, వ్యాపారాలు, ఆర్థిక వ్యవస్థపై భారం పడుతోంది. ఈవిషయాన్ని భారతీయులు గ్రహించాలి" అని ట్రంప్ సలహాదారుడు పీటర్ నవారో పేర్కొన్నారు."ఉక్రెయిన్‌తో మూడేళ్లుగా యుద్ధం చేస్తున్న రష్యాకు భారత్ ఆర్థిక మద్దతును అందిస్తోంది. దీంతో ఉక్రెయిన్ వచ్చి అమెరికా, ఐరోపా దేశాల దగ్గర పదేపదే ఆర్థికసాయాన్ని కోరుతోంది. అమెరికా, ఐరోపా దేశాలు తమ ప్రజల నుంచి లభించిన విలువైన పన్ను ఆదాయాలను ఉక్రెయిన్‌కు ఇస్తున్నాయి. రష్యాతో మోదీ చేయిస్తున్న యుద్ధం వల్లే మాకు ఈ పరిస్థితి వచ్చింది. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశం అయినందున ప్రజాస్వామిక దేశాల పక్షానే నిలవాలి. కానీ నియంతలు పాలిస్తున్న చైనా, రష్యా లాంటి దేశాలతో భారత్ అంటకాగుతోంది. దశాబ్దాల తరబడి చైనా-భారత్ మధ్య కోల్డ్ వార్ జరిగింది. భారత్‌కు చెందిన అక్సాయ్ చిన్‌పై చైనా దండయాత్ర చేసింది. చైనా, రష్యాలు ముమ్మాటికీ భారత్‌కు స్నేహితులే కాదు" అని ట్రంప్ సలహాదారుడు పీటర్ నవారో కామెంట్స్ చేశారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆర్థిక సలహాదారు కెవిన్ హాసెట్, భారత్ రష్యా నుండి ముడి చమురు దిగుమతిని ఆపకపోతే అమెరికా భారతీయ దిగుమతులపై 50 శాతం సుంకాలు విధిస్తుందని హెచ్చరించారు. భారత్ అమెరికన్ ఉత్పత్తులకు తన మార్కెట్లను తెరవడంలో మొండితనం చూపుతోందని ఆయన ఆరోపించారు. భారతీయులు చలించకపోతే, అధ్యక్షుడు ట్రంప్ అలా చేస్తారని నేను అనుకోను అని ఆయన అన్నారు. అమెరికా బుధవారం భారత వస్తువులపై సుంకాలను రెట్టింపు చేసి 50 శాతానికి పెంచింది. ఇది బ్రెజిల్ తప్ప మరే దేశానికీ లేని అత్యధిక సుంకం. రష్యా ముడి చమురును భారత్ కొనుగోలు చేయడానికి 25 శాతం అదనపు సుంకం కూడా ఇందులో ఉంది. భారత్ వాణిజ్య చర్చలు సంక్లిష్టమైనవి అని హాసెట్ అన్నారు. శాంతి ఒప్పందాన్ని సాధించడానికి, లక్షలాది మంది ప్రాణాలను కాపాడటానికి తాము రష్యాపై తీసుకురావడానికి ప్రయత్నిస్తున్న ఒత్తిడితో ముడిపడి ఉందని ఆయన పేర్కొన్నారు. భారత్-అమెరికా వాణిజ్య చర్చలను ఒక మారథాన్‌తో అనుసంధానిస్తూ.. తుది స్థానానికి చేరుకునే ముందు చర్చలకు దీర్ఘకాలిక దృక్పథం, అంగీకారం అవసరమని హాసెట్ అన్నారు.

## హెచ్-1బీ వీసాలతో ఎక్కువ లబ్ధి భారత్‌కే

మొదటిపేజీ తరువాయి..

వ్యవస్థలో మార్పులు చేయాలని ప్రభుత్వం యోచిస్తోందన్నారు. ప్రత్యేకించి హెచ్-1బీ వీసా ప్రోగ్రాం, గ్రీన్ కార్డుల జారీ వ్యవస్థల్లో తీవ్ర లోపాలు ఉన్నాయని, వాటిని మార్చాలని సర్కారు భావిస్తోందని వెల్లడించారు. దేశంలో రూ.43 కోట్లు (5 మిలియన్ డాలర్లు) పెట్టుబడి పెట్టే విదేశీయులకు గోల్డ్ కార్డును జారీచేసి, అమెరికాలో ఉండేందుకు అనుమతిస్తామని ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2.50 లక్షల మంది అమెరికా గోల్డ్ కార్డు కోసం ఎదురు చూస్తున్నారని హెవార్డ్ లుట్నిక్ చెప్పారు. వారందరికీ గోల్డ్ కార్డును జారీ చేస్తే, అమెరికాకు దాదాపు 1.25 ట్రిలియన్ డాలర్ల రాబడి వస్తుందన్నారు. హెచ్-1బీ వీసాలతో భారతదేశమే ఎక్కువ లబ్ధి పొందుతోందని అమెరికా ఆరోపిస్తుంది. ఎక్కువగా హెచ్-1బీ వీసాలు భారతీయులకే జారీ అవుతున్నాయని అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్ర గవర్నర్ రాన్ డీసాంటిస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వీసాల వ్యవస్థను వాడుకొని భారతీయులు భారీగా సంపాదిస్తున్నారని రాన్ డీసాంటిస్ చెప్పారు. దేశ పౌరులకు ప్రాధాన్యతను ఇవ్వడానికి బదులుగా విదేశీ వర్కర్లపై అమెరికా ఆధారపడాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. అమెరికన్ పౌరులకు ఉద్యోగ అవకాశాలను పెంచి, వారి సంక్షేమానికి చేయూత అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. బుధవారం రోజు అమెరికాలోని ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాన్ డీసాంటిస్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# సికింద్రాబాద్, తిరుపతి మధ్య వందేభారత్

మొదటిపేజీ తరువాయి..

సికింద్రాబాద్–తిరుపతి సహా మంగళూరు సెంట్రల్– తిరువనంతపురం, చెన్నై ఎగ్మోర్–తిరునల్వేలి మార్గాల్లో ప్రస్తుతం 16 కోచ్‌ల వందేభారత్ నడుస్తుండగా.. దీనిని 20 కోచ్‌లకు పెంచనున్నారు. మిగతా నాలుగు మార్గాల్లో ఎనిమిది కోచ్‌ల రైళ్లు నడుస్తుండగా.. వాటి స్థానంలో 16 కోచ్‌లు అందుబాటు–లోకి రానున్నాయి. ఈ ఏడు మార్గాల్లో కోచ్‌ల అప్‌గ్రేడ్‌తోపాటు– మరిన్ని 20 కోచ్‌ల వందేభారత్ రైళ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని రైల్వే అధికారులు పేర్కొన్నారు. కొత్తగా వచ్చే 16, 8 కోచ్‌ల రైళ్లను కొత్త మార్గాల్లో ఉపయోగిస్తామన్నారు.సికింద్రాబాద్–తిరుపతి, మంగళూరు సెంట్రల్–తిరువనంతపురం, చెన్నై ఎగ్మోర్–తిరునల్వేలి, మదురై–బెంగళూరు కంటోన్మెంట్, దేవ్‌గఢ్–వారణాసి, హవ్‌డా–రౌర్కెలా, ఇండోర్–నాగ్‌పూర్ మధ్య నడిచే వందేభారత్ రైళ్లలో ఎక్కువ కోచ్‌లు అందుబాటు–లో ఉండనున్నాయి.ప్రస్తుతం మూడు మార్గాల్లో 16 కోచ్‌లు, నాలుగు రూట్‌లలో ఎనిమిది కోచ్‌ల వందేభారత్ రైళ్లు నడుస్తున్నట్లు– అధికారులు వెల్లడించారు. 16 కోచ్‌ల రైలును 20 కోచ్‌లతో, ఎనిమిది కోచ్‌ల రైళ్ల స్థానంలో 16 కోచ్‌లకు అప్‌గ్రేడ్ చేయనున్నట్లు– రైల్వే బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ప్రజా సంబంధాలు) దిలీప్ కుమార్ వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో (జులై 31, 2025 నాటికి) వందేభారత్ రైళ్ల రద్దీ సమాచారాన్ని పరిగణనలోకి తీసుకొని వీటిని అందుబాటు–లో ఉంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

# సహాయకచర్యలకు హెలికాప్టర్లు

## ఆర్మీ హెలికాప్టర్లు పంపాలని బండి ఆదేశం



కరీంనగర్,ఆగస్ట్28(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు జిల్లాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాల కారణంగా లోతట్టు– ప్రాంతాల ప్రజలు వరదల్లో చిక్కుకున్నారు. ఈ నేపథ్యంలో వరదల్లో ఉన్నవారిని రక్షించడానికి రాష్ట్రానికి మూడు ఆర్మీ హెలికాప్టర్లు రావాల్సి ఉంది. హెలికాప్టర్లు ఎంతకు రాకపోయే సరికి రక్షణ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్ చేసి సమాచారం తెలుసుకున్నారు. హెలికాప్టర్లను సిద్ధం చేసినట్లు– కేంద్ర రక్షణ శాఖ అధికారులు చెప్పారని తెలిపారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో బాధిత ప్రాంతాలకు చాపర్లు రావడంలో ఆలస్య మవుతోందని వివరించారు. ప్రత్యామ్నాయ స్టేషన్ల నుంచి చాపర్లను రప్పించేందుకు చర్యలు చేపడుతు న్నట్లు పేర్కొన్నారు. నాందేడ్, బీదర్ స్టేషన్ల నుంచి చాపర్లను పంపేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు బండి సంజయ్ స్పష్టం చేశారు. భారీ వర్షాలతో ఎస్సారెస్పీ, మానేరు నదులకు విపరీతంగా వరద వస్తోందని పేర్కొన్నారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా తరలించే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన తీసుకుని చర్యలు చేపట్టాలన్నారు. సహాయక చర్యలకు పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు ఎన్డీఆర్‌ఎఫ్ టీ–ంలు నిమగ్నమయ్యాయని ఆయన చెప్పుకొచ్చారు. వీలైనంత తొందరగా చాపర్లను పంపాలని కేంద్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కోరారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ముప్పు ప్రాంతాల వారిని అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఎదురైతే.. వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని బండి సంజయ్ సూచిస్తున్నారు. తెలంగాణకు ఆర్మీ హెలికాప్టర్ల రాక ఆలస్యంపై రక్షణ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోన్ చేశారు. తెలంగాణకు మూడు హెలికాప్టర్లను రెడీగా ఉంచామని కేంద్ర రక్షణ శాఖ అధికారులు తెలియజేశారు. ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తుండటంతో వాతావరణం అనుకూలించక పోవడంతో బాధిత ప్రాంతాలకు చాపర్ల రాక ఆలస్యమవుతోందని అధికారులు వివరించారు.

ప్రత్యామ్నాయ స్టేషన్ల నుండి చాపర్లను రప్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారని పేర్కొన్నారు. నాందేడ్, బీదర్ స్టేషన్ల నుండి చాపర్లను పంపేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. భారీ వర్షాలతో ఎస్సారెస్పి, మానేరు నదులకు విపరీతంగా వరద వస్తోందని బండి సంజయ్ చెప్పారు.

## గోదావరి జలాల తరలింపులో

# శ్రీపాద కీలకం

మొదటిపేజీ తరువాయి..

పోయింది. మేడిగడ్డ రిపేరు చేయకుండా.. అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు .. ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు. మేడారం, అన్నారం, సుందిళ్ల.. మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగితే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయి. మేం.. 80వేల పుస్తకాలు చదవలేదు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దామని. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ– సూచనల ప్రకారం వెళ్తాం. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తాం అని సీఎం స్పష్టం చేశారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు



తెలుసుకున్న సీఎం.. పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. కుండపోతగా కురుస్తున్న వానలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతకుముందు కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలపై సమీక్షించారు సీఎం రేవంత్‌రెడ్డి. అనంతరం మెదక్, పెద్దపల్లి జిల్లాలో సీఎం బృందం ఏరియల్ సర్వే చేసింది. అనంతరం వరదలపై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గోదావరి జలాలు గుండెకాయ అని ఉద్ఘాటించారు. కాళేశ్వరం ఘోష్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, మామ అల్లుడు ఎన్ని కుట్రలు చేసిన పాపాలు పోవని విమర్శించారు. అల్లుడు స్వాతిముత్యం.. మామ ఆణిముత్యమని ఎద్దేవా చేశారు. నీళ్లు నింపితే గ్రామాలే కొట్టుకపోతాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ అన్నారం, సుందిళ్ల ప్రాజెక్ట్‌లో లోపాలు ఉన్నాయని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో సాంకేతిక వైఫల్యం ఉందని తెలిపారు. డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ లోపం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సిఎం, ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద నుంచి కామారెడ్డికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బయలు దేరారు. కామారెడ్డిలో ముంపు పరిస్థితులను పరిశీలించారు. 3 బ్యారేజీల్లో నీటినిల్వ, ఎత్తిపోత క్షేమం కాదని ఎన్డిఎస్ఎ చెప్పిందని, నిర్మాణం, నిర్వహణలో లోపం ఉందని నిపుణుల కమిటీ– చెప్పిందని అన్నారు. నీరు నిల్వ చేశాక మొత్తం కూలిపోతే.. గ్రామాలు కొట్టు–కు పోతాయని, కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఎన్‌హెచ్ 44పై రాకపోకలపై ఆంక్షలు

మొదటిపేజీ తరువాయి..

కలుగుతుండటంతో అధికారులు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నుంచి ఎన్‌హెచ్ 44 వైపు వెళ్లే భారీ వాహనాలను దారి మళ్లిస్తున్నట్లు– సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ గజరావ్ భూపాల్ తెలిపారు. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న వాహనాలను మేడ్చల్ చెక్‌పోస్ట్ వద్ద మళ్లిస్తున్నట్లు– పేర్కొన్నారు. మేడ్చల్ చెక్‌పోస్ట్, సిద్దిపేట, కరీంనగర్, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ఆర్మూర్ మీదుగా ఆదిలాబాద్ వెళ్లాలని గజరావ్ భూపాల్ సూచించారు. పోలీసులకు ప్రయాణికులు సహకరించాలని ఆయన కోరారు. దూరప్రాంతాలకు వెళ్లే వారు ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు మళ్లింపు మార్గాలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. ప్రయాణికులకు సహాయం కోసం ట్రాఫిక్ పోలీసులు, హైవే పెట్రోలింగ్ బృందాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి సమీపంలో 44వ జాతీయ రహదారి ధ్వంసమైందని.. దీంతో 25 శాతం రాకపోకలు మాత్రమే జరుగుతున్నట్లు– ఆ జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర తెలిపారు. ఈ విషయాన్ని గమనించి వాహనదారులు మేడ్చల్–రామాయంపేట్–కామారెడ్డి–డిచ్‌పల్లి మార్గంలో కాకుండా ప్రత్యామ్నాయ దారుల్లో రాకపోకలు సాగించాలని సూచించారు. భారీ వాహనాలను మేడ్చల్ వద్ద.. సాధారణ వాహనాలను రామాయంపేట వద్ద మళ్లిస్తున్నట్లు– తెలిపారు. ప్రజలు దీన్ని గమనించాలని కోరారు.

ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ మార్గంలో వెళ్లే వాహనదారులకు నిర్మల్ పోలీసులు పలు సూచనలు చేశారు. ఆదిలాబాద్ నుంచి కామారెడ్డి మీదుగా హైదరాబాద్ వెళ్లే వాహనదారులు నిర్మల్ సమీపంలోని కొండాపూర్ బ్రిడ్జి నుంచి ఎడమవైపునకు తిరిగి డైవర్షన్ మార్చుకుని వెళ్లాలని సూచించారు. కొండాపూర్ చేరుకునేందుకు ఏ వైపుగా ప్రయాణించాలో రూట్ మ్యాప్ విడుదల చేశారు.

ఆదిలాబాద్ నుంచి వాహనదారులు కొండాపూర్ బ్రిడ్జి చేరుకున్న తర్వాత అక్కడ నుంచి ఎడమవైపుకు మళ్లి డైవర్షన్ మార్గాన్ని ఎంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ మార్గంలో వాహనదారులు మామడ, ఖానాపూర్‌మెట్, జాతీయ రహదారి మీదుగా హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వెళ్లే హెవీ వెహికల్స్ మేడ్చల్ చెక్ పోస్ట్ వద్ద డైవర్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. అక్కడ నుంచి సిద్దిపేట్, కరీంనగర్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, ఆర్మూర్ మీదుగా ఆదిలాబాద్ చేరుకోవాలి. లైట్ వెయిట్ వెహికల్స్ నడిపేవారైతే మేడ్చల్ అనంతరం వచ్చే తూర్పాన్ వద్ద డైవర్షన్ తీసుకుని హెవీ



నుంచి మామడ, ఖానాపూర్‌మెట్, జగిత్యాల, కరీంనగర్ మీదుగా హైదరాబాద్ వెళ్లాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు. తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న వాహనదారుల కోసం నిర్మల్ జిల్లా పోలీసులు ప్రత్యేక సూచనలు చేశారు. కొన్ని ప్రాంతాల్లో భారీ వరద నీటి కారణంగా రహదారుల ఘోరంగా దెబ్బతినడంతో వాహనదారులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నిర్మల్ సమీపంలోని కొండాపూర్ బ్రిడ్జి వరకు వచ్చిన తర్వాత అక్కడ నుంచి వాహనదారులు గమ్యం జగిత్యాల, కరీంనగర్ మీదుగా హైదరాబాద్‌కు చేరుకోవచ్చని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. ఈ రూట్ ఛేంజ్ గురించి ఎస్పీ అధికారిక ప్రకటనను విడుదల చేశారు. కాబట్టి, ప్రయాణికులు ముందస్తుగా మార్గ సమాచారం తెలుసుకుని ప్రయాణించాలని భద్రతాపరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే హైదరాబాద్ నుంచి కఠ 44 (నాగ్‌పూర్ హైవే) మీదుగాఆదిలాబాద్ వెళ్లే వాహనదారుల భద్రత కోసం సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఓ ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. ఈ వెహికల్స్ కోసం సూచించిన రూట్ మ్యాప్ ప్రకారమే ఆదిలాబాద్ వెళ్లాలి.

తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. దీంతో పాటు– కొన్ని రైళ్లు దారి మళ్లించినట్లు–, మరికొన్నింటిని పాక్షికంగా రద్దు చేసినట్లు– దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో శ్రీధర్ తెలిపారు. 36 రైళ్లు రద్దు, 25 రైళ్లు దారి మళ్లింపు, 14 రైళ్లను పాక్షిక్షంగా రద్దు చేసినట్లు– ఆయన వివరించారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల రైలు మార్గంలో వరద నీరు ముంచెత్తింది. దీంతో రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

## రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా వినాయకచవితి

హైదరాబాద్,ఆగస్టు 28(సాక్ష్యం): వినాయక చవితి పర్వదినం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. వర్షాల కారణంగా మంటపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అయినా ప్రజలు ఉత్సాహంగా పూజల్లో పాల్గొన్నారు. ఎక్కడ చూసినా సందడి కనిపించింది. ఈ సందర్భంగా... జూబ్లీహిల్స్ నివాసంలో కుటుంబ సమేతంగా గణపతి పూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. వినాయక చవితి సందర్భంగా సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు పూజలు నిర్వహించారు.. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ, విఘ్నేశ్వరునీ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో సుభిక్షంగా ఉండేలా చూడాలని ప్రార్ధించనన్నారు.




# క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ దిశగా మారాలి

మొదటిపేజీ తరువాయి..

ఉండాలనికోరుకుంటున్నారని... అలానే క్రీడా సంస్కృతి రావాలని తాను అభిలషిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఖేలో ఇండియా, కామన్ వెల్త్, ఒలింపిక్స్ ఇలా ఏ పోటీలు నిర్వహించినా వాటిలో తెలంగాణకు అవకాశంకల్పించాలని తెలంగాణ స్పోర్ట్స్ హబ్ తీర్మానం చేసింది. రాష్ట్రంలో స్టేడియాల నిర్వహణ, వసతులు మెరుగుపర్చడం, కోచ్‌లు, – ట్రైనర్‌లకుశిక్షణ, క్రీడా పాలసీలో వివిధ అంశాలపై ప్రణాళికరూపకల్పన, అమలుకు సబ్‌మిటీల ఏర్పాటుకు బోర్డు తీర్మానాలు చేసింది. తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు మొదటి సమావేశం హైదరాబాద్‌లో గురువారం జరిగింది. సమావేశంలోముఖ్యమంత్రి రేవంత రెడ్డి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా విధానం, క్రీడల ప్రోత్సాహం విషయంలో ప్రతిఒక్కరూ హైదరాబాద్ గురించి మాట్లాడుకోవాలనేదే తన లక్ష్యమన్నారు. క్రీడా రంగం ప్రోత్సాహానికి గానూ గతంతో పోల్చితే 16రెట్లు–బడ్జెట్ పెంచామని సీఎం వివరించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు– ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని సీఎం తెలిపారు. క్రీడా రంగం ప్రాధాన్యతను పెంచేందుకు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు–చేశామన్నారు. హైదరాబాద్‌తో పాటు– తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున స్టేడియాలు, అధునాతనపరికరాలు అందుబాటులో ఉన్నా ఆశించిన స్థాయిలో ఫలితాలులేవని, వాటిని సమగ్రంగా సద్వినియోగం చేసుకోవడంతో పాటు క్రీడా రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు బోర్డు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం కోరారు. క్రీడా రంగం అభివృద్ధికి నిధులు, నిపుణులు, నిర్వహణ అవసరమైనందునే బోర్డులో ప్రముఖ కార్పొరేట్లు–, క్రీడాకారులు, క్రీడా నిర్వాహకులకు చోటు– కల్పించామని సీఎం తెలిపారు. ఇప్పటివరకు ఉన్న




క్రీడా పోటీల విధానాన్ని మార్చుతూ గ్రామ, మండల, శాసనసభ నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. శాసనసభనియోజకవర్గ స్థాయిలో విజేతలుగా నిలిచిన జట్ల మధ్య పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహించి అంతిమంగా రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించి రాష్ట్ర స్థాయి జట్లను ఎంపిక చేస్తామన్నారు.. క్రీడా సామగ్రిపై ఉన్న పన్నుల తగ్గింపునకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతామని... తమ స్థాయిలో అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలోఫిజియోథెరపీ, ఇతర క్రీడా సంబంధిత కోర్సులు ప్రవేశపెడతామని బోర్డు సభ్యులకు తెలియజేశారు. స్టేడియాలు పెద్ద సంఖ్యలో ఉన్నా తగిన సంఖ్యలో కోచ్‌లు లేరని, ఉన్న కోచ్‌లకుఅంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకుతగినట్లు శిక్షణ ఇప్పించాల్సి ఉందన్నారు. రానున్న మూడేళ్లలో మనం సాధించాల్సిన లక్ష్యాలపై బోర్డు తగిన కార్యాచరణ రూపొందించాలని సీఎం సూచించారు. ఇండియా క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ మాట్లాడుతూ తొలుత క్రీడా సంస్కృతిని పెంపొందిం చాలని... ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలోపాల్గొనేలా చూస్తే ఫలితాలు వాటంతటవే వస్తాయని అభిప్రాయపడ్డారు. హర్యానాలో కుస్తీతో ప్రతిక్రీడకుపల్లెల్లో చోటు ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రముఖ షూటర్ అభినవ్ బింద్రా మాట్లాడుతూ ప్రతిపాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు, వ్యాయామ సంచాలకుడు ఉండేలా చూడాలన్నారు. ఆధాని ఫౌండేషన్ శతాధానీ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని... వ్యాయామ అక్షరాస్యత పై అవగాహన పెంపొందించాల్సి ఉందన్నారు.బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి క్రీడా పోటీలు దశలవారీగా ఉండాలని.. అప్పుడు మెరుగైన క్రీడాకారుల ఎంపిక సాధ్యమవుతుందన్నారు. హబ్ కో ఛైర్‌పర్సన్ ఉపాసన కొణిదెల మాట్లాడుతూ ఫిజియోథెరపిస్టు కోర్సులను క్రీడా యూనివర్సిటీలోప్రారంభించాలని కోరారు. అలాగే స్పోర్ట్స్ సామగ్రిపై పన్నుల భారం భారీగా ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. హబ్ ఛైర్‌పర్సన్ డాక్టర్ సంజీవ్ గోయెంకా మాట్లాడుతూ ప్రపంచ ప్రముఖ కంపెనీల సీఈవోలు ఈ ప్రాంతం నుంచే ఉన్నందున వారి సేవలను క్రీడాభివృద్ధికి వినియోగించుకోవాలన్నారు. విశ్వ సముద్రఫౌండేషన్ చింతా శశిధర్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించే వారికి అవసరమైనసామగ్రిని పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచితే మరింత మెరుగైన ఫలితాలువస్తాయన్నారు. క్రీడా నిర్వాహకులు బియ్యాల పాపారావు మాట్లాడుతూ ఐఐటీ– ప్రొఫెసర్లు మాదిరి స్పోర్ట్స్ యూనివర్సిటీలో కోచ్‌లు ఉండాలన్నారు. ఫుట్ బాల్ టీ–మ్ మాజీ కెప్టెన్ బైచుంగ్ భాటియా మాట్లాడుతూ గ్రామ స్థాయిలో స్టేడియాలు, క్రీడా సామగ్రి అందుబాటు–లో ఉండే క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలిపారు. ఇంగ్లాండ్‌లో ప్రతిఆటకు లీగ్స్ ఉంటాయని...అలాగే మన దగ్గర ప్రతిఆటకు లీగ్స్ ఉండాలన్నారు. ప్రముఖ క్రీడాకారుడు రవికాంత్ రెడ్డి మాట్లాడుతూ మనకు ఉన్న స్టేడియాలనుమెరుగ్గావినియోగించుకోవాలని, వాటి నిర్వహణసక్రమంగా చేయాలన్నారు. సమావేశంలో క్రీడా వ్యవహారాల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వప్రత్యేక ముఖ్య కార్యదర్శిజయేశ్‌రంజన్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ– ఛైర్మన్శివసేనా రెడ్డి, ఎండీ సోని బాల దేవి పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ నా క్లయింట్ **M/s. పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**, కూకట్‌పల్లి బ్రాంచ్, హైదరాబాద్, వారు **జి.వత్సల భర్త అమర్ & అమర్ తండ్రి చామోలియా రాజ్‌కుమార్‌కు** గృహ రుణం మంజూరు చేయాలనుకుంటున్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని అల్వాల్ మండలం, శ్రీ రామ్ నగర్ కాలనీలో సర్వే నం. 193, ప్లాట్ నం. 65 మరియు 66లోని 673 చ.గజాల విస్తీర్ణంలో ఉన్న రాయల్ ఆర్కిడ్స్ అనే రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లో 1800 చదరపు అడుగుల విస్తీర్ణంలో సూపర్ బిల్ట్ అప్ ఏరియాలో ఉన్న 2వ అంతస్తు బ్లాక్ నం.A ఫ్లాట్ నెం.204, కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో దాదాపు 250 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న అన్నింటికీ సంబంధించి.

ఏదైనా వ్యక్తిగత బ్యాంకు, ప్రభుత్వ లేదా ప్రైవేట్ రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ సంస్థలకు హక్కులు, అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, తనఖాలు, ఒప్పందాలు, లీన్లు మొదలైనవి ఉంటే, ఈ ప్రచురణ తేదీ నుండి 7 (ఏడు) రోజుల వ్యవధిలోపు క్రింద సంతకందారుని సంప్రదించవచ్చు. లేకుంటే నా క్లయింట్ గృహ రుణాన్ని అందిస్తారు. గడువు తేదీ తర్వాత అభ్యంతరాలను స్వీకరించరు మరియు నా క్లయింట్ ఎటువంటి బాధ్యత వహించరు.

స్థలం : కూకట్‌పల్లి, హైదరాబాద్
తేదీ : 28.08.2025

**ఆర్. వెంకటేశ్వర్ రావు, బి.ఎ., ఎల్.ఎల్.బి., న్యాయవాది**
హెచ్.నం. 5-3-29, రామాలయం టెంపుల్ దగ్గర, కూకట్‌పల్లి, హైదరాబాద్-72.
సెల్: 8519985749 / 9391093566

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ **శ్రీలత కాకర్ల, భర్త కె.చంద్ర శేఖర్**, ఇంటి నం. 3-167/77/A, ప్లాట్ నం. 77/A, శ్రీరామ్ నగర్ కాలనీ, గాజులరామరం గ్రామం, సర్వే నం. 34, తిరుమల ఎన్‌క్లేవ్, 132 చదరపు గజాల విస్తీర్ణం, కుత్బుల్లాపూర్ మునిసిపాలిటీ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఇంటి యజమాని మరియు రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నం. 14529/ 2018, తేదీ: 02.07.2018, SRO కుత్బుల్లాపూర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా. ఇందులో 2 (రెండు) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. 1552/2000, తేదీ: 10.03.2000, SRO మేడ్చల్ & రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. నెం.10533/2017, తేదీ:24.08.హ2017, SRO, కుత్బుల్లాపూర్, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా రిజిస్టర్ డాక్యుమెంట్లు పోగొట్టుకోవడం జరిగింది మరియు మీ సేవా అప్లికేషన్ నం. 15202808251230397617 ద్వారా తేదీ:28.08.2025 న P.S.కి ఫిర్యాదు చేయడం జరిగింది.

ఎవరైనా దానిని కలిగి ఉంటే, ఏదైనా ప్రభుత్వ లేదా ప్రైవేట్ బ్యాంకు, ఆర్థిక సంస్థలు లేదా కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తి కలిగి ఉంటే, లేదా ఒప్పందం, తనఖాలు, తాత్కాలిక హక్కులు బహుమతి మొదలైనవి కలిగి ఉంటే, ఈ పబ్లిక్ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 7 రోజుల వ్యవధిలోపు అన్ని సంబంధిత అసలు పత్రాలతో క్రింద సంతకం దారుని సంప్రదించవచ్చు, లేకుంటే నా క్లయింట్ చట్టం ప్రకారం రుణం మంజూరు చేయడానికి ముందుకు వెళ్తారు. గడువు తేదీ తర్వాత లేవనెత్తిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోరు మరియు నా క్లయింట్ ఎటువంటి బాధ్యత వహించరు.

స్థలం : కూకట్‌పల్లి, హైదరాబాద్
తేదీ : 28.08.2025

**ఆర్. వెంకటేశ్వర్ రావు, బి.ఎ., ఎల్.ఎల్.బి., న్యాయవాది**
హెచ్.నం. 5-3-29, రామాలయం టెంపుల్ దగ్గర, కూకట్‌పల్లి, హైదరాబాద్-72.
సెల్: 9391093566 / 8519985749.

**PUBLIC NOTICE**

Public Notice hereby given that my Client **Mr. MOVVA BHEEMASANKARA RAO** S/o. MOVVA VENKATA RAMAIAH own and possess a Flat No. 501 in Fifth Floor of "NEEL KALYAN APARTMENT" on Plot Nos. C-23 & C-24 in Survey Nos. 317 & 458, admeasuring built up area of 769 Sq. feet together with an undivided share of land 20 Sq. yards out of total land 718.46 Sq. yards, situated at Kamala Nagar Housing Colony, Under GHMC Kapra Circle, Kapra Mandal, Medchal-Malkajgiri District, Telangana State., and that my said client lost or misplaced some where the **Original Sale Deed bearing No. 1804/1996 dated 23.05.1996 Registered with the office of the Sub Registrar, Malkajgiri**., while travelling from Kushaiguda to Sainikpuri on bike dated 10.08.2025 around 11:00 am.

Publice at large are hereby cautioned that any person/persons, dealing with or in respect of the above said property of my client on the basis of the said lost original Sale Deed, shall be doing so at their own risk and costs, as my client continue to be the sole and absolute owner of the above described property and that my client shall not be liable for the same. Further public at large are requested to hand over the above described original sale deed, if found to my client at the address mentioned above.

**Sd/- Mohammed Raoof**
**Advocate**
**Mobile: 8466861350**

**భారతీయ స్టేట్ బ్యాంక్**
**సీల్ బ్రాంచ్ (20938) పాల్వంచ, భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా.**

**ఋణగ్రహీతకు డిమాండ్ నోటీస్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీస్
దిగువ తెలిపిన వ్యక్తులు ఋణగ్రహీతలు కాలం నెం: 1 మరియు హామీదారుడు కాలం నెం: 2 తనఖా పెట్టిన ఆస్తుల వివరాలు కాలం నెం. 3 లో పేర్కొనబడినవి. సంబంధిత ఋణగ్రహీతలను మరియు హామీదారుడుని పలుమార్లు కోరినప్పటికి కాలం నెం: 4 లో తెలిపిన బకాయి పడిన మొత్తాలను తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత మరియు హామీదారుడు విఫలమైనందున ఇట్టి బకాయిలను ఆర్‌బిఐ మార్గదర్శక సూత్రాల ప్రకారం NPA గా వర్గీకరించబడినవి. అందువలన సర్ఫేసీ యాక్ట్‌లోని సెక్షన్ 13(2) క్రింద సంబంధిత లోన్ ఎ/సి ఋణగ్రహీతకు మరియు హామీదారుడు ది. 31-07-2025న పంపిన నోటీస్‌లు తిరస్కరించడం వలన ది. 01-08-2025 తిరిగి కార్యాలయంకు వచ్చినవి. అందువలన ఈ నోటీస్ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా కాలం నెం: 4 లో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసింది ఋణగ్రహీతను మరియు హామీదారున్ని కోరడమైనది. ఈ నోటీస్ ఎటువంటి పక్షపాతం లేకుండా బ్యాంక్‌కు చట్టంలోని ఏ ఇతర నిబంధనల క్రిందనైన తగినవని భావించిన విధంగా సదరు ఇతర చర్యలు లేదా చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టేందుకు బ్యాంక్‌కు హక్కు ఉంది.

| ఋణగ్రహీత పేరు, చిరునామా మరియు ఎ/సి నెం (1) | హామీదారుని పేరు మరియు చిరునామా (2) | తనఖా ఉంచిన ఆస్తుల వివరాలు (3) | బాఖీలు (4) |
|---|---|---|---|
| **మెస్సర్స్ సత్యనారాయణ ఇంజనీరింగ్ వర్క్స్ మేనేజింగ్ పార్టనర్స్** 1. శ్రీ వడ్లమూడి సత్యనారాయణ తండ్రి వీరన్న ఇ.నెం. 5-4-56, గాంధీనగర్, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. 2. శ్రీ వడ్లమూడి రవిచంద్ర, తండ్రి: సత్యనారాయణ, ఇ.నెం. 2-2-252, హౌసింగ్ బోర్డు కాలనీ, చుంచుపల్లి గ్రామపంచాయత్, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. 3. శ్రీమతి వడ్లమూడి మాధవి భర్త: సత్యనారాయణ, ఇ.నెం. 5-4-56, గాంధీనగర్, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. **లోన్ ఖాతా నెం. 62477531992** | NA | ACC షీట్ రూఫ్డ్ H.No. 5-4-26, 2000.00 చ.అ.ల పునాది విస్తీర్ణంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ, గాంధీనగర్‌లో ఉన్న 373.00 మీటర్లకు సమానమైన 446.00 చ॥గ॥ల ఖాళీ స్థలం. శ్రీ వడ్లమూడి సత్యనారాయణ S/o. లేటు వీరన్న, గాంధీనగర్, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 452/1997 తేదీ 26-04-1997 SRO కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. **సరిహద్దులు (డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు:** ప్లాట్ నయూం, **పశ్చిమం:** మున్సిపల్ రోడ్, **ఉత్తరం:** గంగాధర్ ప్లాట్, **దక్షిణం:** గుంటి రాజయ్య & చంద్రకళల ప్లాట్లు. | **ది. 30-07-2025 నాటికి రూ. 23,27,283/- (అక్షరాల ఇరవై మూడు లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల యనభై మూడు మాత్రమే)** |

**తేదీ: 29-08-2025**
**స్థలం: పాల్వంచ**
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## డా. గంటెపాక శ్రీనుకు సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ పురస్కారం

**చిట్యాల ఆగస్టు 28(సాక్ష్యం):**
చిట్యాల మున్సిపాలిటీకి చెందిన డాక్టర్ గంటపాక శ్రీను ప్రతిష్ఠాత్మక సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యారు. సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఎస్పిఎల్టిఓ) ఈ అవార్డుకు ఆయనను ఎంపిక చేసినట్లు సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ వై. నాగయ్య, ప్రెసిడెంట్ కేఎస్. లక్ష్మణరావు గురువారం వెల్లడించారు. వారు మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల నుండి వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు.



సంస్కృత భాషా సాహిత్యానికి విశేష కృషి చేసినందుకు గంటె పాక శ్రీను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 5 న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞానమందిర్‌లో ఈ నెల 31న జరగనున్న కార్యక్రమంలో ఈ జాతీయ పురస్కారం ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హైదరాబాదులోని ఖైరతాబాద్ డిగ్రీ కళాశాలలో సంస్కృత భాష అసిస్టెంట్ ప్రొఫెసర్ గా డాక్టర్ గంటెపాక శ్రీను పనిచేస్తున్నారు. తాను సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డుకు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, తన ఎంపికలో సహకరించిన ఎస్పిఎల్టిఓ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కాలేజీ ప్రొఫెసర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారానికి ఎంపిక కావడం పట్ల ఖైరతాబాద్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి .రాజేంద్ర కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

## అన్ని విఘ్నాలను తొలగించే స్వామి విగ్నేశ్వరస్వామి

### మార్కెట్ చైర్మన్ వెంకటయ్య

**చౌటుప్పల్ ఆగస్టు 28 (సాక్ష్యం):**
మనం చేసే పనులలో విఘ్నానాలను తొలగించి మంచి జరిగేలా ఆశీర్వదించే స్వామి విగ్నేశ్వర స్వామి అని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య తెలిపారు. చౌటుప్పల్



పట్టణంలోని వలిగొండ రోడ్డులో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన ది ప్రెస్ క్లబ్ చౌటుప్పల్ వారి సౌజన్యంతో శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాత్రికేయులు ఏర్పాటుచేసిన శ్రీ వినాయక స్వామికి ఆకుల ఇంద్రసేనారెడ్డి తో కలిసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భగవంతుని పట్ల ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ లను పాత్రికేయులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు, నాయకులు పాల్గొన్నారు.

## పలు మున్సిపాలిటీ వార్డుల్లో పర్యటించిన ఎంఐఎం అధ్యక్షులు మొహీద్ పటేల్

**నారాయణ ఖేడ్ ఆగస్టు 28( సాక్ష్యం న్యూస్ ):**
నారాయణఖేడ్ : పట్టణంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు



ఎంఐఎం అధ్యక్షుడు న్యాయవాది మొహీద్ పటేల్ గురువారం పలు మున్సిపాలిటీ వార్డుల్లో పర్యటించారు. వార్డ్ 12, 13తో పాటు వెంకటేశ్వర థియేటర్ పరిసరాలు, కాశీ విశ్వనాథ దేవాలయం, బడి మస్జిద్, ఖురేషీ మస్జిద్, ముత్యాల పోచమ్మ దేవాలయం, మరియు ఇతర కాలనీలలో ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంఐఎం పార్టీ కృషి చేస్తుంది. ఎప్పుడూ ప్రజలకు అందుబాటులోనే ఉంటుంది అని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో ఎంఐఎం నాయకులు మజ్హార్, చంద్ పాషా, సల్మాన్ పటేల్, అయ్యూబ్, అహద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలను చేపట్టాలి

- ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉంది
- జిల్లా యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నారు
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ
- రామాయంపేటలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన
- అధికారులంతా అలర్టుగా ఉండాలి
- ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించాలి
- ప్రజా రక్షనే ధ్యేయంగా పని చేయాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- రక్షణ సహాయక చర్యల నిమిత్తం 9391942254 కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**మెదక్ జిల్లా ప్రతినిధి (సాక్ష్యం న్యూస్) 28 ఆగస్టు:**
రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ మెదక్ జిల్లాలోని రామాయంపేట లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. వరద బాధితులతో మాట్లాడారు . లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు సహాయక చర్యలను చేపట్టాలని ఆదేశించారు . గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అతి భారీ వర్షాల వల్ల రామాయంపేట జలదిగ్బంధంలో చిక్కుకుందన్నారు . గత రెండు రోజుల నుండి భారీ వర్షాలలో చిక్కుకున్న 60 మందిని జిల్లా డిజాస్టర్ యంత్రాంగం ,రెవిన్యూ , పోలీసులు , వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కాపాడారన్నారు . ఇద్దరూ వ్యక్తులుగల్లంతయ్యారన్నారు వరదల్లో కొట్టుకుపోయిన ఒకరి మృతదేహం లభించిందని మంత్రి వెల్లడించారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు . జిల్లా కు చెందిన ప్రభుత్వ యంత్రాంగం ప్రజలను కాపాడే పనిలో నిమగ్నమై ఉన్నారన్నారు.



వరద ప్రాంతాల్లో, లోతట్టు ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో మంత్రి టెలిఫోన్లో సమీక్షించారు. గత 50 ఏళ్ల లో ఇంతటి భారీ వర్షాలను చూడలేదని స్థానిక ప్రజలు మంత్రికి తెలిపారు. మెదక్ జిల్లాలోని రామాయంపేట లోని కామారెడ్డి రోడ్ లో ఉన్న బీసీ కాలనీ నీటి మునిగిన ఇండ్లను వరదని ఉద్రిత్తిని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరిశీలించారు. రామాయంపేటలోని వరద ప్రభావిత ప్రాంతాలను లోతట్టు ప్రాంతాలను మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు గారితో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి నిత్యవసర వస్తువులను భోజనాలను బట్టలను బెడ్ షీట్లను అందజేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. నిజాం పేట మల్క చెరువు , కోనాపూర్ , నందిగామ రోడ్డు లో దెబ్బ తిన్న బ్రిడ్జి , సాయి చెరువు అలుగు లను క్షేత్ర స్థాయిలో మంత్రి దామోదర్ రాజనర్సింహా పరిశీలించారు. వచ్చే రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలు రెవిన్యూ ,పోలీస్ ,డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బందికి సహకరించాలని మంత్రి ప్రజలకు సూచించారు. భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు సురక్షితమైన ప్రదేశాలలో ఉండాలని సూచించారు. దెబ్బతిన్న ఇండ్లు , పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లు పరిశీలించారు. ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు జననష్టం జరగకుండా నష్ట నివారణ చర్యలను చేపడుతున్నామన్నారు .దెబ్బతిన్న రోడ్లను త్వరలో పునరుద్ధరిస్తామన్నారు. పంట నష్టం .ఆస్తి నష్టం అంశాలను రెవిన్యూ యంత్రాంగం అంచనాలు రూపొందిస్తున్నారన్నారు . గత 50 ఏళ్ల చరిత్రలో ఇంతటి వర్షం కురవలేదన్నారు . రామాయంపేట , కామారెడ్డి, మెదక్ లలోని కొన్ని మండలాలలో, ప్రాంతాలలో సుమారు 200 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదయింద అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని మంత్రి వెల్లడించారు. ప్రజలకు పూర్తి అండగా ప్రభుత్వ యంత్రాంగం ఉందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు , రాష్ట్ర , జిల్లాస్థాయి అధికారులు నిరంతరం సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా .

# ఎన్నికలకు ముందే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

### ఆర్టీసీ బీసీ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గొలనకొండ వేణు

**నర్సంపేట ఆగష్టు 28( సాక్ష్యం న్యూస్ ) :**
రాష్ట్రంలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆర్టీసీ బీసీ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గొలనకొండ వేణు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, రేవంత్ రెడ్డి సీఎం కావాలని ఆర్టీసీ కార్మికులు వందకు వంద శాతం క్రియాశీలకంగా పని చేశారని ఆయన గుర్తు చేశారు. ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యం వచ్చి కూడా రెండు సంవత్సరాలు కావస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఎజెండాలో ఇచ్చిన హామీ ప్రకారం ఆర్టీసీని పూర్తి స్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేసి, అపాయింటెడ్ డేట్ ను ప్రకటిస్తామన్న హామీని విస్మరించడం చాలా బాధాకరమన్నారు. అడుగు దూరంలో ఆగిన ఆర్టీసీ కార్మికుల ఆత్మగౌరవం ఆర్టీసీ ప్రభుత్వ విలీనం 90% శాతం పూర్తి అయ్యిందని, ఒకే ఒక్క కలం పోటుతో విలీనం తేదీ కోసం 40 వేల మంది ఆర్టీసీ కార్మికులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారని అన్నారు. మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీ కార్మికులుగా మేమందరం విజయవంతంగా కృషి చేయడం వలన ప్రభుత్వానికి పేరు, ప్రతిష్టలు తీసుకురావడమే కాకుండా ఇటీవల 200 కోట్ల మంది మహిళా ప్రయాణీకులు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకొని 6,700 కోట్ల డబ్బును ఆదా చేసుకొని సంబురాలు చేసుకున్నామన్నారు. ఒక బస్సులో రెండు బస్సుల



మందికి పైగా ప్రయాణీకులు జర్నీ చేస్తున్నా ఓపికతో డ్యూటీలు చేస్తున్నాం. తెలంగాణ రైతంగానికి 9 రోజులలో 9 వేల రూపాయల కోట్లు జమ చేసి రికార్డు సృష్టించిన సీఎం రేవంత్ రెడ్డికి ఆర్టీసీ ప్రభుత్వ విలీన అపాయింటెడ్ డేట్ ను అమలు చేయడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. రవీంద్ర భారతిలో జరిగిన ఓ కార్యక్రమంలో మీ మాటే శాసనంగా గద్దర్ పేరిట నంది అవార్డులు ప్రకటించడమే కాదు, ఆచరణలో చూపి అందరి దృష్టిని ఆకర్షించారు. విలీనం పైన కూడా అదే విధంగా మీ మాటే ఆర్టీసీ కార్మికులకు శాసనం కావాలన్నారు. జీతాల పెరుగుదల లేక నేటి సమాజంలో పెరిగిన ధరలకు తోడు కుటుంబ పోషణ, పిల్లల చదువులకు, పెళ్లీళ్లకు ఆర్టీసీ ఉద్యోగులు అప్పుల ఊబిలోకి నెట్టబడ్డారు. అప్పులకు వడ్డీలు కట్టలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేక తెలంగాణ సాధించుకున్న తర్వాత రాష్ట్రంలో అతి తక్కువ జీతాలతో ఎక్కువ కష్టపడుతున్న ఆర్టీసీ కార్మికులకు సెప్టెంబర్ మొదటి వారంలో విడుదల కానున్న స్థానిక ఎన్నికల కోడ్ ను దృష్టిలో పెట్టుకొని పెండింగ్ లోనున్న రెండు పీఆర్సీలలో ఒక పీఆర్సీ ఏప్రిల్ 2021 తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులతో సమాన జీత భత్యాలు ఉండే విధంగా 48 శాతం ఫిట్ మెంట్ ప్రకటించాలని ఆయన అన్నారు. 2021లో 3,800 కోట్ల ఆదాయం, 2025లో 8,700 కోట్ల ఆదాయం 2026లో ఆర్టీసీ ఆదాయం ఏకంగా 10 వేల కోట్ల రూపాయల ఆదాయంతో ఆర్టీసీ సరికొత్త రికార్డు సృష్టించబోతుంది. అంటే ఆర్టీసీ లాభాలు వెయ్యి కోట్ల నుంచి 1500 కోట్ల వరకు ఉంటుంది. 52 నెలల వేతన సవరణ జాప్యానికి ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేదు, వేతన పెంపు భారం పూర్తిగా ఆర్టీసీకే చెల్లుతుందన్నారు. వేతన సవరణ కోసం ఆర్టీసీకి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని, తద్వార ప్రభుత్వ విలీనం చేస్తే యావత్తు ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వానికి , సీఎం రేవంత్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని ఈసందర్భంగా వేణు విజ్ఞప్తి చేశారు.

## ప్రజలపై భారాలు పెంచడానికే కేంద్ర విద్యుత్తు చట్టం

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**నర్సంపేట ఆగష్టు 28 ( సాక్ష్యం న్యూస్ ) :**
విద్యుత్ రంగాన్ని ప్రైవేటుకరించి ప్రజలపై భారాలు మోపేందుకే నూతన కేంద్ర విద్యుత్ చట్టాన్ని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రజా వ్యతిరేక నూతన కేంద్ర విద్యుత్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని లేకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఎంసిపిఐ(యు) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో విద్యుత్ పోరాట అమరవీరులు రామకృష్ణ బాలస్వామి విష్ణువర్ధన్ల 25వ వర్ధంతి డివిజన్ సహాయ కార్యదర్శి కామ్రేడ్ కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దారపు రమేష్



మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు రాష్ట్రాల పరిధిలో ఉన్న విద్యుత్తు రంగాన్ని కేంద్రం పరిధిలోకి తీసుకువచ్చి నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని పార్లమెంట్లు ప్రవేశపెట్టిందన్నారు. ఈ క్రమంలో స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమవుతున్నారని తమ ఇష్టానుసారంగా కరెంటు చార్జీలను పెంచేందుకు పూనుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే రైతు సంఘాలు కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని నిరసిస్తూ ఉద్యమాలు చేస్తున్న మోడీ ప్రభుత్వానికి కనీస చలనం కలగకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు విధానాలకు లోబడి డిస్కాం లుగా విడగొట్టి ప్రైవేటీకరించేందుకు పూనుకుంటే వామపక్ష పార్టీలు ప్రజలు పెద్ద ఎత్తున పోరాడినారని ఈ క్రమంలో చలో అసెంబ్లీకి పిలుపునిస్తే లక్షలాదిమంది పోరాటంలో పాల్గొన్నారని అప్పటి ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి లాఠీలను తూటాలను తుపాకులను ఉపయోగించి రామకృష్ణ విష్ణువర్ధన్ బాలస్వామి ప్రాణాలను బలి కొన్నారని వందలాది మందికి గాయాలయ్యాయని పేర్కొన్నారు ఆ విద్యుత్ పోరాట ఫలితంగా అప్పటి ప్రభుత్వం ఆ తర్వాత జరిగే ఎన్నికల్లో ఘోరంగా ఓటమిపాలైందని ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన పాలకులు విద్యుత్ చార్జీల జోలికి రాలేదని అదే గుణపాఠం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తప్పదన్నారు. ఇప్పటికైనా కేంద్రం తీసుకువచ్చిన నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూరావు వంగళ రాధసుద జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం డివిజన్ నాయకులు కర్నే సాంబయ్య భైరబోయిన నరసయ్య గద్దం స్వరూప గుర్రం రవి గణిపాక బిందు కందికొండ సాంబయ్య అజయ్ విజయ లక్ష్మి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలలో భద్రత చర్యలు పాటించండి

### ట్రాన్స్ కో ఏఈ మంగమ్మ

**ఖానాపురం, ఆగష్టు28(సాక్ష్యం న్యూస్ ):**
గణేష్ మండపాలలో విద్యుత్ పట్ల నిర్లక్ష్యం వహించకుండా భద్రత చర్యలు పాటించాలని వరంగల్ జిల్లా ఖానాపురం మండల ట్రాన్స్ కో ఏఈ ఏ.మంగమ్మ తెలిపారు. ఈసందర్భంగా ఏఈ మంగమ్మ గణపతి నిర్వాహకులకు, ఎలక్ట్రిషియన్లకు పలు సూచనలు వివరించారు. మండపాలను విద్యుత్ లైన్ల క్రింద లేదా విద్యుత్ లైన్లు లేదా ట్రాన్స్ ఫార్మర్ల దగ్గర ఏర్పాట్లు చేయవద్దు. రేటెడ్ ఇ.ఎల్.సి.బి. (ఎర్త్ లీకేజి సర్క్యూట్ బ్రేకర్) మరియు అవసరమైన యం.సి.బి.లు పండల్స్లో ఏర్పాటు చేయాలి. పోలీసులు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం వాలంటీర్లకు ఐడి కార్డులు తప్పనిసరిగా ఉండాలి. పండల్స్ వైరింగ్ లైసెన్స్ పొందిన ఎలక్ట్రిషియన్ తో చేయించాలి.



వైరింగ్ ఎలాంటి జాయింట్లు లేవని తనిఖీ చేసి నిర్ధారించుకోవాలి. కనెక్ట్ చేయబడిన లోడ్ల ప్రకారం మరియు సరైన ఇన్సులేషన్ తో రేటెడ్ కేబుల్ వైర్లను ఉపయోగించాలి. సర్వీస్ కేబుల్స్ ను హుకింగ్ చేయవద్దు. విద్యుత్ వైర్లు ఇనుప పైపులను తాకరాదు. తప్పనిసరి అయితే, తాకే ప్రదేశాలలో సరైన ఇన్సులేషన్ ను అందించాలి. వైర్లను నేలపై ఉంచవద్దు తప్పనిసరి అయితే సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. సరైన ఎర్తింగ్ తో త్రీ పిన్ ప్లగ్లను ఉపయోగించుకోవాలి. పండల్స్ నిర్మాణానికి ఇనుప పైపులు ఉపయోగించినట్లయితే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ను నివారించడానికి వాటిని ఇన్సులేటెడ్ మెటీరియల్ తో కప్పాలి. ఒకసారి సర్వీస్ వైర్ పోల్ కు అమర్చిన తరువాత, సంబంధిత ఏరియా లైన్మెన్ లేదా జె.యల్.యం.కు తెలియకుండా ఎటువంటి మార్పులు చేయకూడదు. ఇన్వర్టర్ లేదా జనరేటర్ ఉపయోగించినట్లయితే, రిటర్న్ కరెంట్ ప్రవాహాన్ని నివారించడానికి సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. అన్ని ఇన్స్టాలేషన్లకు సరైన ఎర్తింగ్ ఉందని తనిఖీ చేసి నిర్ధారించుకోవాలి. తడి చేతులతో విద్యుత్ స్విచ్లు / స్విచ్ బోర్డులు లేదా ఏదైనా విద్యుత్ ఇన్స్టాలేషన్లను తాకవద్దు. పిల్లల భద్రత కోసం స్విచ్ బోర్డులను సరైన ఎత్తులో ఏర్పాటు చేయాలి. ప్రతి గణేష్ మండపం వద్ద భద్రతా జాగ్రత్తల ఫ్లెక్సీలు/ పోస్టర్లను ఏర్పాటు చేయాలి. మండపాలకు విద్యుత్ సరఫరా ఇవ్వడానికి ముందు వైరింగ్ ను సంబంధిత ఏరియా ఓ , యం సిబ్బందితో తనిఖీ చేయించాలి. విద్యుత్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించి గణపతి వేడుకలు ఉత్సాహంగా జరుపుకోవాలని కోరారు.

## నాచారం రోడ్డు ఐఐసిటి వద్ద బాటిల్ నెక్ రోడ్డును వెడల్పు చేయాలని జెడ్‌సికి ఎమ్మెల్యే వినతి



**సికింద్రాబాద్, ఆగస్టు 28 (సాక్ష్యం)....** నాచారం ప్రధాన రహదారి హబ్సిగూడ చౌరస్తా నుండి నాచారం వెళ్లే దారిలో ఎడమవైపు ఐఐసిటి ఇన్స్టిట్యూట్ కుడివైపు ఐఐసి టి క్వార్టర్స్ ఉన్నాయి. ఈ రెండింటి మధ్యలో ఉన్న ఈ రహదారి చాలా చిన్న రోడ్డు కేవలం రెండు వైపులా కలిసి 50 అడుగుల రోడ్డు మాత్రమే ఉన్నదని పేర్కొన్నారు. పెరిగిన జనాభా వల్ల నాచారం నుండి ఎవరైనా హబ్సిగూడ వరకు వచ్చేవారికి లేదా హబ్సిగూడ నుండి నాచారం వెళ్లే వారికి ఐఐసిటి వద్ద బాటల్ నెక్ అవటం వలన నిత్యం ట్రాఫిక్ సమస్యలతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయమై ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి ఐఐసిటి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి రోడ్డు వెడల్పుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దానికి ఐఐటి డైరెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ఎమ్మెల్యేకి సమాధానం ఇస్తూ లేఖ రాశారు. అందులో జిహెచ్ఎంసి అధికారుల ద్వారా రోడ్డు వెడల్పు కొరకు లెటర్ ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది. ఇదే విషయమై జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఎమ్మెల్యే ఐఐసిటి వద్ద రోడ్డు వెడల్పు కొరకు కావలసిన కార్యాచరణ రూపొందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో విజృంభించిన చైన్ స్నాచర్స్

### – మహిళపై దాడి – పుస్తెలతాడు చోరీ



**ఉప్పల్, ఆగస్టు 28 (సాక్ష్యం)...** ఉప్పల్ టీచర్స్ కాలనీలో చైన్ స్నాచర్స్ మరోసారి రెచ్చిపోయారు. ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న మహిళను వెంబడించి తిరిగి ఆమె ముక్కుపై దాడి చేసి ఆమె మెడలోని మూడు తులాల పుస్తెలతాడును ఎత్తుకెళ్లిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు కథనం ప్రకారం ఉప్పల్ కళ్యాణపురి టీచర్స్ కాలనీలో నివసిస్తున్న ఎం మాసమ్మ (41) గురువారం పాత సామాన్లు షాప్ లో ఇచ్చి తిరిగి ఇంటికి వెళుతుండగా వెనుక నుంచి ఇద్దరు దుండగులు బైక్ పై వచ్చారు. ఒకరు బైక్ పైన ఉండగా మరొకరు ఆమెకు ఎదురు తిరిగి ముక్కుపై కొట్టి మెడలో ఉన్న మూడు తులాల పుస్తల తాడును లాక్కెళ్ళినట్లు ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఉప్పల్ పోలీసులు తెలిపారు.

## దివ్యాంగులకు పెన్షన్ పెంచాలి


### – మందకృష్ణ మాదిగ డిమాండ్



**వరంగల్ ( సాక్ష్యం న్యూస్ ) :** ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ పెంచాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 9న హైదరాబాద్ లో పెన్షన్ దారుల భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఆయన గీసుకొండ మండలం మరియపురంలోని ఓ వివాహ వేడుకల మందిరం గీసుకొండ, సంగెం, దుగ్గొండి, నల్లబెల్లి మండలాల దివ్యాంగులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లు పెంచుతామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ,దివ్యాంగులను పట్టించుకోవడంలేదని విమర్శించారు. ప్రభుత్వ మోసం.. ప్రతిపక్షాల మౌనం వల్లే దివ్యాంగులకు పెన్షన్ పెరగడం లేదన్నారు. వృద్ధులు, వితంతువుల పింఛన్లు రూ.4000, వికలాంగుల పెన్షన్లు రూ.6000, కండరాల వ్యాధితో బాధపడుతున్న వారి కి రూ.15000 లు పింఛన్లు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్ ఎస్ పీ, వీహెచ్పీఎస్ రాష్ట్ర నాయకులు వేల్పుల సూరన్న, కట్ల రాజశేఖర్, ఇనుముల పూర్ణయ్య, చిన్నపెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ మండల కేంద్రంలో రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ ఆకస్మిక తనిఖీలు





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 (సాక్ష్యం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ డోర్నకల్ మండల కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, ఆసుపత్రి పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన చికిత్స అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం జరగరాదని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్, క్షయ%–%మలేరియా నిర్మూలన వంటి పథకాలు అర్హులందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఆరోగ్యం పరమధనం %–% ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం అని ఆయన గుర్తు చేశారు.ఆరోగ్య కేంద్రం తరువాత మరికొన్ని ప్రభుత్వ కార్యాలయాలను కూడా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్ పరిశీలించి, సిబ్బంది సమయానికి హాజరై ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మట్టి రోడ్డు వేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన గ్రామస్తులు



**దేవరకద్ర ఆగస్టు 28 ( సాక్ష్యం)** నియోజకవర్గ పరిధిలో కౌకుంట్ల మండల పరిధిలోని వెంకటగిరి వెంకంపల్లి మధ్యలో మట్టి రోడ్డు వేయాలని కోరుతూ గురువారము గ్రామస్తులు తాహ సిల్దార్ సుందరజ్ కు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఆ రెండు గ్రామాల మధ్యలో రైల్వే అండర్ బ్రిడ్జిపనులు జరుగుతున్నందుకు వెంకంపల్లి వద్ద రైల్వే గేట్ మూసి వేయడం జరిగింది. దానివలన రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్నదని గ్రామస్తులు తెలిపారు. ఊరిలో నుంచి రోడ్డు పూర్తిగా గుంతల మయంగా ఉండ దంతో వాహనదారులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రజలు తెలిపారు. అందుకు అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే మట్టిరోడు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితిపై జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క టెలికాన్ఫరెన్స్



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 28 ( సాక్ష్యం)..** కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితులపై జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, కలెక్టర్, ఎస్పీతో పాటు అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అధికారులు జిల్లాలోని వర్షాల తీవ్రత, వరద ఉధృతి, నష్టపరిస్థితులపై మంత్రికి వివరాలు అందించారు. వర్షం తగ్గుముఖం పట్టినప్పటికీ, ఎలాంటి అప్రమత్తత లోపం జరగకుండా చూడాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. వర్షం పూర్తిగా ఆగే వరకు సహాయక చర్యలు నిరంతరం కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు.

**మంత్రి సీతక్క ఆదేశాలు:**

ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు ప్రత్యక్ష పర్యటనలు నిర్వహించాలి.లోతట్టు ప్రాంతాల ఇళ్లను పరిశీలించి, నీరు చేరిన ఇళ్లలోని ప్రజలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలి. నీటి ముంపు ఉన్న ఇళ్ల నుంచి నీరు బయటికి పంపే చర్యలు చేపట్టాలి. విద్యుత్, వ్యవసాయ, మంచినీటి సరఫరా, పంచాయతీరాజ్ శాఖలు తక్షణం నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలి. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలకు మనోధైర్యం కల్పించాలి. గ్రామాల్లో శానిటేషన్ పనులను వేగవంతం చేసి వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలి. వాగులు, చెరువుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలి. ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరికలు జారీ చేసి ప్రజలను అప్రమత్తం చేయాలి. ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా అత్యంత జాగ్రత్తలు పాటించాలి. వాతావరణం అనుకూలించగానే స్వయంగా జిల్లాలో పర్యటించి పరిస్థితులను సమీక్షిస్తానని మంత్రి సీతక్క తెలిపారు.

## భారీ వర్షాలతో అతలాకుతలం





**బాన్సువాడటౌన్ ఆగస్టు 28 ( సాక్ష్యం)..** బాన్సువాడ పట్టణంలో కురుస్తున్న అకాల వర్షం వల్ల లోతట్టు ప్రాంతాలు కల్కి చెరువు, మంజీర వంతెన ను పరిశీలించి వరద పరిస్థితులను అధికారులతో సమీక్షించిన ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు ,మాజీ డీసీసీబీ చైర్మన్ భాస్కర్ రెడ్డి ,నాయకులు గంగాధర్, ఎజాజ్,రవీందర్, గోపాల్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,శ్రీధర్,శ్రీనివాస్, కొనపూర్ గంగాధర్ పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో బీబీపేట జలదిగ్బంధం




**బీబీపేట మండల్ ఆగస్టు 28 ( సాక్ష్యం)..** బీబీపేట మండల కేంద్రంలో భారీ వర్షాల కారణంగా బీబీపేట మత్తడి అతి ఉధృతంగా పొంగి పేట కామారెడ్డి వెళ్లే దారిలో వందన తెగిపోయి రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయి. మరియు బీబీపేట కట్ట గండిపడడంతో బీబీపేట మండల వాసులు అధికారులు తక్షణమే స్పందించి అధిక సంఖ్యలో వచ్చి అట్టి గండిని ఉదయం 7 గంటల నుండి సాయంత్రం వరకు జెసిబిల ట్రాక్టర్ల సహాయంతో అట్టిబొంగను పూడ్చి పూర్తి వేసి రాబోయే ప్రమాదాన్ని ఆపారు. అధికారులు ముందు జాగ్రత్తగా తుజాల్పూర్, శేరి బిబిపేట, నస్కల్, నందగోకుల్, గల ప్రాంతవాసులకు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు..

## అమీర్‌నగర్‌కు మైక్ సెట్‌ను విరాళంగా అందించిన ట్రాఫిక్ ఎస్ఐ ఆకుల రఘుపతి

**కమ్మర్‌పల్లి ఆగస్టు 28 ( సాక్ష్యం)..** ఆర్మూర్‌లో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ ఆకుల రఘుపతి తన స్వగ్రామమైన కమ్మర్ పల్లి మండలం లోని అమీర్ నగర్ గ్రామానికి ప్రతిరోజు ప్రతి గంటకి ఒకసారి భగవద్గీత శ్లోకాలు వినిపించే మైక్ సెట్ అవసరం ఉంది అని తెలియగానే వినాయక చవితి సందర్భంగా గ్రామ ప్రజల సమక్షంలో స్థానిక గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు మైక్ సెట్ ను అందించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ,గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామానికి అవసరం ఉంది అని అడగగానే మైక్ సెట్ ను అందించిన రఘుపతి కి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తను నిర్వహిస్తున్న వృత్తిలో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని అమీర్ నగర్ గ్రామ ప్రజల తరఫున కోరుకుంటున్నామని అన్నారు.

## కేజీబీపీ పాఠశాల వద్ద వర్షపు నీరు తొలగింపు

**కమ్మర్ పల్లి.ఆగస్టు 28 ( సాక్ష్యం)..** కమ్మర్ పల్లి మండలంలోని కేజీబీపీ పాఠశాల ప్రాంగణంలో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా వర్షపు నీరు నిలిచిపోయింది. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎంపీడీవో జెసిబి సహాయంతో నీటిని తొలగించారు.వర్షం కారణంగా పాఠశాల చుట్టుపక్కల లోతట్టు ప్రాంతాల నుండి నీరు చేరడంతో పాఠశాల ఆవరణలో పెద్ద ఎత్తున నీరు నిలిచిపోయిందని స్థానికులు తెలిపారు. విద్యార్థుల ఆటంకం కలగకుండా తక్షణమే నీటి ప్రవాహాన్ని మళ్లించే పనులు చేపట్టినట్లు ఎంపీడీవో తెలిపారు. పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.





### జిఆర్ కాలనీలో వరద ప్రభావిత

## ప్రాంతాల పర్యటనలో మంత్రి సీతక్క

– పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్







**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 28 ( సాక్ష్యం)..**కామారెడ్డి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ శెట్కార్ పరిశీలించారు. వర్షాల కారణంగా రహదారులు కోతకు గురైన పరిస్థితులను, లోతట్టు గ్రామాల్లో ముంపు ముప్పును మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను ఆరా తీశారు.

## కమ్మర్పల్లిలో మురికి కాలువల పరిశీలన



**కమ్మర్‌పల్లి ఆగస్టు 28 ( సాక్ష్యం)..** కమ్మర్పల్లి మండల కేంద్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గ్రామంలోని మురికి కాలువలు జోరుగా ప్రవహించాయి. పరిస్థితిని గమనించిన ఎంపీడీవో గ్రామంలో తిరుగుతూ మురికి కాలువలను పరిశీలించారు గ్రామంలో ఎక్కడా మురికినీరు నిలువకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత గ్రామపంచాయతీ అధికారులను ఆయన ఆదేశించారు. వర్షం కారణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా కాలువల్లో ఉన్న చెత్త, మురికి తొలగించే పనులు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ ప్రజలు కూడా పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలని, వర్షాల సమయంలో మురికినీరు నిల్వ ఉండేలా నిర్లక్ష్యం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.అయన వెంట గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కోతకి గురైన రోడ్డు కల్వర్ట్ పరిశీలించిన సబ్ కలెక్టర్






**కమ్మర్‌పల్లి ఆగస్టు 28 ( సాక్ష్యం)...** కమ్మర్ పల్లి మండలం లో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాల కారణంగా ఉప్లూర్ వెళ్లే రోడ్, కల్వర్ట్ తీవ్రంగా దెబ్బతిన్నది. వరద నీటి ఒత్తిడికి రహదారి కొంత భాగం కొట్టుకుపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కారణంగా గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఆర్మూర్ సబ్ కలెక్టర్ రోడ్డును పరిశీలించారు. స్థానిక అధికారులతో చర్చించి, వెంటనే తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు రాకపోకలు సులభతరం చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అయన వెంట ఎంపీడీవో రాజ శ్రీనివాస్, తాసిల్దార్ ప్రసాద్, ఏపీవో, సదాశివ్ గ్రామపంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలి



**కమ్మర్ పల్లి ఆగస్టు 28 ( సాక్ష్యం)..** భారీ వర్షాల కారణంగా కమ్మర్ పల్లి మండల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని పశు సంవర్ధక శాఖ డాక్టర్ రాజశేఖర్ రావు కోరారు. వర్షాలు తగ్గేవరకు పశువులకు గ్రాసం, తదితర దాణాను ఇంటి వద్దనే అందించాలని పేర్కొన్నారు. పశువులు , గొర్రెలు, మేకలు కరెంట్ షాక్ కు గురైన , ఈ భారీ వర్షాల వల్ల ఏ విధమైన పశువుల ,గొర్రెల, మేకల నష్టం జరిగిన మండల పశువైద్యాధికారికి తెలియజేయాలని కోరారు.

## అంధకారంలో మూడు 33/11 సబ్ స్టేషన్‌లు

**సిరికొండ ఆగస్టు 28 ( సాక్ష్యం)..**అంధకారంలో మూడు 33/11 సబ్టేషన్లు. సిరికొండ 132 సబ్టేషన్ నుండి గడ్కోలు, ముషీర్ నగర్, హొన్నాజిపేట్, 33/11 కేవీ సబ్ స్టేషన్ లకు వెళుతున్న సప్లై స్తంభాలు భారీ వర్షాల కారణంగా నేలకొరిగాయి గడ్కోలు సబ్టేషన్ పరిధిలో 12 ట్రాన్స్ఫార్మర్లు 40 స్తంభాల వరకు నేలకొరిగాయి. వీటి సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలన్నీ అంధకారంలో ఉన్నాయి. అధికారులు త్వరగా విద్యుత్ పునరుద్ధించాలని అంధకారంలో ఉన్న గ్రామ ప్రజలు విద్యుత్ అధికారులను వేడుకుంటున్నారు. గడ్కోలు ఏఈ శివ ను ఫోన్లో సాంప్రదించగా అందుబాటులో లేరు. గడ్కోలు లైన్మెన్ భాస్కర్ ని విద్యుత్ సప్లై గురించి వివరణ అడగగా వరద ఉధృతి తగ్గితే శుక్రవారం సాయంత్రం వరకు గ్రామాలకు విద్యుత్ సప్లై చేస్తామని తెలిపారు.



## బిజెపితో జగన్ అక్రమ పొత్తు

**మైనార్టీలను మోసం చేస్తున్న బిజెపి, వైసిపి**
**పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు**

విజయవాడ,ఆగస్ట్28(సాక్ష్యం): వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డిది బీజేపీతో అక్రమ పొత్తు అని ఆంధప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ బీజేపీకి దత్తపుత్రుడని విమర్శించారు. గురువారం విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏపీసీసీ మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా షర్మిల పాల్గొని మాట్లాడారు. సెక్యులర్ పార్టీ ముసుగులో మైనారిటీలను టీడీపీ, వైసీపీలు మోసం చేస్తున్నాయని ఆరోపించారు. మైనారిటీ-ల ప్రయోజనాలు దెబ్బతీసే అన్ని బిల్లులకు మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ కొడుకు అయ్యి ఉండి ముస్లింలకు వ్యతిరేకంగా ఉన్న బిల్లులకు జగన్ మద్దతు ఇవ్వడం దారుణమని మండిపడ్డారు. రాష్ట్రంలో టీడీపీ, వైసీపీలు మైనారిటీ-లను ఉద్ధరించింది శూన్యమని విమర్శించారు వైఎస్ షర్మిల.గత పదేళ్లుగా ఇచ్చిన ఒక్క హామీని కూడా మోదీ ప్రభుత్వం ఎందుకు నెరవేర్చలేదని



ప్రశ్నించారు. చంద్రబాబు, జగన్ ఇద్దరు మైనారిటీ-ల పట్ల ద్రోహులేనని విమర్శించారు. 45, 50 ఏళ్లకే పెన్షన్లు ఇస్తామని మోసం చేశారని ఆరోపించారు. ముస్లింలకు ఇస్లామిక్ బ్యాంక్ అని మోసం చేశారని షాకింగ్ కామెంట్స్ చేశారు షర్మిల. మతతత్వ బీజేపీ పాలనలో మైనార్టీలకు రక్షణ లేదని ఆరోపించారు. మైనారిటీ- హక్కుల పట్ల బీజేపీకి విలువ లేదని విమర్శించారు. హిందూ - ముస్లిం భాయి భాయి అనేది కాంగ్రెస్ సిద్ధాంతమని ఉద్ఘాటించారు. హిందూ - ముస్లిం, క్రిస్టియన్ మధ్య చిచ్చు పెట్టడం బీజేపీ సిద్ధాంతమని విమర్శించారు. చిచ్చు పెట్టీ- ఆ మంటల్లో చలి కాచుకోవడం బీజేపీ సిద్ధాంతమని ఎద్దేవా చేశారు. మతం పేరుతో, విభజన పేరుతో బీజేపీ మంటలు పెడుతోందని ధ్వజమెత్తారు. మతాలుగా ఈ దేశాన్ని బీజేపీ విభజిస్తోందని ఆక్షేపించారు వైఎస్ షర్మిల. ముస్లిం చట్టాల్లో బీజేపీ వేలు పెడుతోందని వైఎస్ షర్మిల మండిపడ్డారు. సీఏఏ, వక్ఫ్ బోర్డు సవరణ, ఆర్టికల్ 370, అయోధ్య రామమందిరం లాంటి వివాదాలతో ముస్లిం మనోభావాలను తీవ్రంగా దెబ్బ తీశారని ఫైర్ అయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరో బ్రిటిషర్.. విభజించు పాలించు లాంటి బ్రిటీ-ష్ సిద్ధాంతాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. మణిపూర్, గోద్రా అల్లర్లు ఇందుకు నిదర్శనమని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో టీ-డీపీ, జనసేన, వైసీపీలు పూర్తిగా బీజేపీ పార్టీలేనని విమర్శించారు. 45, 50 ఏళ్లకే పెన్షన్లు ఇస్తామని మోసం చేశారని ఆరోపించారు. టీడీపీ, జనసేన బహిరంగ పొత్తు అని విమర్శించారు వైఎస్ షర్మిల. ముస్లింలకు ఇస్లామిక్ బ్యాంక్ అని, మైనారిటీ- సబ్ ఎ÷-లాన్ అని, ముస్లిం నిరుద్యోగులకు రూ. 5 లక్షల సహాయమని, వడ్డీ లేని రుణాలని మోసం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో, దేశంలో మైనారిటీ-ల హక్కులు కాపాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఉద్ఘాటించారు. ముస్లింలు, క్రిస్టియన్లు కాంగ్రెస్ పార్టీని విశ్వశిస్తున్నారని.. వారి నమ్మకాన్ని మనం నిలబెట్టు-కోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఓటు- బ్యాంక్ మళ్లీ తిరిగి తమకు వచ్చేలా ప్రతి ఒక్కరూ కష్టపడాలని షర్మిల పిలుపునిచ్చారు.

## ప్రణాళిక ప్రకారం అమరావతిపై దుష్ప్రచారం

**ముంపు ప్రాంతమంటూ కథనాలు**
**బురద జల్లండంతో పాటు కుట్ర రాజకీయాలు**
**సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్**

విజయవాడ,ఆగస్టు 28(సాక్ష్యం): ఆంధ్ర ప్రాంత ప్రజల కోసం ఒక రాజధానిగా అమరావతిని ఆనాటి ప్రభుత్వం ప్రకటించిందని, రాజకీయంగా అప్పుడు అందరూ ఆమోదం తెలిపారని సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ గుర్తు చేశారు. ప్రజల సహకారంతో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పారు. అయితే ప్రభుత్వం మారగానే అమరావతికి గ్రహణం పట్టిందన్నారు. రాజధానిని పూర్తిగా చంపేలా కుట్రలు చేశారని తెలిపారు. రాజధాని కోసం త్యాగాలు చేసిన రైతులను అవమానించారని, అమరావతిపై బురద జల్లడమే కాకుండా కుట్రలు చేశారని మండిపడ్డారు. మూడు రాజధానుల పేరుతో పక్కా ప్లాన్తో అమరావతి లేకుండా చేయాలని చూశారన్నారు. ఈ క్రమంలోనే అమరావతి ముంపు ప్రాంతం అని ప్రచారం చేయించారని చెప్పారు. సీఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో అమరావతిపై అబద్ధపు ప్రచారం, భావ ప్రకటన స్వేచ్ఛ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఎంతోమంది కన్నీరు పెట్టారన్నారు. ఇన్ సైడ్ ట్రేడింగ్ అని ప్రచారం చేయగా.. అదేం లేదని హైకోర్టు తీర్పు ఇచ్చిందని ఆలపాటి సురేష్ అన్నారు. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని గుర్తు చేశారు. అయితే మళ్లీ ఇప్పుడు అమరావతి మునిగిపోతుందంటూ అసత్య ప్రచారం మొదలైందన్నారు. సోషల్ మీడియాతో పాటూ ఒకవింగ్ ప్రధాన మీడియాలో అమరావతి చెరువు అంటూ కథనాలు రాశారన్నారు. రాజధాని ప్రాంతంలో వందల ఏళ్లుగా ప్రజలు నివాసాలు ఉంటున్నారని తెలిపారు. మొన్న వచ్చిన వరదలకే మునిగిపోయిందని రాశారని.. దీనిపై ప్రశ్నిస్తే.. భావ ప్రకటన స్వేచ్ఛ మాకు లేదా అని అంటున్నారని చెప్పారు. నిజాన్ని వక్రీకరించి.. దుర్మార్గంతో అబద్దాలు ప్రచారం చేయడం.. భావ ప్రకటన స్వేచ్ఛ కిందకు వస్తుందా.. అంటూ నిలదీశారు. నిజాన్ని కాదని అబద్దాలు చెప్పే హక్కు ఎవరికీ ఉండదని పేర్కొన్నారు. హక్కుల గురించి మాట్లాడేవారికి నిజాలు చూపే ధైర్యం ఉండాలంటూ ఆలపాటి సురేష్ అన్నారు. భారత రాజ్యాంగంలో మీడియా స్వేచ్ఛ అనేది ఎక్కడా లేదని.. భావప్రకటన స్వేచ్ఛ పేరుతో ఇష్టం వచ్చినట్లుగా అబద్దాలు ప్రచారం చేస్తే ఎలా అంటూ ప్రశ్నించారు. ఎవరైనా రాజ్యాంగ వ్యవస్థలకు కట్టు-బడే పని చేయాలని గుర్తు చేశారు. మీడియా సమాజ శ్రేయస్సు, సమాజ హితం కోసం పని చేయాలని హితవుపలికారు. అమరావతిని ఎదగకుండా చేసే కుట్ర జరుగుతుందన్నారు. అందుకే పదే పదే అబద్దాలు ప్రచారం చేస్తూ అమరావతిపై విషం చిమ్ముతున్నారని చెప్పారు. అందరూ నడుం బిగించి అమరావతిపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలంటూ ఆలపాటి సురేష్ పిలుపునిచ్చారు. అమరావతి ముంపు ప్రాంతం కాదు..అభివృద్ధి చెందే రాజధాని అనే వాస్తవాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి విష ప్రచారాలను తిప్పి కొట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి సునీల్ చౌదరి, ప్రముఖ చరిత్రకారులు సాయి, వివిధ రంగాల నిపుణులు, రాజధాని ప్రాంతాల రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు

**కుటుంబ వివరాలు..పథకాల నమోదు**
**అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీ డిజైన్**
**అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం చంద్రబాబు**

అమరావతి,ఆగస్టు 28(సాక్ష్యం): రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు' ఇవ్వాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ కార్డులో ప్రభుత్వ పథకాలు సహా అన్ని వివరాలు పొందుపర్చాలని, ఎప్పటికప్పుడు వివరాలను అప్డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ అవసరాలపై క్షేత్రస్థాయి సమాచారం తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలి. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు. అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీడిజైన్ అంశం పరిశీలిద్దాం. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఏపీ సీఎం చంద్రబాబు గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫ్యామిలీ కార్డ్ జారీ చేయాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు.. ప్రభుత్వం అందిస్తున్న



పథకాలతో సహా అన్ని వివరాలను ఫ్యామిలీ కార్డులో ఏపీ ప్రభుత్వం పొందుపరచనుంది. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఏయే కుటుంబానికి ఏమేం అవసరాలున్నాయనే అంశాన్ని క్షేత్రస్థాయి నుంచి సమాచారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమం అవసరమైన వారికి వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలని మార్గనిర్దేశర చేశారు. ప్రతి కుటుంబానికి ఇచ్చే ఫ్యామిలీ కార్డులో ప్రభుత్వం ఇచ్చే పథకాల వివరాలను పొందుపరచాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డును ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. అందరికీ లబ్ధి కలిగేలా అవసరమైతే పథకాలను రీ-డిజైన్ చేసే అంశాన్నీ పరిశీలిద్దామని సీఎం చెప్పుకొచ్చారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు పెరగాలని వాటిని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని సూచించామని అన్నారు. ప్రభుత్వ పథకాల కోసం కార్డుల్లో ఫ్యామిలీలను విభజించుకుంటున్నారంటూ సీఎం వ్యాఖ్యానించారు. కుటుంబం ఉమ్మడిగా ఉన్న సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో భాగంగానే ఫ్యామిలీ కార్డులకు రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఉల్లి కొరత రాకుండా ముందే జాగ్రత్తలు

**రైతుల నుంచి కొనుగోలు చేసి నిల్వ**
**అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు**

అమరావతి,ఆగస్టు 28(సాక్ష్యం): ఉల్లి పంటను తక్షణమే కొనుగోలు చేసి నిల్వ చేయాలని ముఖ్యమం÷-తరి చంద్రబాబు నాయుడు సూచించారు. కమ్యూనిటీ- హాళ్లను అద్దెకు తీసుకుని ఉల్లిని ఆరబెట్టాలని ఆదేశాలు జారీ చేశారు.రైతుల నుంచి ఉల్లి కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, మార్కెటింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. రైతుల నుంచి క్వింటాకు రూ.1200 చొప్పున ఉల్లిని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఉల్లికి రేటు వచ్చే వరకూ కమ్యూనిటీ- హాళ్లల్లో నిల్వ చేయడానికి రైతులకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. వచ్చే పది



రోజుల్లో ఐదువేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వస్తుందని అధికారులు వివరించారు. కొనుగోలు చేసి ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లల్లో విక్రయించేలా చర్యలు చేపట్టాలని దిశానిర్దేశర చేశారు. తక్షణం ఉల్లిని కొనుగోలు చేసి రైతులకు నష్టం రాకుండా చూడాలని ఆదేశించారు.
అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. రైతుబజార్ల సంఖ్యను పెంచటంతో పాటు- ఆధునీకికరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశర చేశారు సీఎం చంద్రబాబు. మరోవైపు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో పలు కీలక అశాలపై చర్చించారు. ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలకు ప్రోత్సాహకాల ప్రతిపాదనలు, పరిశ్రమల కోసం ఏపీఐఐసీ ప్రతిపాదనలు, ప్రైవేటు- పార్కులు, ఎంఎస్ఎంఈ పార్కులు ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రైవేటు మెగా ఇండస్ట్రియల్ పార్కులు, టూరిజం శాఖ ప్రతిపాదనలు, విద్యుత్ శాఖ ప్రతిపాదనలపై మాట్లాడారు. ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ శాఖ ప్రతిపాదనలకు పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో చర్చించి ఆమోదం తెలిపామని అన్నారు. ఎస్ఐపీబీ ప్రతిపాదనలకు ఆమోదం తెలపడం ద్వారా రూ. 53,922 కోట్ల పెట్టుబడులతో 83,437 మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయని వివరించారు.


## భారీ వర్షాలతో అధికారుల అప్రమత్తం

అమరావతి,ఆగస్టు 28(సాక్ష్యం): బంగాళాఖాతంలో అల్పపీడనంతో ఏపీ వ్యాప్తంగా పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆమె ఫోన్లో మాట్లాడారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు- చేయాలని మంత్రి ఆదేశించారు. కృష్ణా పరివాహకంతో పాటు- లోతట్టు- ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు. ప్రమాదకర హోర్డింగులు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలన్నారు. మరోవైపు విద్యుత్ అధికారులతో ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ (ఏ÷ఎషషూశష శు ఔషపశస) -టె-లికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలతో విద్యుత్ సమస్యలు ఎక్కడెక్కడ తలెత్తాయని ఆయన ఆరా తీశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఒక-టె-ందు చోట్ల మినహా పెద్ద ఇబ్బందులు తలెత్తలేదని అధికారులు ఆయనకు తెలిపారు. ఉత్తరాంధ్రలో నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేసి తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటు-న్నట్లు- వెల్లడించారు. విద్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా ప్రజల్ని అప్రమత్తం చేయాలని అధికారులకు గొట్టిపాటి సూచించారు. వినాయక విగ్రహాల తరలింపు సమయంలోనూ సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ కీలక ప్రకటన చేశారు. కృష్ణా నది వరద ప్రవాహం భారీగా పెరుగుతుందన్నారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధృతంగా వస్తోందని చెప్పారు. ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారాయన.

# ఏపి వ్యాప్తంగా భారీ వర్షాలు

**పొంగిపొర్లుతున్న వాగులు వంకలు**
**రాకపోకలకు తీవ్ర అంతరాయం**
**మత్స్యకారులు చేపలవేటకు వెళ్లకుండా ఆదేశాలు**
**పరిస్థితిని సమీక్షించిన హోంమంత్రి అనిత**
**ఉమ్మడి కృష్ణాజిల్లాలో భారీ వర్షాలు**
**రాకపోకలకు ఇబ్బందిగా మారిన వరదలు**
**పెనుగంచిప్రోలు నుండి మధిరకు నిలిచిన రాకపోకలు**

అమరావతి,ఆగస్టు 28(సాక్ష్యం): ఏపీలో భారీ వర్షాలు బీభత్సంగా కురుస్తున్నాయి. వర్షాలు ఎడతెరిపి లేకుండా కురవడం వల్ల అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. నదులు, వాగులు పొంగిపొర్లు తున్నాయి. రోడ్లు నీటితో నిండిపోయి, రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అప్రమత్తమైన ప్రభుత్వం ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే పనిలో ఉంది. మత్స్యకారులు సముద్రానికి వెళ్లకూడదని హెచ్చరికలు జారీ చేశాయి. అవసరం లేకుండా బయటకు రావొద్దని అధికారులు కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో



ప్రభుత్వం అప్రమత్తమైంది. గురువారం నాడు హోంమంత్రి అనిత ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరద ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ఫోన్ చేసి మాట్లాడారు. వర్షాలపై అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు హోంమంత్రి అనిత. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ కీలక ప్రకటన చేశారు. కృష్ణా నది వరద ప్రవాహం భారీగా పెరుగుతుందన్నారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధృతంగా వస్తోందని చెప్పారు. మధ్యాహ్నం లోపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందన్నారాయన. ప్రస్తుత ఇన్ఎ÷-లో, ఔట్ ప్ల 3.62 లక్షల క్యూసెక్కులు ఉందన్నారు. ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారాయన. కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లంక గ్రామ ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. వినాయక నిమజ్జనాల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భారీ వరదలు వస్తున్న నేపథ్యంలో వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని హెచ్చరించారు ప్రఖర్ జైన్. వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది.. ఒడిశా తీరాన్ని అనుకుని పశ్చిమ వాయువ్య దిశగా ప్రయాణం చేస్తోంది.. అల్పపీడన ప్రాంతం నుంచి దక్షిణ ఛత్తీస్గఢ్ మీదుగా విస్తరించింది రుతుపవన ద్రోణి... దీని ప్రభావంతో.. రాగాల ఐదు రోజుల పాటు- ఆంధ్రప్రదేశ్తో పాటు- తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ.. ఉమ్మడి పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలో ఇవాళ భారీ వర్షాలు కురుస్తున్నాయి.. ఇక ఉమ్మడి కృష్ణాజిల్లాలో భారీ వర్షాల ప్రభావం స్పష్టంగా కనపడుతోంది. జగ్గయ్యపేటలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాలలో వరి, పత్తి, పొలాలు నీట మునిగాయి. కూచి వాగు వరద ప్రవాహం ఎక్కువ ఉండటంతో పెనుగంచిప్రోలు నుండి తెలంగాణ మధిరకు రాకపోకలు నిలిచాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం చందాపురం వద్ద నల్లవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఈరోజు ఉదయం ఒక్కసారిగా వరద ప్రవాహం పెరిగింది. నల్లవాగు ఉధృతంగా ప్రవహించడంతో నందిగామ - చందర్లపాడు మండలాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇక, మైలవరం నియోజకవర్గంలో ఉన్న ఇబ్రహీంపట్నం మండలం చిలుకూరు వద్ద ఏనుగు గడ్డ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీనితో చిలుకూరు, దాములూరు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఏనుగు గడ్డ వాగుకు పై ప్రాంతాల నుండి నీరు అధికంగా వస్తుండటంతో చిలుకూరు వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. రెండు గ్రామాల ప్రజలు మండల కేంద్రమైన ఇబ్రహీంపట్నంకు రాకపోకలు నిలిచిపోయాయి. వాగు వద్ద ఎటు-వంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు- చేశారు. అవనిగడ్డలో హంసలదీవి బీచ్ గేట్లు- మూసేసారు. ఎడ్లంక గ్రామాన్ని నేడు సెంట్రల్ వాటర్ కమిషన్ సందర్శించనుంది. కృష్ణా వరదల ఉధృతికి ప్రమాదకర స్థాయిలో ఎడ్లంక గ్రామం కోతకు గురవుతోంది. ఎడ్లంక గ్రామ కోతపై హోమ్ మంత్రి అనితను, డిజాస్టర్ మేనేజ్మెంట్ సెక్రటరీ ప్రకాశ్ జైన్ ను కలసి సమస్యను స్థానిక తెలుగుదేశం నేత బొబ్బా గోవర్ధన్ వివరించారు.
తక్షణం స్పందించిన హోమ్ మంత్రి నివేదిక గ్రామంలో పరిస్థితుల అధ్యయనంను జిల్లా యంత్రాంగం ప్రారంభించింది. కోత నివారణపై అధ్యయనం చేసేందుకు ఈ సాయంత్రం ఎడ్లంకకు సెంట్రల్ వాటర్ కమిషన్ అధికారులు రానున్నారు. మరోవైపు నూజివీడులో అకాల వర్షానికి ప్రధాన ప్రాంతాలు జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టిందని మంత్రి పార్థసారథి తెలిపారు.

## ఘనంగా ఇందిరమ్మ కాలనిలో వినాయకచవితి పూజలు

కాంగ్రెస్ పట్టణ అధ్యకుడు నూకల వేణుగోపాల్ రెడ్డి



**మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 27(సాక్ష్యంన్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ లో నేడు వినాయక చవితి నవరోత్రోత్సవాల సందర్భంగా 6వార్డ్ ఇందిరమ్మ కాలనీలో నెలకొల్పిన పలు వినాయక మండపాలను సందర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకుల వేణుగోపాల్ రెడ్డి రెడ్డి కాలనీ మాజీ కౌన్సిలర్ దేసిడి శేఖర్ రెడ్డి 6వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటకృష్ణ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బి యల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## 6వ వార్డు సుభాష్ నగర్‌లో ఘనంగా గణేష్ ఉత్సవాలు

– విగ్రహ దాత ఆకారపు మధుసూదన చారి జానకి దంపతులు





**మిర్యాలగూడ అర్బన్ ఆగస్టు 27 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం సుభాష్ నగర్ 06వ వార్డులో ఘనంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించారు. గణేష్ విగ్రహ దాత ఆకారపు మధుసూదన చారి జానకి దంపతులు మొదటి రోజు పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అధ్యక్షులు మెరుగు రాజు,యాదవ్, ఉపాధ్యక్షులు వేముల వెంకన్న, ప్రధాన కార్యదర్శి అవి రెండ్ల కృష్ణ,యాదవ్, కోశాధికారులు,గంటే కంపు శేఖర్, పేరం రమేష్, మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. సుభాష్ నగర్ సభ్యులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గోపిరెడ్డి నగర్‌లో గణేషునికి విశేష పూజలు



**కోదాడ ఆగస్టు 28( సాక్ష్యం)** కోదాడ పట్టణ గోపిరెడ్డి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం గణేషునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు రెడ్డి మల్ల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు రావెళ్ల కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి బాడిషా రామారావు, కమిటీ సభ్యులు అంబురి వెంకటరెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, గాయం బ్రహ్మానంద రెడ్డి, పింగళి వెంకటేశ్వర్ రెడ్డి, యర్ర సాని వెంకటరెడ్డి, పరిపూర్ణ చారి తదితరులు భక్తులు పెద్దలు పాల్గొన్నారు.

## గంగిడి వెంకట్ రెడ్డి మృతి బాధాకరం

– బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు
దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**ఆగస్టు 28 (సాక్ష్యం).డిండి మండలం** దాసరినెమిలిపూర్ గ్రామ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త శ్రీ డాక్టర్ గంగిడి వెంకట్ రెడ్డి మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం వెంకట్ రెడ్డి మృతి దేహం వద్ద నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెంకట్ రెడ్డి మృతి గ్రామ ప్రజలకు లోటు అని ఆయన అన్నారు.వెంకట్ రెడ్డి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు రాజనేని వెంకటేశ్వరరావు, ఉప్పుగంటి ప్రశాంత్ రావు,మాజీ మండల కో–ఆప్షన్ సభ్యులు ఎండి. జాంగిర్ ,మల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, ప్రవీణ్ రావు, పసునూరి వెంకటయ్య, పసునూరు హనుమంతు, షేక్ బషీర్, పసునూరి తిరుపతయ్య, బొడ్డుపల్లి హనుమంతు, పసునూరి శ్రీను, తదితరులు ఉన్నారు.

## శిరసనగండ్ల కృష్ణయ్య మృతి బాధాకరం

– కృష్ణయ్య మృతి పార్టీకి లోటు – బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు
దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**ఆగస్టు 28 (సాక్ష్యం).డిండి మండలం** దాసరి నెమీలిపూర్ గ్రామ శాఖ నాయకులు శిరసనగండ్ల కృష్ణయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం దాసరి నెమీలిపూర్ గ్రామంలో కృష్ణయ్య దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని కృష్ణయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కృష్ణయ్య మృతి పార్టీకి లోటు అని ఆయన అన్నారు.కృష్ణయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కృష్ణయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు ,%ూాజూ% ఛైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు,ఉప్పుగంటి ప్రశాంత్ రావు, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ జహంగీర్,జీ.మాధవరెడ్డి కామోజు నరేష్, జూలూరి రమేష్ గౌడ్,రమావత్ తులిసీరం, వడత్య బాలు,%ంఎ% బషీర్, శ్రీను తదితరులు ఉన్నారు.

## సాయిబాబా మందిరంలో విశేష పూజలు, అన్నదానం



**కోదాడ ఆగస్టు 28 (సాక్ష్యం )** కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో రామాపురం క్రాస్ రోడ్డులో ఉన్న షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. దాతల సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు. భక్తులతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, అర్చకుడు సాయి శర్మ, గురవయ్య, సత్యనారాయణ, రాంబాబు, భక్తులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరా పై కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాన్ని మానుకోవాలి



**ఖానాపురం ఆగస్టు 28( సాక్ష్యం న్యూస్ ) :** రైతులను గందరగోళంలో పడేస్తూ యూరియా సరఫరా పై కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాన్ని మానుకోవాలని బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు, నర్సంపేట మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, పొంతన లేని మాటలతో రైతులను ఇకనైనా ఆగం చేయకండన్నారు. యూరియా అందించలేని అసమర్థ ప్రభుత్వ కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగకుండా రైతులు తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయని విమర్శించారు. గొప్పలు చెప్పుకొని ఊక దంపుడు మాటలు మాట్లాడే కాంగ్రెస్ నాయకులారా గత సంవత్సరం ఖరీఫ్ సీజన్లో ఈరోజు వరకు సరఫరా చేసిన యూరియా బస్తాలు, 33361.ఈ సీజన్ లో ఈరోజు వరకు రైతులకు అందించిన యూరియా 29304 బస్తాలు. గత సీజన్ తో పోలిస్తే ఇప్పటివరకు 4057 బస్తాలు తక్కువ అందచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం. కానీ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఒకరోజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒకరోజు ప్రెస్ మీట్ లు పెట్టి అబద్ధపు ప్రచారాలను చేస్తూ రైతులను గందరగోళం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటారు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి దేశంలోనే యూరియా కొరత ఉందని పత్రిక ముఖంగా తెలియజేస్తారు.కానీ విచిత్రంగా స్థానిక ఎమ్మెల్యే పార్లమెంటులో కాంగ్రెస్ ఎంపీల ఒత్తిడికి తలోగ్గిన బిజెపి ప్రభుత్వం యూరియా రాష్ట్రానికి కేటాయించిందని పత్రిక ప్రకటనలు చేస్తారు. దీనిని బట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై ఉన్న కపటం నాటకం బయట పడిందన్నారు. మండల ఏవో ని సంప్రదిస్తే విచిత్రంగా ఇంకా 50శాతం యూరియా అవసరముందని తెలియజేస్తూ నానో యూరియాని వాడాలని చూసిస్తాడు. ఇలాంటి పొంతన లేని మాటలతో రైతులను గందరగోలాన్ని సృష్టిస్తూ, పెట్టిన పెట్టుబడి కూడా రాకుండా రైతుల నోట్లో మన్ను కొట్టాలని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రకటనలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ మండల నాయకులకు, రైతుల మధ్యలో రైతుల ముందు చర్చకు సిద్ధమా? తేదీ, సమయం, స్థలం, మీరే చెప్పండి నేను చర్చకు సిద్ధం అని ఈ సందర్భంగా సవాల్ విసిరారు.

## వరద ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలి

– వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**వరంగల్ ఆగష్టు28(సాక్ష్యం న్యూస్ ) :** భారీ వర్షాలు నేపథ్యంలో వరంగల్ నగరంలోని దేశాయి పేట చిన్న వడ్డేపల్లి చెరువు, దామెర చెరువులను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గురువారం శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అధికారులతో కలిసి సందర్శించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారుల నుంచి చెరువుల ప్రస్తుత పరిస్థితి గురించి వివరాలు తెలుసుకున్నారు. చెరువుల నీటి మట్టాన్ని తరచుగా పరిశీలిస్తూ, ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముంపు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైతే సురక్షిత ప్రదేశాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే స్పందించి ప్రజల ప్రాణ, ఆస్తులను కాపాడేలా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ కావ్య స్పష్టం చేశారు. అనంతరం ఎనుమాముల, ఎస్. ఆర్ కాలనీ 14వ డివిజన్ లో పర్యటించి స్థానిక ప్రజాలతో ఎంపీ మాట్లాడారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి మీ రక్షణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి చెరువు పరిస్థితిని దగ్గరగా పరిశీలిస్తున్నామని భరోసా ఇచ్చారు. అనంతరం గణేష్ నిమజ్జనం కోసం చెరువు వద్ద జరగనున్న ఏర్పాట్లను పర్యవేక్షించి సమర్థ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, డీసీపీలు రాయల ప్రభాకర్, షేక్ సలీమా, వరంగల్ సబ్ డివిజన్ ఎస్పి శుభం ప్రకాష్, ఇరిగేషన్ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన వరంగల్ ఎంపీ కావ్య






**వరంగల్ ఆగష్టు28( సాక్ష్యం న్యూస్ ) :** ఖిలా వరంగల్ మండలం జక్కలొద్ది లోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి గురువారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య భవనంలోని డార్మెంటరీ, భోజనశాల, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల యోగక్షేమాలు, వారికి కావలసిన అవసరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి భవిష్యత్ లక్ష్యాలు, ఆశయాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు బోధన విధానంపై వివరాలు తీసుకుని, పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలు, ఆహారం నాణ్యత, పరిశుభ్రత, వసతి గదుల పరిస్థితిని ఎంపీ ప్రత్యక్షంగా పరిశీలించారు. కిచెన్ లోని కూరగాయలు, బియ్యం, పప్పులు, ఇతర సామగ్రిని పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లో మెనూ ప్రకారం వంటలు చేయాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడవద్దని ఎంపీ సూచించారు. వంట విషయంలో ఎలాంటి పొరపాట్లు చేయవద్దని సిబ్బందిని హెచ్చరించారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థుల వివిధ సబ్జెక్టుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులు ఇచ్చిన సమాధానాలు, వారి ప్రతిభను అభినందించిన ఎంపీ డాక్టర్ కావ్య, వారికి నిరంతర సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు మరింత కృషి చేసి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ప్రోత్సహించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు సమయానికి అందేలా చూడాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

## గణపతి మండపాలకు క్యారమ్ బోర్డులు అందించిన ముస్తాక్ నేహాల్



**హన్మకొండ (సాక్ష్యం న్యూస్) :** టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ ఆధ్వర్యంలో గణపతి నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా బాలసముద్రం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారి చేతుల మీదుగా డివిజన్ కు రెండు చొప్పున గణపతి మండపాలకు క్యారమ్ బోర్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా నాయకులు రోషన్ గైక్వాడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడికి పూజలు చేసిన చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి



**చౌటుప్పల్ ఆగస్టు 28 (సాక్ష్యం)** స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద గురువారం చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి, సీఐ మన్మధ కుమార్ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, యూత్ సభ్యులు ఏసీపీ, సీఐ, ఎస్సై ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఆర్గనైజర్స్ తొర్పునూరి మల్లేష్, చింతల తిరుమలరెడ్డి, టీ పరమేష్, ఓరగంటి వెంకటేష్, ఆదిమూలం శ్రీనివాస్, గణేష్, శశిధర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, అజయ్, శివాజీ, మనీ, వెంకట మురళి, అభి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి జయముఖి మిత్ర బృందం ఆర్థిక సహాయం



**ఖానాపురం ఆగష్టు 28(సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలం మనుబోతులగడ్డకు చెందిన దున్నపోతుల సంజీవ కుమారుడైన వ్యాస్ కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గురువారం జరిగిన వ్యాస్ దశ దిన కర్మకి జయముఖి ఈ.సి. ఈ డిపార్ట్మెంట్ ఫాకల్టీ, విద్యార్థులు హాజరై శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా వ్యాస్ మిత్రులు నర్సంపేట జయముఖి కళశాల ఈ.సీ.ఈ డిపార్ట్ మెంట్ ఫాకల్టీ వారు బాధిత కుటుంబానికి రూ 50వేలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ డాక్టర్ సంధ్యరాణి ప్రొఫెసర్ డాక్టర్ మస్తాన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్ .సుకుమార్, కళ్యాణ్, సుప్రియ, రమణ, ఫిసికల్ డైరెక్టర్. వెంకటేశ్వర్లు, వ్యాస్ ఫ్రెండ్స్ అరుణ్, ఫెరోజ్, సాయి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి

– జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి ఆగస్టు 28 (సాక్ష్యం న్యూస్)** కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి, పదవి విరమణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ తప్పనిసరి అని అన్నారు, సుదీర్ఘకాలం రవీందర్ రెడ్డి విద్యాశాఖలో సేవలందించి రాష్ట్రస్థాయిలో మహబూబాబాద్ జిల్లాను పదవ తరగతి పరీక్షలలో మొదటి స్థానంలో నిలబెట్టినందుకు ఆయన చేసిన కృషి అమోఘమైందన్నారు,పట్టుదల, క్రమశిక్షణ కు మారుపేరుగా ఆయన పని చేశారని గుర్తుకు చేశారు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, మాట్లాడుతూ విద్యాశాఖ బలోపేతానికి రవీందర్ రెడ్డి ప్రణాళికా ప్రకారం పని చేశారని క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమానికి హాజరైన తదితరులు రవీందర్ రెడ్డి చేసిన కృషి సేవలపై మాట్లాడారు,ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జెడ్పి సీఈవో పురుషోత్తం, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, ఏ డిఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి, వేముల సురేష్ గ్రౌండ్ వాటర్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, మెప్మా పీడీ విజయ, విద్యాశాఖ సిబ్బంది అప్పారావు, చంద్రశేఖర్ ఆజాద్, శ్రీరాములు, విజయ కుమారి, సతీష్, లచ్చి రాము, బాలాజీ, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## 6వ వార్డు సుభాష్‌నగర్‌లో ఘనంగా గణేష్ ఉత్సవాలు

– విగ్రహ దాత ఆకారపు మధుసూదన చారి జానకి దంపతులు





**మిర్యాలగూడ అర్బన్ ఆగస్టు 28 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం సుభాష్ నగర్ 06వ వార్డులో ఘనంగా గణేష్ ఉత్సవాలను ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహించారు. గణేష్ విగ్రహ దాత ఆకారపు మధుసూదన చారి జానకి దంపతులు మొదటి రోజు పూజలో పాల్గొన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వారిని ప్రత్యేకంగా ఆహ్వానించి వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అధ్యక్షులు మెరుగు రాజు యాదవ్, ఉపాధ్యక్షులు వేముల వెంకన్న, ప్రధాన కార్యదర్శి అవి రెండ్ల కృష్ణ యాదవ్, కోశాధికారులు,గంటే కంపు శేఖర్, పేరం రమేష్, మరియు కమిటీ సభ్యులు సుభాష్ నగర్ ప్రజలు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని గణేష్ పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సమస్య చెప్పిన వెంటనే స్పందించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు

– నూకల వేణుగోపాల్ రెడ్డి

– సమస్యలను వార్డ్ ఇంచార్జ్ దృష్టికి తీసుకురావాలి



**మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 28( సాక్ష్యం న్యూస్)**



నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం హైదరాపురం ఇందిరమ్మ కాలనీ ఆరో వార్డు లేఔట్ ఫోర్ లో మసీద్ దగ్గర వాటర్ సమస్య ఉన్నది అని ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటకృష్ణ కి చెప్పగానే అతనుమిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి దృష్టికి తీసుక పోగా అతను స్పందించి వెంటనే జెసిపిని పంపించి సమస్యను పరిష్కరించారు. నూకల వేణుగోపాల్ రెడ్డి అంబటి వెంకటకృష్ణ వారికి పల్లె భాస్కర్ లేఅవుట్ ఫోర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మరియు కాలనీ ప్రజలు కాలనీ పెద్దలకు నాయకులకు కాలనీ పక్షాన ధన్యవాదములు తెలిపారు.

## హౌసింగ్ బోర్డ్‌లో మౌలిక వసతులు కల్పించాలి

– సీపీఎం ఆధ్వర్యంలో అధ్యయన సర్వే



**మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 28 (సాక్ష్యం న్యూస్**నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోనీ హౌసింగ్ బోర్డ్ లో మౌలిక వసతులు కల్పించాలనీ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో సిపిఎం ఆధ్వర్యంలో అధ్యయన సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిల్వ ఉంటుందని చెప్పారు. దీంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని మురికి నీరు అంతా రోడ్లపై వచ్చి చేరుతుందని చెప్పారు. రాత్రి వేళలో వీధి దీపాలు వెలగడం లేదని అందకారంలో కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎంతోమంది పేదలు పెన్షన్ లో ఉందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తక్షణమే కాలనీ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి మణుల అరుణ, నాయకులు కరిమున్నిసా, మణెమ్మ, మున్నీ, వెంకట్ రెడ్డి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల హాస్టళ్ళకు వస్తువులు సరఫరా చేసే కాంట్రాక్టర్ల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవాలి: నల్ల రాధాకృష్ణ





**సికింద్రాబాద్, ఆగస్టు 28 (సాక్ష్యం)** గురుకుల హాస్టల్లకు నిత్యావసర సరకుల సప్లై చేసే కాంట్రాక్టర్ల గోడు పట్టించుకోవాలని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లారాధాకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నాచారంలోని బహు జన సాహిత్య అకాడమీ కార్యాలయంలో తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమీటి సమావేశాన్ని జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లా రాధాకృష్ణ హజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 17 ద్వారా 45 పేజీల గైడ్ లైన్స్ ఆధారంగా నూతన టెండర్ పాలసీని తీసుకురావడం జరిగిందన్నారు. దీని ద్వారా చిన్న కాంట్రాక్టర్లకు నష్టం వాటిల్లితుందని బడా కాంట్రాక్టర్లకు అలాగే కార్పొరేట్ వ్యవస్థలను కట్టబెట్టే ప్రయత్నం దుర్మార్గమని అన్నారు. కొత్త టెండర్ పాలసీని రద్దు చేసి పాత టెండర్ విధానాన్ని కోనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ టెండర్ విధానం ద్వారా పెద్ద ఎత్తున్న అవినీతి జరగడానికి అవకాశం ఉన్నాదని ఆవేవన వ్యక్తం చేశారు. నూతన జీవో రద్దు కోసం భవిష్యత్లో పెద్ద ఎత్తున్న ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు నర్సింగ్ రావు, ఉపాధ్యా క్షులు నల్లా శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు విజయ్ కు మార్, అమర్ బాబు,మనోజ్ గౌడ్, అజీమ్, శివశంకర్, పృధ్వీరాజ్, షానూప్, శ్రీనివాస్, ఆనంద్. పుల్లయ్య, కళ్యాణి, రాజు, ఫారూఖ్, వెంకన్న, లింగమూర్తి, తిరుపత్తయ్య. వెంకటేష్, 33 జిల్లాలకు చెందిన 200 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

## గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన మల్లి కంటి వీరన్న



**సికింద్రాబాద్, ఆగస్టు 28 (సాక్ష్యం)..**తార్నాక వైట్ హౌస్ సెయింట్ ఆన్స్ స్కూల్ లేబర్ అడ్డ ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాన్నీ బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ అడ్డా నాయకులు ఆటోమల్లయ్య, పెయింటర్ రాజు, వెంకన్న, నరేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో యువత పోరాటాలు చేయాలి

– సీపీఎం నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి యన్ రమేష్



**నారాయణ ఖేడ్ ఆగష్టు 28( సాక్ష్యం న్యూస్ )** సిపిఎం నారాయణఖేడ్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు పట్టణంలోని నారాయణఖేడ్ సిపిఎం కార్యాలయంలో విద్యుత్ పోరాట అమరవీరుల వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణఖేడ్ సిపిఎం పార్టీ కార్యదర్శి యన్. రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సందర్భంగా ప్రపంచ బ్యాంకు విధానాలను అమలు చేసే మగాడిగా నిలిచిన చంద్రబాబుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున మూడు నెలల పాటు వీరోచితంగా పోరాటం జరిగిన క్రమంలో శాంతియుతంగా హైదరాబాద్ బషీర్ బాగ్ ర్యాలీ నిర్వహిస్తున్న వారిపై పోలీసులతో కాల్పులు జరిపించి కామ్రేడ్ రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిల ప్రాణాలు బలిగొన్న చరిత్రహీనుడిగా తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు మిగిలిపోయారని అన్నారు. నాటి విద్యుత్ పోరాటం దేశవ్యాప్తంగా ఎంతో ప్రభావితం కలిగించిందని సంస్కరణాలు అమలు చేయాలన్న వారికి ఈ పోరాటం చెంపపెట్టు సమాధానం చెప్పిందని, ఈ పోరాటానికి భయపడ్డ పాలకవర్గాలు నేటి వరకు విద్యుత్ చార్జీలు పెంచాలంటే భయపడే పరిస్థితిలో ఏర్పడ్డాయని ఆ పోరాట ఫలితంగానే ఉచిత విద్యుత్ అనే నినాదం వచ్చిందని అన్నారు. ఈ పోరాటం లో ప్రాణాలు బలి అయినా అమరవీరులు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని బాధిత ప్రజలు పోరాటం చేసే సందర్భంగా వీరిని స్ఫూర్తిగా తీసుకుంటారని అన్నారు. సిపిఎం పార్టీ అహర్నిశలు పేదల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం ఇలాంటి అమరవీరుల పోరాట స్ఫూర్తి పోరాడుతుందని అన్నారు. ఈ పోరాట ఫలితంగానే తర్వాత జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి రాష్ట్రంలో టిడిపి పార్టీ గోరంగా ఓడిపోయిందని అంత ప్రభావితం కలిగినటువంటి ఉద్యమం విద్యుత్ చార్జీల వ్యతిరేక పోరాటం అన్నారు. విద్యుత్ పోరాట వీరులు భౌతికంగా లేకపోయినా వారి త్యాగం వృధా కాలేదు అన్నారు. ఆ పోరాట స్ఫూర్తితో నారాయణఖేడ్ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొనే ప్రతి సమస్యపై ఎర్రజెండా పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాన్సీరాం పార్టీ నాయకులు సంతోష్ రాఘు స్వరాజ్ ప్రభు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా విద్యా శాఖ పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి ఆగస్టు 28 (సాక్ష్యం న్యూస్)** జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ రెడ్డి,స్పెషల్ అధికారులు కెజివీబీ, ప్రోగ్రాం అధికారులు, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధాన ఉపాధ్యాలు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు, తదితర సంబంధిత అధికారులతో విద్యా శాఖ పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జిల్లా విద్యాశాఖ పరిధిలోనీ అంటే జడ్పీహెచ్ఎస్, యూపీహెచ్ఎస్, కేజీవీబీలు, (898) పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులు యొక్క అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు విద్యా శాఖ తీసుకుంటున్న చర్యలు, కార్యక్రమాల వివరాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్, కాంప్లెక్స్ హెచ్ఎంలు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయుల ద్వారా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు, ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపి, ఎఫ్ఆర్ఎస్, పిల్లల లెర్నింగ్ అభ్యసన సామర్థ్యాల పై ఫోకస్ చేయాలని, హాజరు శాతం విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల పెంచాలని, మధ్యాహ్న భోజనం ప్రభుత్వం సూచించిన ప్రకారం నాణ్యతగా అందించాలని, జిల్లాలోని పాఠశాలలో క్రీడా స్థలాలు ఉన్న చోట విద్యార్థులను క్రీడా లలో ప్రోత్సహించాలని సూచించారు, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, మాట్లాడుతూ పీఎం శ్రీ పాఠశాలలో ప్రభుత్వం కల్పించిన నూతల డిజిటల్ తరగతుల కార్యక్రమాలను, షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు, విద్యార్థుల తల్లిదండ్రులను కూడా ప్రోత్సహించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు, అప్పారావు, చంద్రశేఖర్ ఆజాద్, సంతోష్, విజయ కుమారి, శ్రీరాములు, సతీష్, లచ్చిరాం, బాలాజీ, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు

- ప్రత్యామ్నాయ పంటల సాగు
- ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం
- నెలనెలా స్థిరమైన ఆదాయం
- కూరగాయల సాగుతోనే సాధ్యం





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్.28 (సాక్ష్యం న్యూస్)** రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని వరి నుండి పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్, ఉద్యాన పంటలు, మునగ %డ% మల్బరీ సాగు చేయాలని జిల్లా ఉద్యానవన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. జిల్లా ఉద్యానవన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి డోర్నకల్ మండలంలోని ముల్కలపల్లి తదితర గ్రామాలలో సాగులో ఉన్న ఆయిల్ పామ్, అంతర పంటలు, పూల తోటలను సంబంధిత అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారి రైతులకు సాగుపై పలు సాంకేతిక సలహాలు అందజేస్తూ రైతులు నికర ఆదాయం ఇచ్చే కూరగాయల పంటలను సాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. పామాయిల్ తోటలలో మొదటి నాలుగు సంవత్సరాలలో అంతరపంటల కింద కూరగాయలు సాగు చేసే ప్రతీ రైతుకు ఎకరానికి రూ. 2,100/- అందించబడునని తెలిపారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలన్నారు. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు. బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి ఆర్. శాంతిప్రియ, రైతులు నాగేశ్వర రావు, కొండల్ రావు, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఐదు వికెట్లు తీసి షహబాష్ అనిపించు కున్న గౌనేష్



**సికింద్రాబాద్, ఆగస్టు 28 ( సాక్ష్యం)..**హెచ్ సి ఏ లీగ్‌లో ఆడిన గౌనేష్ ఆర్ జెసిసి జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఏకంగా 5 వికెట్లు తీసి షహబాష్ అనిపించుకున్నాడు. స్పాటి లైట్ క్రికెట్ చాంప్ కి చెందిన ఆటగాడు. గౌనేష్" పిజెఎల్ సిసి జట్టు తరఫున ఆడి తన అత్యుత్తమ ప్రతిభను కనబరిచాడు.

### భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం

**మిర్యాలగూడ డివిజన్ 28( సాక్ష్యం న్యూస్)** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్గొండ జిల్లా నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన ఇళ్లలో ,పూరి గుడిసెల లో,పాత మిద్దెలలో ఉండకుండా ప్రజలను సురక్షిత ప్రాంతంలో ఉండేటట్లుఅధికారులు చొరవ చూపాలని వాగులు, కాజ్వేలు, కలవట్లపై, రాకపోకలు నిషేధించాలని కోరారు. చెరువులు ,కుంటలకు ఎలాంటి గండ్లు పడకుండా పాఠశాల భవనాలను, పర్యవేక్షించాలని అధికారులను కోరారు, ఎలాంటి అంటూ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండాచూడాలని కోరారు.

### నేత్రదానాన్ని ప్రోత్సహించండి.. అంధులకు వెలుగునివ్వండి.. నేత్రదానం చేయండి..

– మరణానంతరం జీవించండి – కళ్ళను కాల్చకండి, పూడ్చకండి – నేత్రదానం చేయండి

– జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా బి రవి రాథోడ్

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి ఆగస్ట్.28 (సాక్ష్యం న్యూస్)** సర్వేంద్రియాణాం నయన%శీ% ప్రధానం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా బి. రవి రాథోడ్ అన్నారు. కంటి చూపు ఒకసారి పోతే తిరిగి రానట్టె, అందువల్ల కంటికి ప్రమాదం జరుగకుండా, జబ్బులు రాకుండా జాగ్రత్తపడాలని, భారతదేశంలో 12 లక్షల మంది కార్నియా అంధత్వముతో బాధపడుచున్నారని ఇందులో ఎక్కువ మంది చిన్నపిల్లలున్నారని కార్నియా వల్ల నల్లపాపకు కలుగు అంధత్వము వాటి నివారణ గురించి 40 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను జిల్లాలో తేది 25-08-2025 నుండి 08-09-2025 వరకు జరుగుతాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా బి. రవి రాథోడ్ ప్రకటనలో తెలిపారు.మన భారత మాజీ దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ మరియు సోనియాగాంధీ గారు ఆగష్టు 25 1986 నాడు మొట్టమొదటిసారిగా నేత్రదాన వాగ్దానం చేసి ప్రజలకు ఆదర్శంగా నిలిచినారని కావున అప్పటి మండి ప్రతి సంవత్సరము మన దేశమంతటా ఈ పక్షోత్సవాలను జరుపుతున్నారన్నారు.ఏ వయస్సు వారైనా మరణించిన "6" గంటల్లోగా నేత్రాలను సేకరించాలని, కంటి అద్దాలు ధరించేవారు, మధుమేహ రోగులు, అధిక రక్తపోటు, కంటిశుక్లము ఆపరేషన్ చేయించుకున్న వారయినా నేత్రదానం చేయవచ్చునని ఎయిడ్స్, కామెర్లు, కుక్కకాటు, సిపిలిసలు, రక్తక్యాన్సర్, కుష్టురోగులు, ఒకు కాలటం వల్ల మరణించిన వారి కళ్ళు 'కార్నియల్ గ్రాఫింగ్'కు పనికిరావని కాని పరిశోధనలకు వాడతారన్నారు.మీ ఇంట్లోకాని, బంధువుల్లో కాని ఎవరయినా మరణిస్తే ముందుగా నేత్ర సేకరణ కేంద్రానికి ఫోన్ చేయాలన్నారు. గదిలో ఫ్యాన్ ఆఫ్ చేసి, మృతుని కళ్లని మూసి ఉంచి కంటి రెప్పలపై తడిగుడ్డను కాని గుడ్డపై ఐస్ ముక్కలు గాని ఉంచాలని, తలకింద తలగడనమార్చాలని నిపుణులు మృతుని వద్దకే వచ్చి 15-20 నిముషాల లో ప్రక్రియ పూర్తి చేస్తారని అన్నారు. ఆకారంలో ఎలాంటి వికృతము కలుగదు. నేత్రదాన గురించి, నేత్రదాత గ్రహీత గురించి కాని రహస్యంగా ఉంచబడుతుందని నేత్ర సేకరణ నుండి కార్నియా అమర్చే వరకు అంతా ఉచితంగానే నిర్వహించబడుతుందన్నారు. కంటి సంబంధిత వ్యాధులకు సలహాలు, చికిత్స, ఆపరేషన్లు మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రి, ఆప్తల్మిక్ అధికారులు ఉన్నటువంటి ఆసుపత్రులు/ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నందు ఉచితంగా లభిస్తాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.





# అహ్మదాబాద్‌లో 2030 కామన్వెల్త్ గేమ్స్!

### అంతర్జాతీయ క్రీడా వేదికగా భారత్
### యూనియన్ కేబినెట్ మీటింగ్‌లో గ్రీన్ సిగ్నల్

భారతదేశం మరోసారి అంతర్జాతీయ క్రీడా వేదికగా నిలవబోతోంది. 2030 కామన్వెల్త్ గేమ్స్‌ను నిర్వహించేందుకు హోస్ట్ చేయడానికి భారత్ సిద్ధమవుతోంది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన యూనియన్ కేబినెట్ మీటింగ్‌లో బిడ్ వేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. బిడ్ గెలిస్తే అహ్మదాబాద్‌లో ఈ గ్రాండ్ ఈవెంట్ జరగనుంది. అది కూడా గుజరాత్ సర్కార్‌కి గ్రాంట్ ఇన్ ఎయిడ్‌తో సహా అన్ని సపోర్ట్‌లతో జరగనుంది. ఒకవేళ మన బిడ్ గెలిస్తే, హోస్ట్ కొలాబరేషన్ అగ్రిమెంట్ (%ఎజూ%) కూడా సైన్ అవుతుంది. బిడ్ ఆమోదం పొందితే, గుజరాత్ ప్రభుత్వానికి సహకార ఒప్పందం, గ్రాంట్%-%ఇన్%-%ఎయిడ్ మంజూరు చేయడానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కామన్వెల్త్ క్రీడల్లో 72 దేశాల నుంచి అథ్లెట్లు పాల్గొననున్నారు. ఈ క్రీడల సమయంలో దేశాన్ని పెద్ద సంఖ్యలో అథ్లెట్లు, కోచ్‌లు, సాంకేతిక అధికారులు, పర్యాటకులు, మీడియా వ్యక్తులు సందర్శించనున్నారు. దీంతో స్థానిక వ్యాపారాలకు ప్రయోజనం చేకూరడంతో పాటు ఆదాయం కూడా లభించనుంది. అహ్మదాబాద్లో వరల్డ్ క్లాస్ స్టేడియంలు, అత్యాధునిక ట్రైనింగ్ ఫెసిలిటీస్, స్పోర్ట్స్ పట్ల ఉన్న ప్యాషన్ సహా అనేకం ఉన్నాయి. నరేంద్ర మోదీ స్టేడియం కూడా ఇక్కడే ఉంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద స్టేడియం. 2023లో ఐసీసీ క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్‌ని సక్సెస్‌ఫుల్‌గా హోస్ట్ చేసిన ఈ స్టేడియం, కామన్వెల్త్ గేమ్స్ 2030కి కూడా రెడీగా ఉంది. ఇక్కడ అథ్లెట్లు, కోచ్‌లు, టెక్నికల్ ఆఫీసర్లు, టూరిస్టులు, మీడియా పర్సన్స్ సహా అందరూ ఒక చోట అందుబాటులో ఉంటారు. “భారతదేశంలో కామన్‌వెల్త్ గేమ్స్‌ని నిర్వహించడం పర్యాటకాన్ని పెంచడంతో పాటు ఉద్యోగాలను సృష్టించడం, లక్షలాది మంది యువ అథ్లెట్లకు స్ఫూర్తినిచ్చే శాశ్వత ప్రభావాన్ని చూపుతుంది. అంతేకాకుండా స్పోర్ట్స్ సైన్స్, ఈవెంట్ ఆపరేషన్స్, మేనేజ్‌మెంట్, లాజిస్టిక్స్, ట్రాన్స్‌పోర్ట్ కోఆర్డినేటర్లు, బ్రాడ్‌కాస్ట్, మీడియా, %ఐ%, కమ్యూనికేషన్స్, పబ్లిక్ రిలేషన్స్, ఇతర రంగాలలో కూడా పెద్ద సంఖ్యలో నిపుణులు అవకాశాలను పొందుతారు” అని కేంద్ర మంత్రివర్గం తెలిపింది. ఇండియాతో పాటు, నైజీరియా, మరో రెండు దేశాలు కూడా 2030లో బహుళ-క్రీడా మహోత్సవాన్ని నిర్వహించడానికి ఆసక్తిని వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. 2030 కామన్వెల్త్ క్రీడలకు తుది ఆతిథ్య దేశాన్ని నవంబర్ చివరి వారంలో గ్లాస్గోలో జరిగే కామన్వెల్త్ స్పోర్ట్ జనరల్ అసెంబ్లీ నిర్ణయిస్తుంది. ఈ కామన్వెల్త్ గేమ్స్‌లో 72 దేశాల నుంచి అథ్లెట్లు పాల్గొంటారు. ఇది కేవలం స్పోర్ట్స్ ఈవెంట్ మాత్రమే కాదు, ఒక గ్లోబల్ సెలబ్రేషన్ అని కూడా చెప్పవచ్చు. ఈ ఈవెంట్ వల్ల లోకల్ వ్యాపారాలకు కూడా మేలు జరుగుతుంది. హోటల్స్, రెస్టారెంట్లు, టూరిజం... అన్నీ బూస్ట్ అవుతాయి. అంతేకాదు, ఈ ఈవెంట్ వల్ల ఉద్యోగ అవకాశాలు కూడా పెరుగుతాయి. స్పోర్ట్స్, సైన్స్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, లాజిస్టిక్స్, బ్రాడ్‌కాస్ట్, మీడియా, %ఐ%, కమ్యూనికేషన్స్... ఇలా ఎన్నో రంగాల్లో యువతకు అవకాశాలు దొరుకుతాయి. ఈ మెగా ఈవెంట్ ఉద్యోగ అవకాశాలను సృష్టించి, పర్యాటకాన్ని పెంచుతుందని, పెద్ద ఎత్తున జరిగే క్రీడా ఈవెంట్‌లకు సంబంధించిన రంగాలలో నిపుణుల వృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. కామన్వెల్త్ గేమ్స్ విజయవంతంగా నిర్వహించి ఒలింపిక్స్ కూడా నిర్వహించాలని కేంద్రం భావిస్తోంది.





# ఐపీఎల్‌కు గుడ్‌బై రవిచంద్రన్ అశ్విన్

**నా ఐపీఎల్ ప్రయాణం ఇక్కడితో ముగుస్తోందని పోస్ట్**

**చెన్నై, పంజాబ్, ఢిల్లీ, రాజస్థాన్, పుణె జట్లకు ప్రాతినిధ్యం**

**ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అశ్విన్**

భారత్ స్టార్ బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఐపీఎల్‌కు గుడ్‌బై చెప్తున్నట్లు ప్రకటించారు. చివరిగా అశ్విన్ చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఐపీఎల్ టోర్నీ ఆడాడు. ఐపీఎల్‌లో పలు ఫ్రాంచైజీల తరఫున కూడా అశ్విన్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 221 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన అశ్విన్ 187 వికెట్లు తీశాడు. ఆయన చెన్నై, పంజాబ్, ఢిల్లీ, రాజస్థాన్, పుణె జట్లకు ప్రాతినిధ్యం వహించాడు.ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అశ్విన్, తాజాగా ఐపీఎల్ నుంచి కూడా తప్పుకోవడంతో.. అతని ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అశ్విన్ తన నిర్ణయాన్ని సోషల్ మీడియా వేదిక %శ% లో వెల్లడించారు. “ఒక ప్రత్యేకమైన రోజు, అందుకే కొత్త ఆరంభం. నా ఐపీఎల్ ప్రయాణం ఇక్కడితో ముగుస్తోంది. కానీ, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వివిధ లీగ్‌ల్లో ఆడేందుకు నా కొత్త అధ్యాయం మొదలవుతోంది” అని ఆయన తెలిపారు. అశ్విన్ తన 16 సీజన్ల ఐపీఎల్ కెరీర్‌లో మొత్తం 221 మ్యాచ్‌లు ఆడారు. ఇందులో 187 వికెట్లు తీశారు. ఆయన బౌలింగ్ సగటు 30.22 కాగా, ఎకానమీ రేట్ 7.20, స్ట్రైక్ రేట్ 25.2. ఉత్తమ బౌలింగ్ ఫిగర్స్ 4/34 వికెట్లు. బ్యాట్స్‌మన్‌గా కూడా అశ్విన్ రాణించారు. 92 ఇన్నింగ్స్‌ల్లో 833 పరుగులు సాధించారు. 118.15 స్ట్రైక్ రేట్, 13.01 సగటుతో తన బ్యాటింగ్ కొనసాగించారు. ఐపీఎల్ లో అశ్విన్ అత్యధిక వ్యక్తిగత స్కోరు 50 పరుగులు. చెన్నై సూపర్ కింగ్స్ తరఫున అశ్విన్ ఎన్నో మధుర క్షణాలను అందించారు. 2010, 2011లో ఐపీఎల్ టైటిల్ గెలుపులో కీలక పాత్ర పోషించారు. 2010లో ఛాంపియన్స్ లీగ్ టి20లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచారు. 2011 ఐపీఎల్ ఫైనల్లో మొదటి ఓవర్ వేసి, క్రిస్ గేల్‌ను డక్ అవుట్ చేసి జట్టును విజయం వైపు నడిపించారు. 2014లో మరోసారి ఛాంపియన్స్ లీగ్ టైటిల్ గెలిచారు. 2025లో చెన్నై సూపర్ కింగ్స్ టీమ్ అశ్విన్ ను రూ. 9.75 కోట్లు వెచ్చించి తిరిగి జట్టులోకి తీసుకుంది. 38 ఏళ్ల అశ్విన్ పదేళ్ల విరామం తర్వాత 2025లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో చేరాడు. ఎన్నో అంచనాలతో మెగా ఆక్షన్ లోకి అడుగుపెట్టిన అశ్విన్ ను చెన్నై రూ. 9.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. లోకల్ ప్లేయర్ కావడంతో ఈ వెటరన్ స్పిన్నర్ పై సీఎస్కె యాజమాన్యం ఎన్నో అంచనాలు పెట్టుకుంది. అయితే ఐపీఎల్ 2025లో అశ్విన్ ఘోరంగా విఫలమయ్యాడు. తొమ్మిది మ్యాచ్‌ల్లో మాత్రమే ఆడి 9.13 ఎకానమీ రేటుతో ఏడు వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. బ్యాటింగ్‌లోనూ రాణించింది లేదు. ఐపీఎల్ 2026 సీజన్ లో అశ్విన్ ను రిలీజ్ చేయడం ఖాయమనే హింట్స్ చెన్నై జట్టు నుంచి అందాయి. 2009 నుండి 2015 వరకు ఆరు సీజన్లు సీఎస్కె జట్టు తరఫున ఆడాడు.

# 34 బంతుల్లోనే 73 పరుగులు

### కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో రికార్డు షెపర్డ్ అద్భుతమైన ప్రదర్శన

వెస్టిండీస్ డొమెస్టిక్ టీ20 లీగ్ కరీబియన్ ప్రీమియర్ లీగ్ లో రేర్ ఫీట్ నమోదైంది. విండీస్ స్టార్ బ్యాటర్ రొమారియో షెపర్డ్ విధ్వంసం సృష్టించాడు. కేవలం ఒకే బంతికి 20 పరుగులు నమోదు షెపర్డ్ చేసి అరుదైన రికార్డ్ కొట్టాడు. అతడి విధ్వంసానికి తమ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 202 పరుగుల భారీ స్కోర్ సాధించింది. 13వ ఎడిషన్ కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో షెపర్డ్ అద్భుతమైన ప్రదర్శనతో ఔరా అనిపించాడు. గయానా అమెజాన్ వారియర్స్ - సెయింట్ లూసియా మధ్య తాజాగా మ్యాచ్ జరిగింది. అమెజాన్ వారియర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న షెపర్డ్ ఈ మ్యాచ్‌లో విధ్వంసం సృష్టించాడు. 34 బంతుల్లోనే 73 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఈ క్రమంలోనే ఒక ఓవర్‌లో సింగిల్ బంతికి షెపర్డ్ 20 పరుగులతో రఫ్ఫాడించాడు. తొలి ఇన్నింగ్స్ లో సెయింట్ లూసియా బౌలర్ ఓషేన్ థామస్ 15వ ఓవర్ బౌలింగ్‌కు దిగాడు. ఆ సమయంలో క్రీజులో షెపర్డ్ ఉన్నాడు. ఈ ఓవర్‌లో రెండో బంతి తర్వాత, థామస్ వరుసగా రెండు నో బాల్స్ వేశాడు. క్రీజులో ఉన్న షెపర్డ్ ఈ రెండు నో బాల్ బంతులను సిక్సర్లుగా మలిచాడు. ఆ తర్వాత ఫ్రీ హిట్ బంతిని కూడా షెపర్డ్ సిక్స్‌గా మలిచాడు. అతడు రెండు నో బాల్ బంతులతోపాటు ఫ్రీ హిట్‌కు కలిపి 3 సిక్సర్లు కొట్టాడు. దీంతో ఆ ఒక్క బంతికే ఎక్స్‌ట్రాలు కలిపి 20 పరుగులు వచ్చాయి. దీని కారణంగా, ఒకే బంతికి 20 పరుగులు వచ్చాయి. రొమారియో షెపర్డ్ ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు, 7 సిక్సర్లు ఉండడం విశేషం. రొమారియో షెపర్డ్‌తోపాటు, గయానా అమెజాన్ వారియర్స్ తరఫున ఇఫ్తికార్ అహ్మద్ (33 పరుగులు), బెన్ మెక్‌డెర్మాట్ (30), షాయ్ హోప్ (23 పరుగులు) చేశారు.



# టాలీవుడ్ హీరోయిన్‌తో పృథ్వీ షా డేటింగ్

టీమిండియా క్రికెటర్ పృథ్వీ షా మరోసారి వార్తల్లో నిలిచాడు. రూమర్డ్ గర్ల్ ఫ్రెండ్, టాలీవుడ్ హీరోయిన్ అకృతి అగర్వాల్‌తో కలిసి వినాయక చవితి పూజల్లో పాల్గొన్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటోస్ అకృతి తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఇద్దరూ గణేశుడి విగ్రహం పక్కన నిలబడి ఉన్న ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. పెయిర్ బాగుంది అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అకృతి అగర్వాల్ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్. కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో టిక్‌టాక్‌లో డ్యాన్స్ వీడియోలు చేసి పాపులర్ అయ్యారు. దేశంలో టిక్‌టాక్ నిషేధించబడిన తర్వాత ఆమె ఇన్‌స్టాగ్రామ్‌పై దృష్టి పెట్టారు. ఇప్పుడు ఆమెకు 3.3 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. యూట్యూబ్ ఛానెల్‌కు 88.8 వేలమంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఈ ఏడాది ఆరంభంలో విడుదలైన ‘త్రిముఖ’ అనే టాలీవుడ్ మూవీలో ఆకృతి హీరోయిన్‌గా నటించారు.బాలీవుడ్ ఆరంగేట్రంకు సిద్ధమవుతున్నారు. ఫామ్ కోల్పోయిన ప్రథ్వీ షా భారత జట్టులో చోటు కోల్పోయాడు. ముంబై క్రికెట్ అసోషియేషన్‌కు టాటా చెప్పిన అతడు.. ప్రస్తుతం మహారాష్ట్రకు ఆడుతున్నాడు. బుచ్చిబాబు టోర్నీ 2025లో ఆడుతున్న ప్రథ్వీ షా.. ఛత్తీస్‌ఘడ్ (111)పై సెంచరీ చేశాడు. తమిళనాడుపై కూడా హాఫ్ సెంచరీ బాది సత్తాచాటాడు.లక్నోకు చెందిన అకృతి అగర్వాల్.. ముంబైలో చదువుకుంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా కెరీర్ ప్రారంభించి నటిగా మారింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు 3.3 మిలయన్ల ఫాలోవర్లు ఉన్నారు. ఇటీవల విడుదలైన త్రిముఖ చిత్రంలో కూడా ఆమె నటించింది. అకృతి అగర్వాల్‌కు సొంతంగా ఓ యూట్యూబ్ ఛానెల్ కూడా ఉంది. పృథ్వీ షా, ఆకృతి గతంలో చాలా సార్లు కలిసి కనిపించారు. జులైలో పృథ్వీ షా షేర్ చేసిన ఓ ఫొటో కింద అకృతి కామెంట్ చేసింది. అప్పుడే ఈ ఇద్దరి మధ్య ప్రేమాయణం నడుస్తున్నట్లు పుకార్లు మొదలయ్యాయి. తాజాగా ఈ ఇద్దరూ కలిసి గణపతి పూజ చేయడంతో ఈ వార్తలకు బలం చేకూరింది. పృథ్వీ షా గతంలో ప్రాచీ సింగ్, నిధి తపాడియాతో కూడా డేటింగ్ చేసినట్లు వార్తలు వచ్చాయి. అండర్ 19 ప్రపంచకప్ విజయంతో భారత క్రికెట్‌లోకి దూసుకొచ్చిన పృథ్వీ షా అంతే వేగంగా దూరమయ్యాడు. గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలతో పాటు చెడు స్నేహాలు పృథ్వీ షా కెరీర్‌ను నాశనం చేశాయి. ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంలో అతను అన్‌సోల్డ్‌గా నిలిచాడు. దేశవాళీ క్రికెట్‌లో ముంబై జట్టు నుంచి తప్పుకున్న పృథ్వీ షా మహారాష్ట్ర తరఫున తన ప్రయాణాన్ని ఘనంగా ప్రారంభించాడు. తమిళనాడు వేదికగా సాగుతున్న బుచ్చిబాబు టోర్నీలో మహారాష్ట్ర తరఫున అరంగేట్ర మ్యాచ్‌లోనే శతకంతో చెలరేగాడు.

# నేటి నుంచే కబడ్డీ పండుగ

### పీకేఎల్ సరికొత్త సీజన్ ప్రారంభం .. విశాఖపట్టణం వేదికగా అకురార్పణ

కబడ్డీ క్రీడను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) సరికొత్త సీజన్‌కు సర్వం సిద్ధమైంది. విశాఖపట్టణం వేదికగా దేశీయ కబడ్డీ లీగ్ ప్రారంభం కానుండగా ఈవెంట్‌కు అన్నీ ఏర్పాట్లు పూర్తయ్యాయి. జాతీయ క్రీడా దినోత్సవాన వైజాగ్‌లో కబడ్డీ పండగ ప్రారంభం కానుంది. ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ ప్రారంభానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు హాజరుకానున్నాయి. పీకేల్ కొత్త సీజన్ విశేషాలు ఇలా ఉన్నాయి. కోట్లాది మంది కబడ్డీ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. శుక్రవారం ఆరంభ మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్‌తో తెలుగు టైటాన్స్ ఢీ కొట్టనుంది. ఈసారి వినూత్న మార్పులతో సరికొత్త ఉత్సాహం, ఉత్కంఠమైన పోరాటాలతో ఈ సీజన్ ప్రేక్షకులకు కనువిందు చేయనుంది. ఏడేళ్ల తర్వాత వైజాగ్‌కు ఈ లీగ్ తిరిగి వస్తోంది. జాతీయ క్రీడా దినోత్సవం రోజున ప్రారంభం కానుండడంతో పెద్ద స్థాయిలో క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ సీజన్ ఆరంభ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు, ఫేవరెట్ అయిన తెలుగు టైటాన్స్.. తమిళ్ తలైవాస్‌తో తలపడనుంది. రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణెరి పల్టాన్ జట్లు పోటీపడనున్నాయి. ఈ మ్యాచ్‌లు వైజాగ్‌లోని విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్‌లో జరగనున్నాయి.





## హృదయాలను హత్తుకునేలా 'సువ్వి సువ్వి' గీతం

### పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'ఓజీ' చిత్రం నుంచి రెండవ గీతం 'సువ్వి సువ్వి' విడుదల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'ఓజీ'. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఓజాస్ గంభీర అనే శక్తివంతమైన పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తున్నారు.

సంగీత సంచలనం ఎస్. తమన్ సంగీతం అందిస్తున్న 'ఓజీ' చిత్రం నుంచి ఇటీవల విడుదలైన మొదటి గీతం 'ఫైర్ స్టార్మ్'కి విశేష స్పందన లభించింది. సంగీత తుఫాను లాంటి ఈ పాట అభిమానుల రోమాలు నిక్కబొడుచుకునేలా చేసింది. తాజాగా 'ఓజీ' నుంచి రెండవ గీతం 'సువ్వి సువ్వి' విడుదలైంది. 'ఫైర్ స్టార్మ్'కి పూర్తి భిన్నంగా హృదయాలను హత్తుకునేలా 'సువ్వి సువ్వి' గీతం సాగింది. విడుదలైన క్షణాల్లోనే ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రోతల మనసులను గెలుచుకుంటోంది. తమన్ అద్భుతమైన సంగీత ప్రయాణంలో గొప్ప పాటలలో ఒకటిగా ప్రశంసలు అందుకుంటోంది.

'సువ్వి సువ్వి' అనే ఈ ప్రేమ గీతాన్ని తమన్ ఎంత అందంగా స్వరపరిచారో.. గాయని శృతి రంజని అంతే మధురంగా ఆలపించారు. ఇక కళ్యాణ్ చక్రవర్తి త్రిపురనేని సాహిత్యం ఈ పాటకు మరింత అందాన్ని తీసుకొని వచ్చింది. తక్షణమే శ్రోతల హృదయాలను దోచేలా ఉన్న ఈ పాట ఒక ఆత్మీయమైన లోతును కలిగి ఉంది. ప్రేమ పాటలను స్వరపరచడంలో దిట్టగా తమన్ ఎందుకు రాజ్యమేలుతున్నారో ఈ గీతం మరోసారి రుజువు చేసింది.

'సువ్వి సువ్వి' పాటలో పవన్ కళ్యాణ్, ప్రియాంక అరుళ్ మోహన్ జంట చూడ ముచ్చటగా ఉంది. ఈ జోడీ తెరపై సరికొత్తగా కనిపిస్తున్నారు. పవన్ కళ్యాణ్ గంభీరాన్ని సమతుల్యం చేసేలా కన్మణిగా ప్రియాంక మోహన్ కనిపిస్తున్న తీరు ఆకట్టుకుంటోంది. 'ఓజీ' చిత్రానికి ప్రధాన ఆకర్షణలలో ఒకటిగా పవన్, ప్రియాంక జోడీ నిలుస్తోంది. ఈ జంటను వెండితెరపై ఎప్పుడెప్పుడు చూస్తామా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

'ఓజీ' చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. రవి కె చంద్రన్, మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకులుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రతిభగల సాంకేతిక నిపుణుల సహకారంతో ప్రేక్షకులకు వెండితెరపై గొప్ప అనుభూతిని అందించే చిత్రంగా 'ఓజీ' రూపుదిద్దుకుంటోంది.

ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారతీయ చిత్రాలలో ఒకటి 'ఓజీ' అనడంలో సందేహం లేదు. సెప్టెంబర్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి.
ఈ చిత్రం నుండి వచ్చిన ప్రతి అప్‌డేట్ సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించింది. ఇప్పుడు మాస్‌ను శ్రావ్యతతో మిళితం చేస్తూ స్వరపరిచిన 'సువ్వి సువ్వి' గీతం కూడా సినిమాపై అంచనాలను మరింత పెంచింది.

## 'త్రిబాణధారి బార్బరిక్' సెన్సార్ పూర్తి..

### ఆగస్ట్ 29న గ్రాండ్ రిలీజ్

సత్య రాజ్, వశిష్ట ఎన్ సింహా, ఉదయ భాను, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్, మేఘన కీలక పాత్రల్లో నటించిన చిత్రం



'త్రిబాణధారి బార్బరిక్'. వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో విజయ్ పాల్ రెడ్డి అడిదల నిర్మించిన ఈ 'త్రిబాణధారి బార్బరిక్' మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. ఈ సినిమాని ఆగస్ట్ 29న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో విడుదల చేసిన పాటలు, టీజర్, ట్రైలర్ అందరిలోనూ అంచనాలు పెంచేశాయి. ఇప్పటికే 'త్రిబాణధారి బార్బరిక్' ప్రివ్యూల్ని వరంగల్, విజయవాడ వంటి చోట ప్రదర్శించగా మంచి స్పందన వచ్చింది. ఈ స్పెషల్ షో తరువాత చిత్రంపై మరింత హైప్ ఏర్పడింది. ఈ మూవీ రిలీజ్ కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. ఇక ఈ సినిమాకు సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు తాజాగా జరిగాయి. 'త్రిబాణధారి బార్బరిక్' చిత్రానికి సెన్సార్ సభ్యులు యూ/ఏ సర్టిఫికేట్‌ను జారీ చేశారు. కంటెంట్‌తో పాటుగా, మంచి సందేశాన్ని ఇచ్చేలా 'త్రిబాణధారి బార్బరిక్' మూవీని తెరకెక్కించారని టీంపై ప్రశంసలు కురిపించారు. డిఫరెంట్ ప్రమోషన్స్ చేస్తూ ఇప్పటికే ఆడియెన్స్‌లో బజ్‌ను క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ చిత్రానికి కుశేందర్ రమేష్ రెడ్డి అందించిన విజువల్స్, ఇన్ ఫ్యూజన్ బ్యాండ్ ఇచ్చిన పాటలు, నేపథ్య సంగీతం ప్రధాన ఆకర్షణ కానున్నాయి. ఆగస్ట్ 29న ఈ చిత్రాన్ని భారీ ఎత్తున విడుదల చేయబోతోన్నారు.

## ప్రముఖ నిర్మాత దిల్ రాజు, బ్లాక్ బస్టర్ డైరెక్టర్స్ వీవీ వినాయక్, అనిల్ రావిపూడి చేతుల మీదుగా దిగ్ధర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి 43వ సినిమా "వేదవ్యాస్" ఘనంగా ప్రారంభం

తెలుగు చిత్ర పరిశ్రమలో హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ తో ఎన్నో ఘన విజయాలను అందించిన దిగ్గర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి 43వ సినిమా "వేదవ్యాస్" ఈ రోజు హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్ లో ప్రముఖ నిర్మాత దిల్ రాజు, బ్లాక్ బస్టర్ డైరెక్టర్స్ వీవీ వినాయక్, అనిల్ రావిపూడి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమైంది. ఈ చిత్రాన్ని కె.అచ్చిరెడ్డి సమర్పణలో సాయిప్రగతి ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ పార్టీ నేత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో సౌత్ కొరియా నటి జున్ హ్యున్ జీ హీరోయిన్ గా పరిచయం చేస్తున్నారు ఎస్వీ కృష్ణారెడ్డి. చిత్ర ప్రారంభోత్సవం సందర్భంగా హీరోయిన్ జున్ హ్యున్ జీని ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్ డి సి చైర్మన్ దిల్ రాజు" హలో ... కంగ్రాట్యులేషన్స్ అండ్ వెల్కమ్ టు టాలీవుడ్" అంటూ బొకే అందించగా ఆమె "థాంక్యూ సర్ " అనటాన్ని ముహూర్తపు షాటుగా చిత్రీకరించారు. కాగా ఈ ముహూర్తపు షాట్ కు దర్శకుడు వీవీ వినాయక్ క్లాప్ ఇవ్వగా మరో ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా ప్రముఖ నిర్మాత జెమినీ కిరణ్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు.. ఆద్యంతం వినూత్నంగా జరిగిన ఈ ప్రారంభోత్సవంలో ప్రముఖ నటులు మురళీ మోహన్, అలీ, జుబేదా అలీ, సాయికుమార్, కెమెరామెన్ శరత్ ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మ కడలి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా

నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ – ఎస్వీ కృష్ణారెడ్డి గారు, అచ్చిరెడ్డి గారి గురించి మనందరికీ తెలిసిందే. వారి సినిమాలు చూస్తూ పెరిగాం. ఆయన సినిమాలోని పాటలకు డ్యాన్సులు చేశాం. మేము ఇండస్ట్రీలోకి వచ్చి జర్నీ చేస్తున్నాం. కృష్ణారెడ్డి గారు తన 43వ సినిమా చేస్తుండటం, ఆ సినిమా ప్రారంభోత్సవానికి నేను గెస్ట్ గా రావడం సంతోషంగా ఉంది. మీ "వేదవ్యాస్" సినిమా ఘన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఈ చిత్రంతో సౌత్ కొరియా నుంచి టాలీవుడ్ కు పరిచయం అవుతున్న హీరోయిన్ జున్ హ్యున్ జీకి కూడా ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు.

దర్శకులు వీవీ వినాయక్ మాట్లాడుతూ – నేను అసిస్టెంట్ డైరెక్టర్ గా చేసినప్పటి నుంచి ఇప్పటిదాకా ఎస్వీ కృష్ణారెడ్డి గారు అలాగే ఉన్నారు, అంతే ఎనర్జీతో వర్క్ చేస్తున్నారు. అచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి గార్ల కాంబినేషన్ లో "వేదవ్యాస్" సినిమా సూపర్ డూపర్ హిట్ కావాలని కోరుకుంటున్నా. ప్రొడ్యూసర్ ప్రతాప్ రెడ్డి గారికి మొదటి సినిమా అయినా మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నా. అన్నారు.

దర్శకులు అనిల్ రావిపూడి మాట్లాడుతూ – దిల్ రాజు గారు చెప్పినట్లు ఎస్వీ కృష్ణారెడ్డి గారు, అచ్చిరెడ్డి గారి కాంబినేషన్ అంటేనే ఒక సెన్సేషన్. మేము బ్యాగులతో స్కూల్ కు వెళ్లిన కాలంలోనే వాళ్లు బ్లాక్ బస్టర్ మూవీస్ చేశారు. ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ కు ఒక బ్రాండ్ ఎస్వీ కృష్ణారెడ్డి గారు. వారి ఇన్స్పిరేషన్ మా మీద ఎంతో ఉంది. కృష్ణారెడ్డి గారి 43వ సినిమా "వేదవ్యాస్" పెద్ద విజయాన్ని సాధించాలి. అన్నారు.

నటులు మురళీ మోహన్ మాట్లాడుతూ – ఎస్వీ కృష్ణారెడ్డి, అచ్చిరెడ్డి అంటే నాగిరెడ్డి, చక్రపాణి, బాపు రమణ లాగ. ఈ రోజు ఎస్వీ కృష్ణారెడ్డి గారు తన 43వ సినిమా "వేదవ్యాస్" ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఈ సినిమాతో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు నిర్మాతగా మారుతున్నారు. ఆయనకు ఈ చిత్రంతో మంచి విజయం లభించాలి. అలాగే కొరియన్ అమ్మాయి జున్ హ్యున్ జీకి కూడా తెలుగు ఆడియెన్స్ ఆదరణ దక్కాలని కోరుకుంటున్నా. అన్నారు.

నిర్మాత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ – ఎస్వీ కృష్ణారెడ్డి గారి సినిమాలంటే నాకు చాలా ఇష్టం. ఆయన మీద అభిమానంతో మనం సినిమా చేద్దామని ప్రతిపా



దించాను. అలా అనుకున్న ప్రాజెక్ట్ ఈ రోజు "వేదవ్యాస్"గా తయారైంది. కృష్ణారెడ్డి గారి సినిమాలు కుటుంబమంతా కలిసి చూసేలా ఉంటాయి, మంచి వినోదంతో పాటు సందేశం కూడా ఉంటుంది. అలాంటి చిత్రాలు నేటి సమాజానికి అవసరమని భావించి ఆయనతో మూవీ నిర్మిస్తున్నాను. రాజకీయ నాయకుడిగా, ఇంజినీరింగ్ కాలేజ్ లు నిర్వహిస్తున్న విద్యావేత్తగా, రియల్ ఎస్టేట్ లో వ్యాపారంలోనూ కొనసాగుతున్నాను. కృష్ణారెడ్డి గారి మీద అభిమానంతోనే నిర్మాతను అయ్యాను. ఆయనతో మరిన్ని చిత్రాలు చేయాలని ప్లాన్ చేస్తున్నాం. అన్నారు.

నటుడు అలీ మాట్లాడుతూ – ఇక్కడే అన్నపూర్ణ స్టూడియోస్ లో ఎస్వీ కృష్ణారెడ్డి గారి ఎన్నో సూపర్ హిట్ చిత్రాలు ప్రారంభమయ్యాయి. మళ్లీ ఇదే ప్లేస్ లో ప్రారంభమైన "వేదవ్యాస్" కూడా అలాంటి ఘన విజయాన్ని సాధించాలి. ఈ చిత్రంతో మా గురువు గారు కృష్ణారెడ్డి కొరియన్ అమ్మాయి జున్ హ్యున్ జీ ని హీరోయిన్ గా పరిచయం చేస్తున్నారు. అలాగే విలన్ కూడా విదేశాల నుంచే తీసుకున్నారు. ఈ సినిమాతో మళ్లీ పాత కృష్ణారెడ్డి గారిని చూడబోతున్నాం. అన్నారు.

జుబేదా అలీ మాట్లాడుతూ – కృష్ణారెడ్డి అన్నగారు అలీ గారితో యమలీల సినిమా చేశారు. అది సూపర్ హిట్ అయ్యింది. ఈ "వేదవ్యాస్" సినిమా కూడా యమలీల అంత పెద్ద విజయం సాధించాలని ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు.


హీరోయిన్ జున్ హ్యున్ జీ మాట్లాడుతూ – "వేదవ్యాస్" సినిమా కోసం నన్ను హీరోయిన్ గా సెలెక్ట్ చేసుకున్న దర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి, అచ్చి రెడ్డి, ప్రతాప్ రెడ్డి గార్లకు థ్యాంక్స్. ఇండియన్ కల్చర్ నేర్చుకుని ఈ సినిమాలో నటిస్తుండటం సంతోషంగా ఉంది. ఫస్ట్ టైమ్ ఇండియన్ మూవీలో సౌత్ కొరియా నుంచి హీరోయిన్ గా నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. "వేదవ్యాస్" సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమకు వస్తున్నాను. నన్ను వెల్ కమ్ చేసిన దిల్ రాజు గారికి, ఈ కార్యక్రమానికి వచ్చిన పెద్దలకు కృతజ్ఞతలు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారికి కూడా కృతజ్ఞతలు చెబుతున్నా. "వేదవ్యాస్" సినిమాతో నన్ను తెలుగు ఆడియెన్స్ ఆదరిస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

దర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ – నేను అదృష్టవం తుడిని, మీ అందరి ఆదరణతో 43వ సినిమా "వేదవ్యాస్" చేస్తున్నాను. నా లైఫ్ లో ఎన్ని సినిమాలైతే చేయగలనో అన్ని సినిమాలు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారితో చేస్తాను. తొలిసారి తెలుగు మూవీలో ఒక కొరియన్ హీరోయిన్ ను పరిచయం చేస్తున్నాం. జున్ హ్యున్ జీ మా మూవీలో నటించడం ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతి పంచినా, మా టీమ్ అందరికీ మాత్రం గొప్ప అవకాశంగా భావిస్తున్నా. మీ అందరి ప్రేమాభిమానాలు, ఆదరణ, అభినందనలు పుణికిపుచ్చుకున్న నేను ఎదిగి ఈ రోజు 43వ చిత్రం "వేదవ్యాస్" తో మీ ముందుకు రాబోతున్నాను. మీ అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. అన్నారు.

నిర్మాత కె. అచ్చిరెడ్డి మాట్లాడుతూ – ఈ రోజు మేము పిలవగానే మా మీద అభిమానంతో మా "వేదవ్యాస్" సినిమా ప్రారంభోత్సవానికి వచ్చిన దిల్ రాజు గారు, వినాయక్ గారు, అనిల్ రావిపూడి గారు, జెమినీ కిరణ్ గారు, ఇతర అతిథులు అందరికీ కృతజ్ఞతలు. దర్శకుడిగా కృష్ణారెడ్డి గారు సృష్టించిన చరిత్ర మీకు తెలిసిందే. ఆయన ఇంకా మంచి మూవీస్ చేయాలనే తపనతో ఒక స్క్రిప్ట్ చేసుకుని పరిపూర్ణంగా ఆ కథను నమ్మి ప్రొడ్యూస్ చేసేవాళ్లని చూస్తున్నప్పుడు ప్రతాప్ రెడ్డి గారు కృష్ణారెడ్డి గారి మీద అభిమానం, ఆప్యాయత, ప్రేమతో ముందుకొచ్చారు. ప్రతాప్ రెడ్డిగారు ముందుకొచ్చి మమ్మల్ని నడిపించడం ఎంతో స్ఫూర్తిని, శక్తినీ ఇచ్చింది. "వేదవ్యాస్" అనేది కృష్ణారెడ్డి గారి డ్రీమ్ ప్రాజెక్ట్. సంవత్సరాల తరబడీ ఎంతో శ్రమించి ఆయన ఇష్టంతో తయారుచేసుకున్న సబ్జెక్ట్ ఇది. ఈ మూవీకి పరిపూర్ణత వచ్చేందుకు ఎలాంటి నటీనటులు ఉండాలో అలాంటి వారినే ఎంచుకున్నారు. కొరియా వెళ్లి హీరోయిన్ క్యారెక్టర్ కు పర్ఫెక్ట్ గా సరిపోయే జున్ హ్యున్ జీని సెలెక్ట్ చేసుకున్నాం. సాయికుమార్, మురళీ మోహన్ గారు వంటి ఆర్టిస్టులను కూడా అలాగే పాత్రలకు సరిగ్గా సరిపోయేలా తీసుకున్నారు కృష్ణారెడ్డి గారు. హీరో ఎవరు అనేది మరో వారం పది రోజుల్లో వెల్లడిస్తాం. అతి త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ కూడా ప్రారంభిస్తాం. విలన్ గా చాలా సెర్చ్ చేసి మంగోలియన్ ఆర్టిస్ట్ ను సెలెక్ట్ చేసుకున్నాం. విలన్ చాలా డిఫరెంట్ గా ఉంటారు. సంగీత పరంగా ఏడాదిగా వర్క్ చేస్తున్నారు కృష్ణారెడ్డి గారు. ఫుల్ ఫ్లెడ్జ్ గా మ్యూజిక్ ఆల్బం రెడీ చేశారు కృష్ణారెడ్డి గారు. గతంలో మేము అలాగే ఆల్బమ్ రెడీ చేసి షూటింగ్ కు వెళ్లేవాళ్లం. చాలా రోజుల తర్వాత ఈ "వేదవ్యాస్" చిత్రంతో మళ్లీ అలా ఆల్బమ్ చేతిలో ఉంచుకుని షూటింగ్ కు వెళ్తున్నాం. ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా, కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటూనే మంచి మెసేజ్ తో కృష్ణారెడ్డి గారి నుంచి ఎలాంటి సినిమా కోరుకుంటున్నారో అలాంటి చిత్రం "వేదవ్యాస్" అవుతుంది.

## మోహన్.జి భారీ చిత్రం 'ద్రౌపతి -2' ఫస్ట్ లుక్ విడుదల

నేతాజీ ప్రొడక్షన్స్ తరపున చోళ చక్రవర్తి, జి.ఎం.ఫిల్మ్ కార్పొరేషన్ సంయుక్తంగా రూపొందిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'ద్రౌపతి –2'. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవ



గంగా జరుగుతోంది. ఇది వరకు పళయ వన్నారపేట్టై, ద్రౌపతి, రుద్ర తాండవం, బకాసురన్ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన మోహన్.జి ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో సినిమా రూపొందుతోంది. ఈ చిత్రంలో రిచర్డ్ రిషి, రక్షణ ఇందుసుదన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. నట్టి నటరాజ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇంకా వై.జి.మహేంద్రన్, నాడోడిగల్ భరణి, శరవణ సుబ్బయ్య, వేల్ రామమూర్తి, సిరాజ్ జానీ, దినేష్ లాంబా, గణేష్ గౌరంగ్, దివి, దేవయాని శర్మ, అరుణోదయన్ తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. మోహన్.జి, పద్మ చంద్రశేఖర్ డైలాగ్స్ రాస్తున్న ఈ చిత్రానికి జిబ్రాన్ మ్యూజిక్, ఫిలిప్ ఆర్.సుందర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ధనికా టోని కొరియోగ్రఫీ, యాక్షన్ సంతోష్, ఎడిటర్‌గా దేవరాజ్, ఆర్ట్ డైరెక్టర్‌గా కమలనాథన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇది 14వ శతాబ్దానికి చెందిన కథాంశంతో తెరకెక్కుతోంది. ఆ సమయంలోనే మొఘల్ చక్రవర్తులు తమిళనాడులోకి ప్రవేశించారు. రక్తంతో రాసిన చరిత్రాక ఘటనల ఆధారంగా సినిమా రూపొందుతోంది. దక్షిణ భారతదేశానికి చెందిన హోయసాల చక్రవర్తి మూడవ వీర వల్లాలర్, సేంధమంగలాన్ని పాలించిన కడవరాయుల రాజులు, వీరత్వం, త్యాగం, రక్తంతో రాసిన చరిత్రకు నిదర్శనంగా నిలిచారు. ఈ సినిమా షూటింగ్‌లో 75శాతాన్ని ముంబైలో చేస్తున్నారు. మిగిలిన షూటింగ్‌ను సెంజి, తిరువణ్ణామలై, కేరళలలో చిత్రీకరించనున్నారు. ఈ చారిత్రక కథనం 2020లో విడుదలైన ద్రౌపతి సినిమా కథతో ఎలా అనుసంధానమవుతుందో అనే విషయం ప్రధానాంశంగా నిలుస్తోంది. ఇదే అనుసంధానం ద్వారా ఈ చిత్రం ద్రౌపతి సిరీస్‌లో రెండవ భాగంగా రూపొందుతోంది. ఈ సినిమాను ఈ ఏడాది చివరలో భారీ ఎత్తున విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారు.

## కర్మణ్యే వాధికారస్తే చిత్రం సెప్టెంబర్ 19 న విడుదల

ఉషస్విని ఫిలిమ్స్ పతాకంపై బ్రహ్మాజీ, శత్రు, 'మాస్టర్' మహేంద్రన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం కర్మణ్యే వాధికారస్తే. బెనర్జీ, పృథ్వీ, శివాజీ రాజా, అజయ్ రత్నం, మరియు శ్రీ సుధా ముఖ్య పాత్రల్లో నటించారు. అమర్ దీప్ చల్లపల్లి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని డి ఎస్ ఎస్ దుర్గా ప్రసాద్ నిర్మించారు. ఇటీవలే మధుర



ఆడియో ద్వారా విడుదల అయినా చిత్ర ట్రైలర్ సోషల్ మీడియా లో ట్రెండింగ్ అయింది. ఇప్పుడు ఈ చిత్రం సెప్టెంబర్ 19 న విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ మాట్లాడుతూ "'కర్మణ్యే వాధికారస్తే' అనేది భగవద్గీత లోని ఒక పదం. దాని అర్థం "పని చేసే హక్కు నీకుంది, ఫలితాల మీద కాదు". టైటిల్ కి అనుగుణంగా కథ కూడా చాలా గ్రిప్పింగ్ గా ఉంటుంది. కథ కి సరి సాటిగా బ్రహ్మాజీ, శత్రు మరియు 'మాస్టర్' మహేంద్రన్ వారి నటన తో చిత్రానికి మరింత ప్రాణం పోశారు. ఇది ఒక సస్పెన్స్ ఇన్వెస్టిగేటివ్ మిస్టరీ థ్రిల్లర్, స్టూడెంట్ హత్యలు, మిస్సింగ్ కేసులు, కిడ్నాప్ ఇలా మనం ప్రతిరోజూ టీవిలో పేపర్స్ లో చూసే సంఘటనల ఆధారంగా నిర్మించాం. ఇటీవలే ట్రైలర్ విడుదలై సోషల్ మీడియా లో ట్రేండింగ్ అయింది. ఇప్పుడు మా చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని సెప్టెంబర్ 19 న విడుదలకు సిద్ధం గా ఉంది.

## వినాయక చవితి సందర్భంగా విశాల్ 'మకుటం' నుంచి అదిరిపోయే పోస్టర్ విడుదల



వెర్సటైల్ హీరో విశాల్ ప్రస్తుతం 'మకుటం' అంటూ ప్రేక్షకుల్ని మెప్పించేందుకు రెడీ అవుతున్నారు. విశాల్ 35వ ప్రాజెక్ట్‌గా రాబోతోన్న ఈ 'మకుటం'ని సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద ఆర్ బి చౌదరి 99వ చిత్రంగా భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు రవి అరసు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన టైటిల్ టీజర్‌ను రిలీజ్ చేసి అందరినీ ఆకట్టుకున్నారు. చూస్తుంటే ఈ మూవీని సముద్రం బ్యాక్ డ్రాప్ మాఫియా కథ అని అర్థం అవుతోంది. ఇక ఈ మూవీలో విశాల్ సరసన అంజలి, దుషార విజయన్ నటిస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా 'మకుటం' నుంచి అదిరిపోయే పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌ను గమనిస్తుంటే విశాల్ ఈ చిత్రంలో మూడు డిఫరెంట్ లుక్స్, షేడ్స్‌లో కనిపించబోతోన్నారని అర్థం అవుతోంది. విశాల్ యంగ్ లుక్, మిడిల్ ఏజ్ లుక్, ఓల్డేజ్ లుక్‌లో అందరినీ ఆశ్చర్యపరిచేలా ఉన్నారు. 'మకుటం' మూవీకి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా.. ఎన్.బి. శ్రీకాంత్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. దురైరాజ్ కళా దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ రిచర్డ్ ఎం. నాథన్ కెమెరామెన్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇతర వివరాల్ని త్వరలోనే ప్రకటించనున్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756